అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్లటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :78 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 10 - నవంబర్ - 2025

## అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి

ఐటీ, ఫార్మా రంగాలను వారు ప్రోత్సహించారన్న ముఖ్యమంత్రి

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు

ఐటీ రంగానికి పునాది వేసిన నేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి



తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్య మంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధాన్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి మిగతా..2లో



## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ బీజేపీలో విలీనానికి ట్రయల్ రన్: మహేశ్ కుమార్ గౌడ్

- తెలంగాణలో కాంగ్రెస్ కు మంచిపేరు రాకుండా ఏ పని చేసినా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే వాటిని అడ్డుకున్నది బీజేపీ అన్నారు

: బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్?కు బీజేపీ సపోర్టు చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన తాము అధికారంలోకి వచ్చాక మిగతా..2లో

## 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్...

రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్



- ఏపీ సహా పలు రాష్ట్రాల్లో 81 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్
- దేశవ్యాప్తంగా 754 కేసుల్లో నిందితులుగా గుర్తింపు
- మొత్తం రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన ముఠా
- నిందితుల ఖాతాల్లోని కోట్లాది రూపాయలు ఫ్రీజ్
- డబ్బును బాధితులకు తిరిగి అందజేస్తామన్న పోలీసులు

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది



- హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం
- జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు
- కేటీఆర్ దశ బాగా లేదు... కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా
- పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు.

## ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు: మోహన్ భగవత్

- ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు ఇవ్వబోమన్న మోహన్ భగవత్
- రామ మందిరానికి కాంగ్రెస్ మద్దతిచ్చినా అండగా నిలిచేవాళ్లమని వెల్లడి
- కాషాయం మాకు గురువు లాంటిది, అందుకే ఆ జెండాను ఎగరేస్తాం అని వివరణ
- విమర్శలను పట్టించుకోం.. అవే మాకు మరింత ప్రచారం కల్పిస్తాయి అని వ్యాఖ్యలు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏ ఒక్క వ్యక్తికి గానీ, రాజకీయ పార్టీకి గానీ మద్దతు ఇవ్వదని, కేవలం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే విధానాలకు మాత్రమే కట్టుబడి ఉంటు ఒదని ఆ సంస్థ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్స వాల సందర్భంగా బెంగ ళూరులో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన ప్రసంగ కార్యక్రమంలో మిగతా..2లో



## జంగిల్ సఫారీలో రాహుల్.. 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అంటూ బీజేపీ ఫైర్

బీహార్ ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో రాహుల్ గాంధీ జంగిల్ సఫారీ

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరానికి హాజరైన రాహుల్

బీజేపీ ప్రోద్బలంతో ఈసీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపణ

మోదీ, అమిత్ షా, సీఈసీ కలిసి ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారన్న రాహుల్

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య ప్రదేశ్‌లో జంగిల్ సఫారీకి వెళ్లడం రాజకీ యంగా దుమారం రేపింది. ఈ పరిణామంపై భార తీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా విమర్శలు గుప్పిం


## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం.. అమలులోకి ఆంక్షలు..!




- పార్టీల ముఖ్య నేతలు చివరి నిమిషం వరకు గెలుపు కోసం హెూరాహెూరీగా కృషి చేశారు.
- ఈ ఉప ఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది
- ఈ ప్రధాన పార్టీల మధ్య జరిగిన డైలాగ్ వార్ నియోజకవర్గంలో రాజకీయ వేడిని మరింత పెంచింది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం సాయంత్రం 6 గంటలకు ముగియడంతో నియోజకవర్గం అంతటా నెలకొన్న రాజకీయ సందడికి తెరపడింది.అభ్యర్థులు, ప్రధాన రాజకీయ పార్టీల ముఖ్య నేతలు చివరి నిమిషం వరకు గెలుపు కోసం హెూరాహెూరీగా కృషి చేశారు. రోడ్డుషోలు, బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు, మిగతా..2లో

## జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ



- జపాన్ ఈశాన్య తీరంలో 6.7 తీవ్రతతో భారీ భూకంపం
- ఇవాతె రాష్ట్రానికి సునామీ హెచ్చరికలు జారీ
- కొన్ని ప్రాంతాల్లో ఎగిసిన సునామీ అలలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రధాని సూచన
- అణు విద్యుత్ కేంద్రానికి ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడి

## బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం.. 77 ఏళ్లుగా మూడు గ్రామాల నిరసన



- బీహార్‌లో ఒక వంతెన కోసం మూడు గ్రామాల ఎన్నికల బహిష్కరణ
- 77 ఏళ్లుగా మోర్హర్ నదిపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్
- బ్రిడ్జి లేకపోతే ఓటు వేయబోమని స్పష్టం చేసిన గ్రామస్థులు
- వర్షాకాలంలో నాలుగు నెలలు బాహ్య ప్రపంచంతో తెగిపోతున్న సంబంధాలు
- వైద్యం అందక ఏటా ప్రాణాలు కోల్పోతున్నామని గ్రామస్థుల ఆవేదన

బీహార్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి, మహిళా సంక్షేమం, యువత ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారాయి. కానీ, గయకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని కొన్ని గ్రామాలకు మాత్రం అభివృద్ధి అనేది 77 ఏళ్లుగా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తమ దశాబ్దాల డిమాండ్‌ను మిగతా..2లో

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ



వివరాలు 2లో..


- పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ
- బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు
- ఎన్డీఏ గెలుపునకు ప్రధాన్ కృషిని కొనియాడిన లోకేశ్
- ఒడిశా, హర్యానా ఎన్నికల్లో ఆయన పాత్ర అమోఘమన్న మంత్రి
- బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని ధీమా

ఎన్డీయే తరపున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమావేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం మిగతా..2లో

## ఎన్డీయేను గెలిపిస్తే బీహార్ సర్వతోముఖాభివృద్ధి.. బీహార్ ఓటర్లకు నారా లోకేశ విజ్ఞప్తి

### ఎన్డీయే కూటమి తరపున బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఏపీ మంత్రి

- ఒక్క ఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది.. బీహార్ లో అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిక
- నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాకే బీహార్ లో పెద్దఎత్తున అభివృద్ధి
- వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైందని వ్యాఖ్య
- పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేశ్



""ఒక్క ఛాన్స్" పేరుతో 2019లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైసీపీకి అవకాశం ఇచ్చి తీవ్రంగా నష్టపోయారు.. ఆ ఒక్క ఛాన్స్ వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఒక్క ఛాన్స్ వల్ల పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. మొత్తంగా ఒక్క ఛాన్స్ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు అదే పరిస్థితిని మీరు కొనితెచ్చుకోవద్దు. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకం.

## కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



చిత్తూరు జిల్లాలోని పలమనేరులో ఉన్న కుంకీ ఏనుగుల క్యాంప్

ఇందులో పదకొండు అంశాలను పొందుపరిచినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

నవంబరు 18, 19 తేదీల్లో హనుమాన్ కార్యక్రమ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

అటవీ, పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని స్పష్టం

## జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహా సముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచి పోయాయి. జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహోకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది.ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది" అని ఆమె ప్రజలను హెచ్చరించారు.మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహోకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు.

## బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం.. 77 ఏళ్లుగా మూడు గ్రామాల నిరసన

మొదటి పేజి తరువాయి

నెరవేర్చని పాలకులపై వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మోర్వర్ నదిపై వంతెన నిర్మించే వరకు ఓటు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు.పత్రా, హెర్వంజ్, కేవల్‌డిహ్ అనే మూడు గ్రామాలకు చెందిన సుమారు 8,000 మంది ప్రజలు తరతరాలుగా ఒకే ఒక్క కోరిక కోసం ఎదురుచూస్తున్నారు. తమ గ్రామాలను బాహ్య ప్రపంచంతో కలిపే మోర్వర్ నదిపై ఒక వంతెన నిర్మించాలన్నదే వారి డిమాండ్. ఆ నదిని వారు "నిస్సహాయ నది"గా పిలుచుకుంటున్నారు. "బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం. 'పుల్ నహీ తో వోట్ నహీ' (వంతెన లేకుంటే ఓటు లేదు)" అని ఓ మహిళా ఓటరు స్పష్టం చేశారు. "77 ఏళ్లుగా అందరూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ హామీలు మాత్రం నెరవేర్చరు. వర్షాకాలంలో నదిలో నీటి మట్టం భుజాల వరకు వస్తుంది. మాకు అభివృద్ధి అంటే ఈ వంతెన నిర్మాణమే" అని ఆమె తెలిపారు.ప్రతి ఏటా వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు ఈ గ్రామాలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు కోల్పోతాయి. నిత్యావసరాల కోసం మార్కెట్‌కు వెళ్లాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా, రైతులు తమ పంటను అమ్ముకోవాలన్నా ప్రాణాల మీద ఆశ వదులుకుని నదిని దాటాల్సిందే. అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లడం వీలుకాక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల పత్రా గ్రామానికి చెందిన సునీల్ విశ్వకర్మ అనే వ్యక్తికి అనారోగ్యం పాలవగా, నది దాటలేక సరైన సమయంలో వైద్యం అందక నది ఒడ్డునే ప్రాణాలు విడిచాడు. "నది వల్లే వాడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయాం. అంబులెన్స్ రాలేదు. ప్రైవేట్ వాహనం మాట్లాడితే అది నదికి అవతలి వైపు ఉండిపోయింది" అని విశ్వకర్మ తల్లి కన్నీరు పెట్టుకున్నారు. గర్భిణులు 39 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలోపే మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. "వర్షాకాలంలో ఏటా ఇక్కడ కనీసం ఇద్దరు ప్రాణాలు కోల్పోతారు. మా బతుకులు ఇంత దుర్భరంగా ఉన్నాయి" అని మరో గ్రామస్థుడు వాపోయారు.

## కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

: చిత్తూరు జిల్లాలోని పలమనేరులో  ఉన్న కుంకీ ఏనుగుల క్యాంప్ ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏనుగులు కృష్ణ, అభిమన్యులకు ఆహారాన్ని అందించారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హీలింగ్ అండ్ నర్చరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్ ఎయిడ్ అండ్ వైల్డ్ లైఫ్ (హనుమాన్) కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఇందులో పదకొండు అంశాలను పొందుపరిచినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. నిర్ణీత వ్యవధిలో హనుమాన్  లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలను రూపొందించాలని డిప్యూటీ సీఎం అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. నవంబరు 18, 19 తేదీల్లో హనుమాన్ కార్యక్రమ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ, పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని స్పష్టం చేశారు.

## 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్... రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి, రూ.95 కోట్ల మేర మోసా లకు పాల్పడిన 81 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరిపై దేశవ్యాప్తంగా 754 కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ పోలీసుల కథనం ప్రకారం, సైబర్ నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో... ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు చే పట్టింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 81 మందిని అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు, 58 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారు.నిందితుల నుంచి 84 సెల్‌ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న కోట్లాది రూపాయల నగదును సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫ్రీజ్ చేశారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఈ మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అరెస్టులతో దేశంలోని అనేక సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడినట్లయిందని అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ బీజేపీలో విలీనానికి ట్రయల్ రన్: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి

ఆర్ఎస్ చేయని అనేక పనులు తమ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కు మంచిపేరు రాకుండా ఏ పని చేసినా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ఖాయం అని ఈ రెండు పార్టీల విలీనానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓ ట్రయల్ రన్ అన్నారు. కిషన్ రెడ్డి, కేసీఆర్ మైత్రీ తెలియనిది కాదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే వాటిని అడ్డుకున్నది బీజేపీ అన్నారు. ఇతరుల కుటుంబ వివాదాల్లో తలదూర్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదని ఇవాళ మాగంటి గోపీనాథ్ తల్లి స్వయంగా పీఎస్ లో ఫిర్యాదు చేశారని అన్నారు. గోపీనాథ్ తల్లి, కుమారుడు చేస్తున్న ఆరోపణలపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అన్నారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

మొదటి పేజి తరువాయి

మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పంచుకున్నారు.బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు.బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం.. అమలులోకి ఆంక్షలు..!

మొదటి పేజి తరువాయి

ఇంటింటి ప్రచారం వంటి కార్యక్రమాలతో నియోజకవర్గ ఓటర్లను ఆకట్టుకునేందుకు నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ఉప ఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ ఉపఎన్నికను ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలను నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా సీనియర్ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార వ్యూహాల వరకు పార్టీలు పక్కాగా ప్రణాళికలు రచించుకున్నాయి. ముఖ్యంగా డివిజన్ల వారీగా లెక్కలు వేసుకుంటూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాయి. ఈ ప్రధాన పార్టీల మధ్య జరిగిన డైలాగ్ వార్ నియోజకవర్గంలో రాజకీయ వేడిని మరింత పెంచింది. ఎన్నికల కమిషన్ (ఈసీ) ఆదేశాల మేరకు ప్రచారం ముగియడంతో నియోజకవర్గ పరిధిలో ఆంక్షలు అమలులోకి వచ్చాయి. సాయంత్రం 6 గంటల తర్వాత స్థానికేతరులు వెంటనే నియోజకవర్గ పరిధిని వదిలి వెళ్లాలని ఈసీ ఆదేశించింది. అంతేకాకుండా జూబ్లీహిల్స్ పరిధిలోని వైన్స్, పబ్బులను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ బైపోల్ బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నియోజకవర్గంలో 4 లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కోసం 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న ఓట్ల లెక్కింపు అనంతరం వెలువడనున్నాయి.

## ఎన్డీయేను గెలిపిస్తే బీహార్ సర్వతోముఖాభివృద్ధి.. బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి



బీహార్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మరోమారు ఎన్డీయేను గెలిపించండి' అంటూ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బీహార్ యువతకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే కూటమి తరఫున మంత్రి లోకేశ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఆయన పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు."ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నేను ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుత భారతీయ పౌరుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకం. బీహార్ యువత మరోమారు ఎన్డీయేను ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడి ప్రజలు ఎన్డీయేను గెలిపించాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఆ మూడు కారణాలు ఇవే..

లీడర్ షిప్ ట్రాక్ రికార్డు

స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్డీయేను గెలిపించాలి. ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్ లో నాని (నరేంద్ర మోదీ, నితీశ్ కుమార్) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోదీ, నాయుడు గారి నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే మోదీ లక్ష్యం.

డబుల్ ఇంజన్ సర్కారు

బీహార్, ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్ర బడ్జెట్ లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోంది. కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్డీయే ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారం కలుగుతుంది.

ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం

గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు.

ఆచరణ సాధ్యం కాని హామీలు నమ్మొద్దు

బీహార్ లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోందని, అలాంటి ఆచరణ సాధ్యంకాని హామీలను నమ్మొద్దంటూ బీహార్ యువతకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారత జాతి బలోపేతమవుతుందని అన్నారు. ఎన్డీయే భాగస్వామిగా డబుల్ ఇంజన్ సర్కారు వల్ల బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేశ్ చెప్పారు. కాగా, ఈ సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీశ్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది

మొదటి పేజి తరువాయి



రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు.  ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు. రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

## అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

వేసిన పునాది హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని చెప్పారు. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం నగరానికే వచ్చాయని, ప్రపంచాన్ని శాసించే చాలా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. 2004-2014 మధ్య అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

### జంగిల్ సఫారీలో రాహుల్.. 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అంటూ బీజేపీ ఫైర్

మొదటి పేజి తరువాయి



అంటే 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అని ఎద్దేవా చేసింది.బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "రాహుల్ గాంధీకి ఎల్‌వోపీ అంటే పర్యటనలు, పార్టీల నాయకుడు. బీహార్‌లో ఎన్నికలు జరుగుతుంటే ఆయన విహారయాత్రకు వెళ్లారు. ఎన్నికల్లో ఓడిపోయాక ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందిస్తారు" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోకుండా, తన ముఖానికి ఉన్న దుమ్మును వదిలి అద్దాన్ని తుడుస్తోందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మధ్యప్రదేశ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శనివారం నర్మదాపురం జిల్లాలోని పచ్‌మర్హికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 6:15 గంటలకు ఓపెన్ జీపులో జంగిల్ సఫారీకి బయలుదేరి, పనార్‌పాని గేట్ వరకు సుమారు 10 కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో జరిగే ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు.

**ఈసీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు**

మధ్యప్రదేశ్ పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ ప్రోద్బలంతో ఎన్నికల సంఘం 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతోందని విమర్శించారు. "కొన్ని రోజుల క్రితం హరియాణాపై నేను ప్రజెంటేషన్ ఇచ్చాను. అక్కడ 25 లక్షల ఓట్లు, అంటే ప్రతి 8 ఓట్లలో ఒకటి దొంగిలించబడింది. అదే తరహాలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో కూడా జరిగిందని నేను నమ్ముతున్నాను" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 'జాయింట్ పార్టనర్‌షిప్'గా ఏర్పడి ప్రజాస్వామ్యంపై, అంబేద్కర్ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. "మోదీజీ, అమిత్ షాజీ, జ్ఞానేష్ జీ కలిసి చేస్తున్న ఈ పని వల్ల దేశం తీవ్రంగా నష్టపోతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

## వరుసగా 8 సిక్సులు.. 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ... మేఘాలయ బ్యాటర్ వరల్డ్ రికార్డ్

ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఓ భారత ఆటగాడు సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. మేఘాలయకు చెందిన 25 ఏళ్ల ఆకాశ్ కుమార్ చౌదరి కేవలం 11 బంతుల్లోనే అర్ధ శతకం సాధించి అద్భుతం చేశాడు. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు.వివరాల్లోకి వెళితే, సూరత్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మేఘాలయ భారీ స్కోరు దిశగా సాగుతోంది. జట్టు స్కోరు 576/6 వద్ద 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఆకాశ్ కుమార్ చౌదరి ఆరంభం నుంచే విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. అరుణాచల్ బౌలర్ లిమార్ దాబీ వేసిన ఒకే ఓవర్‌లో ఏకంగా 6 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత ఓవర్ తొలి రెండు బంతుల్లోనూ సిక్స్ లు కొట్టాడు. వరుసగా 8 సిక్సర్ల సాయంతో కేవలం 11 బంతుల్లోనే 50 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. చివరికి 14 బంతుల్లో 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం మేఘాలయ 628/6 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. బ్యాటింగ్‌లోనే కాకుండా, బంతితోనూ ఆకాశ్ రాణించి తొలి వికెట్ పడగొట్టడం విశేషం. ఈ ప్రదర్శనతో ఆకాశ్ పలు రికార్డులను బద్దలు కొట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 2012లో లెస్టర్‌షైర్ తరఫున వేన్ వైట్ (12 బంతులు) నెలకొల్పిన ప్రపంచ రికార్డును అధిగమించాడు. భారత్ తరఫున ఇప్పటివరకు ఈ రికార్డు బందీప్ సింగ్ (15 బంతులు, 2015) పేరిట ఉండేది. ఇప్పుడు ఆ రికార్డులు రెండూ తెరమరుగయ్యాయి.


## ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్న హైదరాబాదీ అరెస్ట్..!



: దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉగ్రదాడులు నిర్వహించడానికి కుట్రపన్నుతున్న ముగ్గురు వ్యక్తులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్  అరెస్టు చేసింది. ఈ ముఠా దేశంలో దాడులు చేసేందుకు ఆయు ధాలు సరఫరా చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. వీరిని గుజరాత్ రాష్ట్రంలోని ఒక టోల్ ప్లాజా సమీ పంలో ఏటీఎస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ ఏటీఎస్ పట్టుకున్న ఈ ముగ్గురిలో హైదరాబాద్ నగరానికి చెందిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్   ఉండటం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అరెస్ట్ అయిన మిగతా ఇద్దరు వ్యక్తులు మొహమ్మద్ సుహెల్, ఆజాద్ సైఫ్ గా అధికారులు గుర్తించారు. ఏటీఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ముగ్గురూ గత ఏడాది కాలంగా ఏటీఎస్ నిఘాలో ఉన్నారు. దేశవ్యాప్తంగా ఉగ్రవాద దాడులు చేసేందుకు కుట్ర పన్నుతూ, అందుకు అవసరమైన ఆయుధాలను సరఫరా చేస్తూ ఉండగా వారిని అరెస్టు చేసినట్లు ఏటీఎస్ పేర్కొంది. పట్టుబడిన వ్యక్తులపై అధికారులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. దేశంలో దాడులకు వారి ప్రణాళికలు, ఈ కుట్రలో పాల్గొన్న ఇతర వ్యక్తుల వివరాలపై ఏటీఎస్ దృష్టి సారించింది.

## ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు: మోహన్ భగవత్

మొదటి పేజి తరువాయి



ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఓ ప్రశ్నకు భగవత్ బదులిస్తూ, "మేము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వం. ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనబోము. సమాజాన్ని ఏకం చేసే పనిలో సంఘ్ నిమగ్నమై ఉంది. కానీ రాజకీయాలు స్వభావరీత్యా విభజనకారిగా ఉంటాయి" అని వివరించారు. దేశానికి మేలు చేసే విధానాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, తమ ప్రభావాన్ని ఉపయోగించి సరైన విధానాలకు అండగా నిలుస్తామని తెలిపారు.  "ఉదాహరణకు, అయోధ్యలో రామ మందిరం కావాలని మేము కోరుకున్నాం. ఆ లక్ష్యం కోసం నిలబడిన వారికి మా వలంటీర్లు మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో బీజేపీ ఆ ఉద్యమంలో ఉంది కాబట్టి వారికి మద్దతిచ్చాం. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా కార్యకర్తలు ఆ పార్టీతోనే నిలబడేవారు" అని ఆయన తేల్చిచెప్పారు. "మాకు ఏ పార్టీ సొంతం కాదు, అలాగని ఏ పార్టీ పరాయిదీ కాదు. ఎందుకంటే అవన్నీ భారతీయ పార్టీలే. మేము 'రాష్ట్ర నీతి'కి మద్దతిస్తాం, 'రాజనీతి'కి కాదు. ఈ దేశం ఏ దిశలో పయనించాలనే దానిపై మాకు ఒక దార్శనికత ఉంది. ఆ దిశగా ఎవరు పనిచేసినా వారికి మా మద్దతు ఉంటుంది" అని భగవత్ పేర్కొన్నారు.

**జెండా వివాదంపై స్పష్టత**

జాతీయ జెండాకు బదులుగా ఆర్ఎస్ఎస్ ఎందుకు కాషాయ జెండా (భగవా ధ్వజ్)ను ఉపయోగిస్తుందన్న ప్రశ్నకు ఆయన వివరణ ఇచ్చారు. "సంఘ్ 1925లో ప్రారంభమైంది. మాకు ఒక గురువు అవసరం. కానీ వ్యక్తిని గురువుగా స్వీకరిస్తే, వారికి పరిమిత ఆయుష్షు ఉంటుంది. అందుకే శాశ్వతంగా ఉండే మన సంస్కృతికి, హిందూత్వానికి ప్రతీకగా కాషాయ జెండాను గురువుగా స్వీకరించాం" అని తెలిపారు.  జాతీయ జెండాను 1937లో ఖరారు చేశారని, దాని రూపకల్పన జరిగినప్పటి నుంచి తాము త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూనే ఉన్నామని అన్నారు. "ప్రైవేట్ సంస్థలు జాతీయ జెండాను ఎగురవేయవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత, జనవరి 26, ఆగస్టు 15న అన్ని శాఖలలో జెండా వందనం చేస్తున్నాం. కమ్యూనిస్ట్ పార్టీకి ఎర్ర జెండా, కాంగ్రెస్‌కు వారి జెండా ఉన్నట్లే, మాకు కాషాయ జెండా ఉంది. ఇందులో వివాదం ఏమీ లేదు" అని స్పష్టం చేశారు. మీడియా విమర్శలపై స్పందిస్తూ, "ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొందరి పని సంఘ్ గురించి సందేహాలు రేకెత్తించడమే. వారి విమర్శల వల్లే మాకు మరింత ఆదరణ పెరుగుతోంది. నిజం తెలిసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు. మేము వాటిని పట్టించుకోకుండా దేశం కోసం మా పని మేము చేసుకుంటూ పోతాం" అని మోహన్ భగవత్ అన్నారు.

# అనుమతులు లేకుండానే మట్టి తరలింపు...!

జేపీ దర్గా పరిసర ప్రాంతాల్లో అక్రమంగా మట్టి టిప్పర్లు

పట్టించుకోని అధికార యంత్రం...?

ఆదివారం దర్గాకు వచ్చే భక్తులకు ఇబ్బందులు...

జేపీ దర్గా, కొత్తూరు నందిగామ వైపు వెళ్తున్న భారీ టిప్పర్లు.



**అక్షర విజేత షాద్నగర్ :** రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజ్రత్ సయ్యద్ జహంగీర్ పీర్ దర్గా నుంచి భారీ టిప్పర్లు ఇసుక, మొరం, కంకర తరలిస్తుంటారు. ప్రధానంగా దర్గాను సందర్శించేందుకు భక్తులు మొక్కలను తీర్చుకునేందుకు శుక్ర, ఆదివారాలలో ఎక్కువ వస్తూ ఉంటారు. వేల సంఖ్యలో భక్తులు వచ్చినప్పటికీ ప్రధానంగా ఆ రహదారి మీదుగానే భారీ సంఖ్యలో టిప్పర్లు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. టిప్పర్ల డ్రైవరు అజాగ్రత్తగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. గతంలో కూడా జేపీ దర్గా నుంచి కొత్తూరు నందిగామ మండలలలో ఇన్ముల్ నర్వ, మేకగుడా, రంగాపూర్ గ్రామ సమీపంలో టిప్పర్లు ఢీకొని ఎందరో మృత్యువాత, అంగవైకల్యంగా మారిపోయిన సంఘటనలు ఉన్నాయి. టిప్పర్ల డ్రైవర్లు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రాణ నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది.

# పద్మావతి సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో అనాజ్ పూర్ రోడ్ లో నూతనంగా స్థాపించిన పద్మావతి సూపర్ మార్కెట్ (పద్మావతి మార్ట్) ను ఘనంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో అనాజ్ పూర్ రోడ్ లో ఆదివారం నూతనంగా స్థాపించిన పద్మావతి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పద్మావతి సూపర్ మార్కెట్ స్థాపించిన యాజమాన్యం లింగ స్వామి, వెంకట ప్రసాద్, శ్రీనివాస్ లింగం, వారితో పాటు అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్, పంది పెంటయ్య, అల్లి యాదయ్య, పాలడుగు నాగార్జున, సుర్వి పోచయ్య, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 బాలల దినోత్సవం మరియు జిల్లా బాల్ భవన్ నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా నేడు

షేక్ హమీద్ ఖాన్








**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా బాల భవన్ లో డ్యాన్స్ డ్రాయింగ్ వాయిద్యం సంగీతం క్రాఫ్ట్ లలిత కళల పోటీలు నిర్వహించి అతిథుల చేతుల మీదుగా నటరాజ స్వామి,జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూల మాలలు వేసి తదనంతరం బాల్ భవన్ కృషీవలుడు వనమా రామయ్య లక్ష్మీ చిత్ర పటానికి పూల మాలలు వేసి స్మరించుకుని అనంతరం బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు దాతలు సైంటిస్ట్ డా అనంతుల రవి శేఖర్ కార్యక్రమ నిర్వహణకు , గిన్నీస్ బుక్ రికార్డ్ హోల్డర్ కళాకారులు డా. పెండెం కృష్ణ కుమార్ ప్రశంసా పత్రాలు, విశ్రాంత అధ్యాపకులు సామాజిక వేత్త హమీద్ ఖాన్ అల్పాహారం అందించారు.ముఖ్య అతిథులుగా విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్ , హైమావతి,అడ్వకేట్ కృష్ణ పాల్గొని చిన్నారులకు ప్రశంస పత్రాలు, విజేతలకు బహుమతులు అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ బాల భవన్ కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మక ప్రయోజనాలు పెరుగుతాయని,వారిలో దాగిన నైపుణ్యాలు మెరుగువుతాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విజేతలకు అభినందనలు తెలిపారు. సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమ దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పేరెంట్స్ కి, టీచర్స్ కి,చిన్నారులకు, బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమా రాణి,అనిల్,సాయి,వీరయ్య,పద్మ తదితరులకు అభినందనలు తెలిపారు.

# కుల వివక్షతను ఎదుర్కోవడానికే దళితుల ఆత్మ గౌరవ పోరాటం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మండల ప్రజా సమస్యల పరిష్కారానికై రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలుపుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే దాడి జరిగిందని అన్నారు,ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో ఈ నెల నవంబర్ 17న, ఛలో ఢిల్లీ దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుంద్రెడ్డి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు కాసుపాక సురేష్,ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బడుగు లింగం,సంపతి కొమురయ్య,తడ్కపెల్లి రాములు,ఎర్ర దేవరాజు,సావనపెల్లి ప్రభాకర్,కొమ్ముల మహేష్,బోయిని మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# సకల జనులకు సంక్షేమం అందించిన కేసీఆర్ ను చూసి కారుకు ఓటు వేయండి

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేసిన అంజయ్య యాదవ్

ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో మాగంటి సునీత గెలుపు ఖాయమని తెలిపిన అంజయ్య యాదవ్.

కాంగ్రెస్ మోసపూరిత ప్రకటనలు ప్రజలు నమ్మలేరని విమర్శ

బెదిరింపులు, అక్రమ కేసులతో కాంగ్రెస్ గెలవాలని చూడడం దురదృష్టకరమని మండిపాటు.





**అక్షర విజేత షాద్నగర్ :** దశాబ్ద కాలం పాటు సకల జనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన కేసీఆర్ ను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడారు. నగర అభివృద్ధి కోసం కేసీఆర్ పాలనలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో మన కండ్ల ముందు కనిపిస్తుందని, ఇంటింటికి మంచి నీళ్లు అందించడంతోపాటు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కేసీఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, అన్నపూర్ణ క్యాంటీన్లు, పార్కుల అభివృద్ధి, విశాలమైన రోడ్ల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్ రోడ్లు, ఉపాధి అవకాశాల కోసం నూతన పరిశ్రమల ఏర్పాటు, స్వయం ఉపాధి ప్రోత్సాహకాలు లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల అభివృద్ధి కోసం బాగు కోసం కేసీఆర్ కృషి చేశారని గుర్తు చేశారు. మోసపూరిత ప్రకటనలు, హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడిచిన రెండేళ్ల కాలంలో ఇలాంటి అభివృద్ధి చేయకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, హామీలపై ప్రజలు ప్రశ్నిస్తే బెదిరింపులకు, అక్రమ కేసులు పెట్టడం వంటి కార్యక్రమాలకు అనుకుంటుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి పాలనలో అభివృద్ధి చెందిందో, ప్రగతి సాధించిందో గుర్తించి ఆ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపొందుతుందనే విషయంఈ కార్యక్రమంలో తెలుస్తుందని, ఇతర పార్టీల నాయకులు ఎన్ని కుట్రలు చేసినా, ప్రలోభాలకు గురి చేసిన కారు గుర్తు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో పాటు షాద్నగర్ నియోజకవర్గం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణం లో కీలక అడుగు







తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ధర్మార్జున్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు అని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం అన్నారు. సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువజన సమితి నాయకులు నారబోయిన కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంపై జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన మాట్లాడారు. సదస్సు లో ప్రారంభంలో మహాత్మా జ్యోతిబపులే, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేశారు. తెలంగాణ ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం వర్గాల నుండి తెలంగాణ ఆధిపత్యం వర్గాలకు అధికార బదలాయింపు కొరకు కాదని ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం కొరకు సాధించుకున్నామని ఆ దిశగా అడుగులు వేయడమే తెలంగాణ ప్రజల యొక్క కర్తవ్యం అని అన్నారు. బీజేపీ మొదటి నుంచీ కుల గణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. అందరూ ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత పథకాలు కాదు సమానత్వం, ఆత్మగౌరవం అన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను గవర్నర్లు ఆమోదం తెలపకపోవడం దురదృష్ట కరమన్నారు. రిజర్వేషన్లు 50% దాటొద్దు అనేది సుప్రీం కోర్టు తీర్పు కాదని, 1931 బీసీ సెన్సస్, 1961 సెన్సస్, 1979 మండల కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకొని అప్పటి పరిస్థితుల్లో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. రిజర్వేషన్లు సవరించుకోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి న్యాయ సమీక్ష నుండి రక్షణ కల్పించాలి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ చట్టం చేసి పంపితే దాన్ని తిరస్కరించే అధికారం గవర్నర్లకు లేదని, గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించడంలో రిజర్వేషన్లు కీలక సాధనమని, తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పడినదే సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అని పేర్కొన్నారు. పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లను కూడా తగ్గించారని విమర్శించారు. రాబోయే నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, సేమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, డిసెంబర్లో హైదరాబాద్లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ధర్మార్జున్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇక్కడ మద్దతు తెలపడం కాదు ఢిల్లీలో ఉన్న పార్టీ వైఖరిందో చెప్పే విధంగా అల పార్టీ నాయకత్వం మీద ఒత్తిడి తేవాలని గతంలో తెలంగాణ బిల్లు కొరకు కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ మెట్ల మీద నిరసన చెప్పారని అదే తరహాలో నేడు బిజెపి ఎంపీలు ఢిల్లీలో పోరాటం చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కొరకు వివిధ పాయలుగా జరుగుతున్న ఉద్యమం సమన్వయంతోటి సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ధ్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ బీసీ జేఏసీ కన్వీనర్ చలమల్ల నరసింహ లీగల్సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ యువజన సమితి జిల్లా కార్యదర్శి నాలుగు నాయక్ రైట్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ పార్టీ జిల్లా నాయకులు సుమన్ నాయక్ బిసి సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి పట్టణ మైనార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్ నాయకులు భాష బోయిన వేణు జువారి సతీష్ లోకేష్ భరత్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదస్సు పలు తీర్మానాల్ని ఆమోదించింది. తీర్మానాలుజి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి. రాబోయే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలి. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ రీతిలో ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర పాలకులతో చర్చించాలి

# పార్టీలకతీతంగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపిద్దాం

ప్రచారంలో గొర్ల యశ్వంత్, మేకల మల్లి బాబు యాదవ్,



**అక్షర విజేత ఖమ్మం :** సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, , అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, బద్దు ల ప్రశాంత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం ఈరోజుతో ముగియనుండగా పార్టీలసమీకరణాలు మారిపోతున్నాయి. గత ప్రభుత్వం బి ఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి. బీసీ ఎస్సీ ఎస్టీ లు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగానిలుస్తున్నారు. బీసీల సంఘాలు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించడం జరిగింది. నేపథ్యంలో ఆదివారం నాడుహైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నకు సంబంధించిన బోరబండ ఎర్రగడ్డ, కృష్ణానగర్, రెహమత్ నగర్ లో యాదవ ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి మరియు ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపులకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయకులు మాట్లాడుతూ బి ఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని, వారికి తెలిసిపోయిందని, 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని, మంత్రివర్గంలో స్థానం ఖరారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు జీర్ణించుకోలేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి, ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నారనేది తెలిసిపోయింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిందని, భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్రతిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడుగు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీందర్,ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, నర్సింగ రవి యాదవ్ దేగల రాజు యాదవ్, బట్ట నాగరాజు రాచబంటి నరసింహారావు, లక్ష్మణరావు రేళ్ళ పద్మ చరబోయిన వనజ, గజేందర్ యాదవ్ వేల్పుల కుమార్ యాదవ్ చక్రధర్ యాదవ్, కడారి శివ మేకల గణేష్ యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మరియు తదితరులు, పాల్గొన్నారు.

# జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం పట్టణంలో అజీజ్ సందులో గల జమాఅతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన సభ్యుల మరియు కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) నిర్వహిస్తుందన్నారు ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి కార్యకర్త పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలి. పొరుగువారు ఒకరితో ఒకరు సంబంధాలను చక్కదిద్దుకోవడానికి మరియు స్నేహపూర్వక మరియు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలి, వీధిలో, షాపింగ్ కేంద్రాలలో, ప్రయాణిస్తున్నప్పుడు మరియు వర్చువల్ ప్రపంచంలో పొరుగువారి గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఉద్యమంలో పురుషులు మరియు మహిళ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జమాఅతె ఇస్లామి హింద్ నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్,సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్నేన్ బి ,సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా సభ్యులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమరాధన కార్యక్రమం..

వన మహోత్సవంలో ఆట పాటలతో సందడి చేసిన జర్నలిస్టులు...

మధిర ప్రెస్ క్లబ్ వన మహోత్సవం కార్యక్రమంలో సందడి చేసిన సామాజిక సేవాకర్త లంకా కొండయ్య



**అక్షరవిజేత, మధిర :** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు మామిడి తోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు మామిడి తోటలోకి వెళ్లి అహ్లాదకరమైన వాతావరణం లో జర్నలిస్టు మిత్రులందరికీ కలిసి సందడి సందడి చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు సంఘసంస్కర్త లంకా కొండయ్య పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు వాసు, బాణాల రామకృష్ణ గౌతమ్ చారగుండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం దారుణ హత్య





## నిందితులు అరెస్ట్ మూడు సెల్‌ఫోన్లు,కారు స్వాధీనం

**అక్షర విజేత,దుండిగల్ :-** భర్తతో విభేదాల కారణంగా విడిగా జీవిస్తున్న ఓ మహిళ వివాహేతర సంబంధం పెట్టుకోవడం చివరికి ప్రాణాంతకమైంది. కన్న కొడుకు కళ్లెదుటే ఆమెను దారుణంగా హత్య చేసిన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు 12 గంటల్లోనే కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపిన వివరాలు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన స్వాతి (28) భర్తతో విభేదాల కారణంగా విడిపోయి, నగరంలోని కిషన్‌కి చెందిన భవనంలో అద్దెకు ఉండేది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు హాస్టల్‌లో చదువుతుండగా, చిన్న కుమారుడు రెండో తరగతి చదువుతున్నాడు.స్వాతికి ఇంటి యజమాని కిషన్‌తో పరిచయం ఏర్పడి, అది కాలక్రమేణా వివాహేతర సంబంధంగా మారింది. బిల్డింగ్‌లోని ఇతర గదుల అద్దెలను స్వాతి వసూలు చేసేది. ఈ వ్యవహారం కారణంగా కిషన్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. కిషన్ భార్య, ఆమె బంధువులు స్వాతి జోక్యాన్ని తట్టుకోలేకపోయారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ కిషన్ వినకపోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది.శనివారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు స్వాతి గదిలోకి చొరబడి, కన్న కొడుకు కళ్లెదుటే ఆమె గొంతు కోసి హత్య చేశారు.బాలుడు పోలీసులకు, "ఒకరు అమ్మను వెనుక నుంచి పట్టుకోగా, మరొకరు కత్తితో గొంతు కోశారు" అని వాంగ్మూలం ఇచ్చాడు.సమాచారం అందుకున్న మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, సీఐ సతీష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తరువాత నిందితుల్లో ఒకరైన ఇంటి యజమాని అల్లుడు రాజేష్ పోలీసులకు లొంగిపోయాడు. హత్య వెనుక నిజం పోలీసుల విచారణలో రాజేష్ తెలిపిన వివరాలు సంచలనం రేపాయి. స్వాతితో ఉన్న వివాహేతర సంబంధం కారణంగా కుటుంబంలో కలహాలు పెరగడంతో, కిషన్‌నే స్వాతి హత్య చేయించాడని ఆయన ఒప్పుకున్నాడు.వివాహేతర సంబంధం పెట్టుకున్న కిషన్‌నే ఈ హత్యకు కారణమని తేలడంతో పోలీసులు సైతం దిగ్భ్రాంతి చెందారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు తెలిపారు పోలీసులు నిందితుల వద్ద నుండి మూడు సెల్‌ఫోన్లు, కారు (%ూ 08 +థీ% 6828), మరియు హత్యలో ఉపయోగించిన కత్తి స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తు అధికారులు మేడ్చల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చి. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ పి. సతీష్, ఎం. బాలరెడ్డి, ఎం. రమ్మోహన్ రెడ్డి, సరళ,

# రైతన్న (మణిపూసలు) శతకం ఆవిష్కరణ

### తాము రాసిన శతకాన్ని తాత నాన్నమ్మలకు అంకితం

### కవి, రచయిత నవీన్ గొరింక



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ కేంద్రంగా సాగుతున్న అనంత సాహితీ సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు అభినవ దాశరథి బిరుదాంకితులు దోరవేటి చెన్నయ్య అధ్వర్యంలో 8, 9 తేదీలలో కవియాత్ర చేయటం జరిగింది. అందులో భాగంగా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం సన్నిధిలో వికారాబాద్ ప్రాంతం గుడుపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత నవీన్ గొరెంక రాసిన రైతన్న (మణిపూసలు) శతకం ఆవిష్కరించి అట్టి శతకాన్ని వారి తాత నానమ్మలకు అంకితం చేశానని వారు తెలిపారు. కవి నవీన్ గొరెంక వికారాబాద్ పట్టణంలోని భృంగి ఇంటర్నేషనల్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.మరో కవి, రచయిత ఎన్నారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జీ. శ్రీనివాస్ ఎన్నారం రచించిన మనసా శతకం కూడా ఆవిష్కరించి వారి తల్లిదండ్రులకు అంకితం చేశానని తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ జన్మదిన వేడుకలు

### భీమ్ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నవాబ్ పేట్ మండల సీనియర్ నాయకులు అశోక్ ముదిరాజ్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ జన్మదిన వేడుకలు మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలోనీ భీమ్ భరత్ నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. పామేనా భీమ్ భరత్ జన్మదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమ్ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ ముదిరాజ్ మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో ఉన్న భీమ్ భరత్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి..

### మచ్చ శ్రీకాంత్, బైరి నవీన్ ఆధ్వర్యంలో..




**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ఫేస్ 3 లో 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు ప్రారంభానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ , బద్రుద్దీన్ ,ఇంద్రయ్య,మహేష్ ,గిల్బర్ట్ ,రవీందర్ ,చందు , కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ , సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం

### ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు.



**అక్షర విజేత ఖమ్మం:-** రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ డెవలప్మెంట్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడి తోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్ , కోశాధికారి సున్నం వెంకట రమేష్ , రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తోపాటు సంఘ సభ్యులు వీరభద్రాచారి ని శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు.పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రతి ఇరవై ఏడు రోజులకోసారి వచ్చే పుష్యమి నక్షత్రం రోజున ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటి చుక్కలమందు రామభద్ర ఆయుర్వేద మూలికాయోగ పీఠం ఖమ్మం ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్నట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విశ్వకర్మ పంచ వృత్తుల వారు యాంత్రికరణ దాటికి తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకుపాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, పంచ వృత్తుల వారికి మనోధైర్యం కల్పించేందుకు ఖమ్మం లోని వీడియోస్ కాలనీలో ఉన్న తమ నివాసంలోఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీరభద్ర చారి పిలుపునిచ్చారు. ఆయుర్వేద మూలికాయోగ పీఠం చేస్తున్న ఉచిత సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదు

### బిజెపి పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పై వివిధ పార్టీలకు చెందిన నాయకులు అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని బిజెపి పార్టీ వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం బిజెపి పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి తో కలిసి వికారాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాటలను ఇతర పార్టీల నాయకులు వక్రీకరించి మాట్లాడడం సరికాదని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాలలో మచ్చలేని నాయకుడని, ఆచితూచి మాట్లాడే నాయకుడని కొనియాడారు. ఆయన మాటలను ఇతర పార్టీలకు చెందిన నాయకులు పనిగట్టుకుని వక్రీకరించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తోటి గళ్ళ శ్రీదేవి, శ్రీకాంత్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలవలో పడి లారీ డ్రైవర్ గల్లంతు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామం సమీపంలోని సాగర్ ఎడమ ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ గల్లంతైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, గల్లంతైన లారీ డ్రైవర్ మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్‌కు చెందిన ఈట శ్రీకాంత్ (36). చెన్నై నుండి కెమికల్ బ్యాగ్‌లను లోడుచేసుకుని మంచిర్యాలకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. మధ్యాహ్నం సమయానికి మర్రికుంట సమీపంలోని కాలువ వద్ద లారీ ఆపి, డ్రైవర్ శ్రీకాంత్, క్లీనర్, ఇతర లారీ డ్రైవర్లు కలిసి వంట చేసుకుని భోజనం చేసిన తర్వాత, చేతులు కాళ్లు కడుక్కోవడానికి కాలువ ఒడ్డుకు వెళ్లారు. ఆ సమయంలో శ్రీకాంత్ జారి కాలువలో పడిపోవడంతో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానిక డైవర్స్ సహాయంతో గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం,కళ్ళ అద్దాలు పంపిణీ






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజక వర్గం ఐదో వార్డు కాకా గూడ కమ్యూనిటీ హాల్లో ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. కంటి పరీక్షలు చేపట్టి కళ్ళజోళ్ళు అందించమని ముకుల్ వెల్లడించారు. మారేడ్ పల్లి లయన్స్ క్లబ్, మెడీకవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించమన్నారు. పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజి, కార్డియాలజీ విభాగాల వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. అవసరమైన వారికి కూడా ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు.ఎన్నో ఏళ్లుగా శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో హెల్త్ క్యాంపులను నిర్వహిస్తు ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**అక్షర విజేత ఖమ్మం:-** కమర్తపు మురళి - సరిత దంపతుల కుమారుడు తపన్ చేతక్ - నికిత ల రిసెప్షన్ సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ విచ్చేసి వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సీతల నాగేశ్వరరావు, పాషా, గోపాల్, సత్యాల మధు, లక్కీ, దుర్గ, శ్యామ్, గణేష్, అజయ్ పాల్గొన్నారు.

# బోరబండలో బీజేపీ ఇంటింటికి ప్రచారం..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రచారం నిర్వహించినట్లు బీజేపీ నేత ఏనుగుల తిరుపతి తెలిపారు. ఇంటింటికి తిరిగి బీజేపీ పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారావు, ఏనుగుల తిరుపతి, ఎలకంటి సత్యమూర్తి, హర్జిత్ సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీజడ్పిటిసిలు, మహిళా లీడర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు పాల్గొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు గణపురం మండల కేంద్రంలో ఘనంగా జరిపారు.

# కస్తాల రామ తులిశమ్మ కు శ్రద్ధాంజలి ఘటించిన ఖమ్మం జిల్లా టి జి ఓ సంఘం అధికారులు




**అక్షర విజేత వైరా :-** ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ జిల్లా కోశాధికారి కస్తాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి కస్తాల రామ తులసమ్మ వారి దశదినకర్మ సందర్భంగా వారి స్వగ్రామం కొండకోడిమ వైరా మండలం నందు శ్రద్ధాంజలి ఘటించిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ , హౌసింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ , జిల్లా సంక్షేమ అధికారిని గుడికందుల జ్యోతి మేడం రిటైర్డ్ ఎంపీడిఓ వెంకటపతి రాజు హెచ్ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు రుక్మారావు టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంతోటి తిరుపతిరావు, మోదుగు వెంకటేశ్వర్లు, గురుకుల రెసిడెన్షియల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఊటుకూరి దామోదర్ , టీఎస్జీవో రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర ప్రేమవివాహం చేసుకున్నారని భౌతిక దాడులు చేసి ఇల్లుకు నిప్పంటించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి



**అక్షర విజేత, కంగ్టి :** కులాంతర ప్రేమవివాహం చేసుకున్నారని ఇల్లుకు నిప్పంటించి దాడి చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి,కాన్షీరాం లు స నారాయణఖేడ్ స్థానిక అంబేద్కర్ భవనంలో ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని జరా సంఘం మండలం కక్కెర వాడ గ్రామంలో కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారని అమ్మాయి బిసి (గొల్ల) కుటుంబ సభ్యులు అబ్బాయి బిసి (బోయిని) ఇంటికి ఈనెల మూడో తేదీన పట్టపగలే నిప్పంటించి అబ్బాయి రాధాకృష్ణ కుటుంబ సభ్యులపై భౌతిక దాడిచేసారని దాడిలో అబ్బాయి తండ్రి రాములును కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయని నిప్పంటుకొని ఇంటి తలుపులు వంటగది కాలిపోయిందని విలువైన వస్తువులు కాలిపోయాయని అన్నారు ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని భౌతిక దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కులాంతర (ప్రేమ వివాహం) చేసుకున్న రాధాకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్, గణపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడిని సందర్శించిన సిరికొండ మధుసూదనా చారి



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయ కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వర ఆలయం రెడ్డి గుడి లో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శివ పార్వతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు దానిలో భాగంగా ఈరోజు మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఆలయ అర్చకులు కొలనుపాక భద్రయ్య వారిని సాదరంగాఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వారిని ఆలయ కమిటీ సభ్యులు కళ్యాణం నిత్య దాత మోటపోతులరవీందర్ సరిత దంపతులు వారిని శాలువతో పూలమాలలతో సత్కరించడం జరిగింది.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ కాకతీయ చరిత్ర కలిగిన రెడ్డి గుడిని మరింత అభివృద్ధి చేసే విధంగా తోడ్పడతానని తెలిపారు. అదేవిధంగా కాకతీయ కలను భావితరాలకు అందించాలని తెలిపారు.

# హలో మాల చలో ఢిల్లీ

## రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం

## మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



**అక్షర విజేత గజ్వేల్ :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీకార్యక్రమాన్ని ఆదివారం రోజు గజ్వేల్ లో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఎంతకైనా పోరాటం చేయాలని రాజ్యాంగ హక్కులను సాధించడానికే జాతీయ మాల మహానాడు ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి. జాతీయస్థాయిలో మాల మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలి. నవంబర్ 25న ఢిల్లీలో నిరసన ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి.ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలి. దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి. భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్- డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలి. కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి.బ్యాగరి,కాటికాపరులకు జాతీయస్థాయిలోతగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి.ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు,అందించాలి.రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలి.డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందన్నారు.నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో:- మాలమానాడు జిల్లా ఉపాధ్యక్షులు పాములపర్తి స్వామి, నీరుడి కుమార్, గజ్వేల్ మాల మహానాడు నాయకులు జంగం కాశి, నీరుడి సంపత్, పెండ్యాల మల్లేశం, కప్ప గణేష్, జంగ అరుణ్, ప్రభాకర్, జంగం పృధ్విరాజ్, ఆరేపల్లి భరత్, చంటి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నవగ్రహ శివలింగ ప్రతిష్టాపన మహోత్సవం కరపత్రికలు ఆవిష్కరణ





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో కాకతీయుల నాటి ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఈనెల 14 15 16 తేదీల్లో గణపతి నవగ్రహ శివలింగ నందీశ్వర అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన ఉత్సవానికి సంబంధించిన కరపత్రికలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహించే ప్రతిష్టాపన మహోత్సవానికి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందనిఅదేవిధంగా గణపురం గ్రామంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించబోనున్న ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని తిలకించగలరని తెలిపారు. అదేవిధంగా 16వ తారీకు ఆదివారం ప్రతిష్టాపన అనంతరం ఆలయం గోపురంపై ప్రతిష్టించిన సుదర్శన చక్రానికి శత కలశ కుంభాభిషేకం నిర్వహించబోతున్నట్లు తెలిపారు.ఈ కుంభాభిషేకం 100 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుంది కాబట్టి రామాలయంలో ఈ సంవత్సరం ప్రతిష్టాపన సందర్భంగా వేదమంత్రాలతో ఈ కుంభాభిషేకం నిర్వహిస్తున్నందున ఈ కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్,మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, పాండవుల భద్రయ్య, దయ్యాలభద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, బూర రాజగోపాల్, మోటపోతుల శివ శంకర్ గౌడ్, గోరంట్ల రాజన్న గుప్తా, బత్తిని శివ శంకర్ గౌడ్, సూర్యదేవర కార్తీక్, వైనాల వెంకటేశ్వర్లు,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

## ఆదివాసి రిపోర్టర్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** జైనూర్ జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే పోరాటం చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు ఆదివారం జైనూర్ మండల కేంద్రంలోని ఏ ఎం సి కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ జైనూర్ సిర్పూర్ యు లింగాపూర్ మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద సంఘ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కు అనుబంధంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జర్నలిస్టుల సభ్యత్వం కలిగిన యూనియన్ గా టియూడబ్ల్యూజే గుర్తింపు పొందిందని అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు జర్నలిస్టులకు అనారోగ్య, ఇతర ఎలాంటి సమస్యలు ఎదురైనా యూనియన్ అండగా ఉంటుందని గుర్తు చేశారు జర్నలిస్టులు అవినీతికి తావు లేకుండా విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేయాలని సూచించారు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను జర్నలిస్టులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కోశాధికారి అడప సతీష్ జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ సీనియర్ జర్నలిస్టులు నరేందర్ షేక్ జమీల్ అన్నరావు జిల్లా కార్యవర్గ సభ్యులు రాందాస్ రామేశ్వర్ పాత్రికేయులు ఆసిఫ్ ప్రకాష్ రవి షర్ఫుద్దీన్ శంకర్ ఆత్రం రాము మనోజ్ శ్రావణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

**ఆదివాసి రిపోర్టర్ కు ఆర్థిక సాయం అందజేత**

జైనూర్ మండలంలోని పట్నాపూర్ కు చెందిన ఆదివాసి రిపోర్టర్ ఆత్రం రాము గత కొంతకాలంగా అనారోగ్యంతో గురైన విషయాన్ని తెలుసుకొని అతనికి వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5000 రూపాయలు నగదు ఆర్థిక సహాయం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ అందజేశారు ఆత్రం రాముకు తమ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ విస్తృత పోరాటాలు

## 15న చలో అచ్చంపేట

## 23న గుంజేడులో 30న బొగ్గుట్ట, డిసెంబర్ 4న చిరుమళ్ళలో సన్నాహక సభలు

## 9న ఆసీఫాబాద్ కు ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలి

## ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ వెల్లడి.



**అక్షర విజేత ఖమ్మం:-** ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ఆదివాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లి లోని జేఏసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు జేఏసీ జెండా, ఎజెండా ఒకటేనన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న చలో అచ్చంపేట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు తెగల సహకారంతో ర్యాలీ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లందు బొగ్గుట్టలో, డిసెంబర్ 4న చిరుమళ్ళలో విస్తృత సన్నాహక సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న ఆసిఫాబాదులో జరిగే బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మైదాన ప్రాంత సమాజాన్ని పక్కదోవ పట్టించేందుకు పలువురు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. లంబాడీల కుట్రలను తిప్పికొడతామన్నారు. అనంతరం చలో అచ్చంపేట, బొగ్గుట్ట, చిరుమళ్ళ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షులు కల్తీ వీరమల్లు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి చైర్మన్ పూసం వెంకటలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కురసం పద్మజ, ఆర్టిఐ డేటా కమిటీ చైర్మన్ బట్టు వెంకటేశ్వర్లు, నల్లమల్ల చెంచుల ప్రతినిధి కాట్రాజు శ్రీను, జేఏసీ నాయకులు కుర్సం సీతారాములు, ముక్తి భాస్కరరావు, చిగుర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి కి పునాదులుగా వున్న ఏజెంట్లను నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం ఎజెండా

## తాళ్లూరి శ్రీనివాసరావు ఎల్ఐసి ఏఓఐ రాష్ట్ర అధ్యక్షులు.




**అక్షర విజేత ఖమ్మం:-** ఎల్ఐసిని కార్పోరేట్ల పరం చేయడానికి అడుగడుగునా అడ్డు పడుతున్న ఎల్ఐసి ఏజెంట్లను నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం యొక్క ఎజెండాగా మారిందని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఓఐ) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పి.జి.దిలీప్ విమర్శించారు. ఖమ్మంలో జరుగుతున్న ఎల్ఐసి ఎఓఐ సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభల రెండవరోజు మహాసభ ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల పొదుపు విధానానికి ఎల్ఐసి ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. అటువంటి ఎల్ఐసిని కేవలం కొందరు కార్పోరేట్ సంస్థల యజమానుల కోసం ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఐఆర్డిఎఐ ని అడ్డు పెట్టుకొని ఏజెంట్లకు నష్టం కలిగించే పనులు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఏజెంట్ల కమీషన్ తగ్గించడం, క్లా-బ్యాక్ కమీషన్ విధానం తీసుకుని రావడం, బీమా సుగం పోర్టల్ ప్రతిపాదన, పాలసీ పోర్టబిలిటి, కమీషన్ విధానం మ్యూచువల్ ఫండ్ కంపెనీల మాదిరిగా వుండాలనే ప్రతిపాదన మొదలైనవన్నీ ఇందులో భాగమేనన్నారు. ఇది ఏజెంట్లకు పరీక్షా సమయమని, ఇటువంటి సమయంలోనే ఏజెంట్ల ఐక్యత చాటాలన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న యూనియన్ సభ్యత్వాన్ని మూడు రెట్లు పెంచుకోవాలన్నారు. ఎల్ఐసి ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను పాలసీ దారులు కూడా వివరిచి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆల్ ఇండియా అధ్యక్షులు సురజిత్ కుమార్ బోస్, జోనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యల్. మంజునాథ్, పి.యల్. నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాళ్ళూరి శ్రీనివాసరావు, తన్నీరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.జోనల్ కమిటి నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి. జయరామ, పి.యల్. నరసింహారావు. మహాసభ 141 మందితో నూతన కౌన్సిల్, 69 మంతో కమిటీని, 27 మందితో ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా బి.జయరామ, ప్రధాన కార్యదర్శిగా పి.యల్. నరసింహారావు, ట్రెజరర్ గా వలి మొహిద్దీన్, ఉపాధ్యకులుగా టి.కోటేశ్వరరావు, డి.సి.శివమూర్తి, తాళ్ళూరి శ్రీనివాసరావు, టి.నాగరత్నమ్మ, జి.శ్రీనివాస్, కె.రామనర్సయ్య, యం.నాగరాజు, ఆర్.శివ రుద్రమ్మ, యస్. లింగ వాడియా, ఎ.యస్.లోకేష్ షెట్టర్, కార్యదర్శులుగా కె.కృష్ణా రెడ్డి, జి.రవి కిషోర్, సి.ప్రదీప్, తన్నీరు కుమార్, యన్.ఆర్.ఠాగూర్, జి.జి.సవిత, యం.అరుణ, కె.ఉదయలక్ష్మి, బి.వెంకట్రావు ఎన్నికయ్యారు.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడిలో అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం కేంద్రంలోని కాకతీయుల కాలంనాటి శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి ఆలయంలో కొలువైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కళ్యాణ దాతలు మోటపోతులసరిత రవీందర్ ఆధ్వర్యంలో కళ్యాణమహోత్సవం ఎంతో కన్నుల పండుగగా శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ పూజారి కొలనుపాక భద్రయ్య అయ్యగారు చేతులమీదగా కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు విచ్చేసి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. వారికి అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి నిర్వాహకులుభక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అనంతరం అన్నదాన కార్యక్రమం విజయవంతంచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు తమపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకున్నారు.అదేవిధంగా సోమవారం సాయంత్రంపార్వతీ పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవవిగ్రహాలు గణపురం పురవీధుల్లో ఊరేగింపుగా రావడం జరుగుతుందని గణపురం మహిళాందరూ మంగళహారతిని పట్టుకొని కోలాటం వేస్తూ స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భాగస్వాములు కాగలరని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి నిర్వాహకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం గ్రామంలోని ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా ఆదివారం ఉదయం సమయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆసిఫాబాద్ మండలం లోని ఎప్పల్ నావేగావ్ బస్ స్టాప్ వద్ద అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు ఎప్పల్ నావేగావ్ గ్రామానికి చెందిన టేకం చిలుకయ్య తండ్రి రామయ్య అక్రమంగా గుడుంబా తరలిస్తున్న సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు ఈ దాడిలో మొత్తం 10 లీటర్ల గుడుంబా మరియు బజాజ్ డిస్కవర్ బైక్ స్వాధీనం చేసుకొని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్కు అప్పగించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన అక్రమ గుడుంబా తయారీ రవాణా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు ఈ చర్యలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ఎస్ ఐ రాజు కందూరి హెచ్ సి మహ్మాద్ కానిస్టేబుల్స్ సంజీవ్ దేవేందర్ లు పాల్గొన్నారు

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్:-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ నందు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రముఖమైనదని, కానీ వారి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన సహాయ సహకార విషయాలలో తాము బ్రాహ్మణులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల ఐకమత్యం చాలా కీలకమని అన్నారు. బ్రాహ్మణులు సంఘటితం కోసం కార్తీక వనభోజనాల లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలలో బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, ప్రొద్భల, అక్షల సాంప్రదాయ నృత్యాలు పేరి కావ్య, పేరి కామేశ్వరి ల గీతాలతో ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం అతిథులను, దాతలు సౌరభ్ టాగూర్, హనుమంతరాయ శర్మ, రాంభాటి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, జగదీష్, జియ్యర్ కిరణ్ కుమారాచార్యులు దంపతులను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు చక్రధారి శ్రీరామ శర్మ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య స్వామి, మహిళా సభ్యులు రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, హైమ, గీత, శ్రావణి, రుచిత, సుందరి, సునీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతి రాతి నిర్మాణాలు ఎంతో అద్భుతం

## ఐఏఎస్ ల శిక్షణ బృందం

**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందని శిక్షణ ఐఏఎస్ బృందం తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఐఏఎస్ శిక్షణ బృందం 12 మంది అనురాగ్రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా విపశయన తన్వర్ కృష్ణ సివిశేష్ సింగ్ తుషార్ సింగ్,ఆదిత్య సింగ్ మయాంక్ ఖండేల్వాల్ మణిమాల ఎన్ విశాల్ సింగ్ పవార్ అక్షయ్ విలాస్ రితికా రాత్ కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగాస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు ఆలయ విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ రచయిత తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను తెలుసుకొని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఇక్కడి ఆలయాల నమూనా తమను ఎంతో ఆకట్టుకుందని రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహాముత్తారం డీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల



తిరుపతి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడిలో అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం







**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం కేంద్రంలోని కాకతీయుల కాలంనాటి శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి ఆలయంలో కొలువైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కళ్యాణ దాతలు మోటపోతులసరిత రవీందర్ ఆధ్వర్యంలో కళ్యాణమహోత్సవం ఎంతో కన్నుల పండుగగా శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ పూజారి కొలనుపాక భద్రయ్య అయ్యగారు చేతులమీదగా కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు విచ్చేసి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. వారికి అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి నిర్వాహకులుభక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అనంతరం అన్నదాన కార్యక్రమం విజయవంతంచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు తమపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకున్నారు. అదేవిధంగా సోమవారం సాయంత్రంపార్వతీ పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవవిగ్రహాలు గణపురం పురవీధుల్లో ఊరేగింపుగా రావడం జరుగుతుందని గణపురం మహిళాందరూ మంగళహారతిని పట్టుకొని కోలాటం వేస్తూ స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భాగస్వాములు కాగలరని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి నిర్వాహకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం గ్రామంలోని ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు



(ఇది ఒక ఆత్మీయ సమ్మేళనం)





**అక్షర విజేత ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేంద్రం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో 1998- 2025 బ్యాచ్ ల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా గురుకుల అతిరథ మహారథులు, లెజెండరీ ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు గురుకుల విద్య జ్యోతి అయిన సరస్వతి దేవి చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మొదటి బ్యాచ్ విద్యార్థులు తమ గురువులు నేర్పిన పాఠాలు క్రమశిక్షణ, దండించిన విధానం మమల్ని ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతో కృషి చేశారు. పలువురు లెజెండరీ ప్రిన్సిపాల్ లు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా 27 సంవత్సరాల బ్యాచ్ ల పూర్వ విద్యార్థులను ఏకధాటిపై సంఘటితం చేసి...ఇంత బృహత్తర మహా రజతోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం అనిర్వచనీయం. ఎన్ని ఆస్తులు అంతస్తులు అంతరించి పోయినా విద్య ను ఎవ్వరు తీసుకోలేరు. లోకల్ టు గ్లోబల్...నాటి నుండి నేటి వరకు విద్య ద్వారానే మీ భవిషత్తు,దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇచ్చోడ అంటేనే ఒక ఐకాన్...ఇచ్చోడ బాయ్స్ కిసి కీ నే చోడింగా...స్టేట్ లెవెల్స్, నేషనల్ లెవెల్స్ ఆటల పోటీల్లో ఎన్నో పథకాలు సాధించి పెట్టిన ఘనత మన గురుకుల విద్యార్థులదే...ఎందరో ప్రముఖ రాజకీయ నాయకులు గా, ఆర్మీ జవాన్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ గా,ఉపాధ్యాయులు గా, డాక్టర్లు గా, ఫిజికల్ డైరెక్టర్ గా, ఉన్నత స్థాయిల లో సేవలు అందిస్తున్నారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెజెండరీ ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు వి ఎస్ శర్మ, చిరంజీవి రెడ్డి,వెంకటేశ్వర్లు,నారాయణ్ నాయక్, లక్ష్మీకాంతరావు,తిరుపతయ్య, మధూ స్వామి, లక్ష్మణ్ స్వామి,రాజ్కుమార్ ,స్థానిక ప్రిన్సిపాల్ కిషన్ చౌహాన్ ,మల్లయ్య, మరియు పూర్వ విద్యార్థులు కోట్నాక్ తిరుపతి,రాజేష్, అశోక్,సుభాష్,కృష్ణ, బంసీలాల్,శేఖర్, కపిల్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్షరవిజేత,రాయికల్ :** బాల్యంలో తమతో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మరణించగా తోటి విద్యార్థులు ఆదివారం సహాయం అందజేశారు. రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-1991 సంవత్సరంలో వారితోపాటు 10వ తరగతి విద్యనభ్యసించిన బాల్యమిత్రుడు బూరుగుల రాజేందర్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ అకాల మరణం చెందగా బాల్య మిత్రులందరు కలసి రూ.32వేలు రాజేంధర్ కుటుంబానికి అందజేశారు. అలాగే రాజేందర్ క్షుమరుడు ఋర్గుల శ్రీకేశ్ ఉన్నత చదువుల కొరకు కూడా తమవంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా బాల్యమిత్రులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వాసం వెంకటేశం,కొయ్యడి శ్రీనివాస్,బాల గంగాధర్, రాపర్తి నర్సయ్య,కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కుర్మా మల్లారెడ్డి ,రాచర్ల చంద్రశేఖర్,సిద్దంశెట్టి శ్రీనివాస్,శివనీతి కిష్టయ్య , సుందరగిరి గంగాధర్,తాటిపాముల రమేష్,మోర్తాడు బాలయ్య, దొంగ లింగారెడ్డి,సద్ది రఘుపతిరెడ్డి,తోకల రాజేంధర్,సుతారి రాజలింగం,శ్రీరాముల రవీంధర్,మారుపాక శివరాజం,ద్యావనపెల్లి గణేష్,సల్ల శ్రీను, స్వర్గం వెంకటరమణ,బెజ్జారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు



# 4వ టౌన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సతీష్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 4వ టౌన్ ఎస్ హెచ్ ఓ గా సతీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిజామాబాద్ రూరల్, 4వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా అప్ గ్రేడ్ చేస్తూ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా సతీష్ ను 4వ టౌన్ ఎస్ హెచ్ ఓగా, నిజామాబాద్ రూరల్ కు శ్రీనివాస్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ హెచ్ ఓ సతీష్ గతంలో నిజామాబాద్ నార్త్ సిఐ గా, డిసిఆర్ బి లో పని చేశారు. 4వ టౌన్ పరిధిలో శాంతిభద్రతల ధ్యేయంగా పనిచేస్తానని ఎస్ హెచ్ ఓ సతీష్ తెలిపారు. అధికారులు, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు పాటుపడుతానన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర,విజేత రాయికల్ :** పదవ తరగతిలో కలిసి చదువుకున్న విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత ఒకచోట చేరి సందడి చేశారు. ఆదివారం రాయికల్ పట్టణ కేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాల 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనాడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఆ రోజుల్లో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం, ఉపాధ్యాయ బృందం కట్కం భూమేశ్వర్,పొన్నం రమేష్, కుందారపు శ్రీనివాస్, రవికుమార్,రమేష్, మహేష్,రాజ్ కుమార్,పూర్వ విద్యార్థులు అనుపురం కార్తికేయ, గంట్యాల ప్రవీణ్ బొమ్మ కంటే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా పథ సంచలన్ నిర్వహణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో పథ సంచలన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. స్వయం సేవకులతో కలిసి పట్టణంలోని పలు కాలనీల మీదుగా సాగిన పథ సంచలన్‌లో నడిచి, దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ దేశ సేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతి విపత్తు సమయంలో సహజమైనా, సామాజికమైనా స్వయంసేవకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలు అందిస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో, సాంస్కృతిక విలువల పరిరక్షణలో ఆర్ఎస్ఎస్ అత్యంత ప్రాధాన్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. పథ సంచలన్‌లో పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు పట్టణ వీధుల్లో క్రమశిక్షణతో ప్రదర్శన నిర్వహించారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో నగరం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ నగర స్వయంసేవకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం మొకుముత్తాదులతో ఉద్యమిస్తాం




**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** కల్లు గీత కార్మికసంగం నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా పులి నర్సయ్య గౌడ్ అధ్యక్షులు గా గుండెబోయిన రవిగౌడ్ కార్యదర్శి గా బుర్ర శ్రీనివాస్ గౌడ్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు గా రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ గాజుల ఈశ్వర్ గౌడ్ .సహాయ కార్యదర్శి లుగా చిక్క అశోక్ గౌడ్ రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ ఉయ్యాల మధుకర్ గౌడ్ మామిండ్ల సంపత్ గౌడ్ కమిటీ సభ్యులు గా

(1)మునిగాల సురేష్ గౌడ్

(2)తాటి లచ్చులు గౌడ్

(3)గడ్డం రాజ మొగిలి గౌడ్.

(4)మూల రత్నాకర్ గౌడ్

(5)బొమ్మగాని గనేష్ గౌడ్

(6)నక్క యాకయ్య గౌడ్

మొత్తం 16మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది.

ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతు కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల హమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

# బంగారం రుణాల జోరు..

## ఏడు నెలల్లో 50 శాతం వృద్ధి.. ఇవీ కారణాలు..!



ప్రతి ఒక్కరికీ కుటుంబ అవసరాల రీత్యా అత్యవసర పరిస్థితులు వస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు గానీ, సొంతిల్లు కొనుక్కోవాలని గానీ, పిల్లల విద్యావసరాలకు సరిపడా డబ్బు అందుబాటులో లేని పరిస్థితి తలెత్తవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బంగారంపై రుణాలు గానీ, పర్సనల్ లోన్లు గానీ తీసుకోవాల్సి వస్తుంది. పర్సనల్ లోన్లతో పోలిస్తే బంగారంపై రుణాలు తేలిగ్గా మంజూరు కావడంతోపాటు వడ్డీ రేట్ల భారం ఎక్కువగా ఉంటుంది. బంగారం తాకట్టుపై కేవైసీ పత్రాలు సమర్పిస్తే చాలు.. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణాలిచ్చేస్తాయి. పోలిస్తే బంగారం తాకట్టు రుణాలు పెరిగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో బ్యాంకుల్లో బంగారం తాకట్టు రుణాలు 50.4 శాతం వృద్ధి చెందాయి. ఇతర పర్సనల్ లోన్ల సెగ్మెంట్‌లో కేవలం సింగిల్ డిజిట్ వృద్ధిరేటు నమోదు కావడం ఆసక్తి కర పరిణామం. గత మార్చి నెలాఖరు నాటికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,02,562 కోట్ల బంగారం రుణాలు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 18 నాటికి రూ.1,54,282 కోట్ల విలువైన బంగారం రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. 2023-24లో ఏప్రిల్- అక్టోబర్ మధ్య బంగారం రుణాలతో పోలిస్తే 13 శాతం, వార్షిక ప్రాతిపదికన 56 శాతం వృద్ధిరేటు నమోదైంది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీ).. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రుణ గ్రహీతలు బంగారం రుణాల వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉంటే గత ఏడు నెలల్లో ఎన్బీఎఫ్సీలకు బ్యాంకుల రుణాలు 0.7 శాతం తగ్గి రూ.1.5 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బంగారం ధర పెరగడంతో ఇతర రుణాల గ్రహీతలు పాత రుణాల చెల్లింపునకు బంగారం తాకట్టు రుణాలు తీసుకుంటున్నారని, సెక్యూర్డ్ రుణాలకు మొగ్గు చూపుతున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. బంగారం రుణాలకు డిమాండ్ పెరగడానికి ఆర్థికంగా దెబ్బ తినడం కూడా కారణం అని కొందరు విశ్లేషకుల అంచనా. బంగారం తాకట్టు రుణాల విధానాలను సమీక్షించుకోవాలని గత నెలలో బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్బీఎఫ్సీ)ను ఆర్బీఐ ఆదేశించడం గమనార్హం. ఇక పర్సనల్ లోన్లు 5.6 శాతం పెరిగితే, ఇండ్ల రుణాలు రూ.28.7 లక్షల కోట్లకు దూసుకెళ్లాయి. 2023 అక్టోబర్ నాటితో పోలిస్తే ఇండ్ల రుణాలు 36.6 శాతం, వార్షిక ప్రాతిపదికన 12.1 శాతం వృద్ధి చెందాయి. ఇక క్రెడిట్ కార్డులపై రుణాలు గత ఏడు నెలల్లో 9.2 శాతం పురోగతితో రూ.2.81 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడు నెలల కాలంలో ఆనల్ లైన్ లావాదేవీలు పెరగడంతో క్రెడిట్ కార్డుల రుణాలు కూడా పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర అన్ సెక్యూర్డ్ రుణాలు 3.3 శాతం పతనం అయ్యాయి.

## ఆమ్నెస్టీ స్కీంకు ఈపీఎఫ్ గ్రీన్‌సిగ్నల్.

## క్లెయిం సెటిల్‌మెంట్ తేదీ వరకు వడ్డీ చెల్లింపులు





ఉద్యోగుల భవిష్యనిధి ఫండ్ ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఈపీఎఫ్‌వో చందాదారుడికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించడానికి రూపొందించిన ఆమ్నెస్టీ స్కీంకు ఈపీఎఫ్‌వో పచ్చజెండా ఊపింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈపీఎఫ్‌వో సెటిల్‌మెంట్ సమయంలో చేసే వడ్డీ చెల్లింపులను ఇకపై క్లెయిమ్ సెటిల్‌మెంట్ తేది వరకు చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం సెటిల్‌మెంట్ సమయంలో ఆ నెల 24వ తేదీ వరకు మాత్రమే వడ్డీ లెక్కించే విధానం ఉండగా.. ఇకపై సెటిల్‌మెంట్ తేదీ వరకు వడ్డీ చెల్లించనున్నారు. దీనివల్ల ఆర్థికంగా చందాదారుడికి ప్రయోజనం కలగడంతోపాటు ఫిర్యాదుల తగ్గుతాయని సీబీడీటీ అభిప్రాయపడింది. దీంతోపాటు ఈ స్కీం ప్రయోజనాలు పొందేందుకు యజమానులు నుంచి ఒక సాధారణ ఆన్‌లైన్ డిక్లరేషన్ సర్టిఫికేట్ తీసుకుంటే సరిపోతున్నదని తెలిపింది. దీంతోపాటు ఆర్థిక భారం నుంచి తప్పించుకోవడానికి ఉద్యోగ భవిష్యనిధి సంస్థతో రిజిస్టర్ కాకపోయిన ఉద్యోగుల నిధులను డిపాజిట్ చేయకుండా ఎగవేతలకు పాల్పడే సంస్థలకు క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించింది. ఆయా సంస్థలు ఎలాంటి పెనాల్టీ ఎదుర్కొకుండా స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు వెల్లడించే అవకాశాన్ని కల్పించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో ప్రకటించిన ఎంప్లాయి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీంనకు ఈ పథకం సహాయపడనున్నది. అలాగే ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్(ఈడీఎల్ఐ) స్కీంకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ స్కీం కింద చందాదారుడు మరణిస్తే రూ.2.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు బీమా పరిహారం లభించనున్నది.

### మళ్లీ ఈక్విటీలో పెట్టుబడులకు అనుమతి

మళ్లీ ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడానికి ఈపీఎఫ్‌వో బాడీ అనుమతినిచ్చింది. గతంలో ఈక్విటీలో పెట్టుబడులను తిరిగి ఈక్విటీల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కనీసంగా ఐదేండ్లపాటు ఈ పెట్టుబడులు అలాగే ఉండాలని, ప్రభుత్వ సెక్యూరిటీలు, సీపీఎస్ఈ, భారత్ 22లో పెట్టనున్నది. ఆటో క్లెయిం సెటిల్‌మెంట్ సదుపాయాన్ని రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెంచింది. గృహాలు, వివాహం, విద్యకు సంబంధించి రుణాలు తీసుకునేవారికి ఇది వర్తించనున్నది

## గూగుల్ క్రోమ్ ఫర్ సేల్ అల్ఫాబెట్‌పై

## యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒత్తిడి ఎందుకు



ఇంటర్నెట్, సెర్చింజన్ సర్వీసుల్లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్న గూగుల్ క్రోమ్‌పై అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కన్నెర్ర చేసిందా.. ? అంటే అవుననే సమాధానమే వస్తున్నది. గూగుల్ క్రోమ్ ఇంటర్నెట్ బ్రౌజర్‌ను అమ్మేయాలని దాని మాతృసంస్థ అల్ఫాబెట్ మీద డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒత్తిడి తెస్తున్నదని బ్లూంబర్గ్ సోమవారం ఓ వార్త ప్రచురించింది. సెర్చింజన్ మార్కెట్‌పై చట్ట విరుద్ధంగా గూగుల్ ఏకఛత్రాధిపత్యం ప్రదర్శిస్తున్నదని ఆగస్టులో ఓ న్యాయమూర్తి రూలింగ్ కూడా ఇచ్చారు. అదే జడ్జి ముందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీవోజే) ఈ ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గూగుల్ ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ కు సంబంధించి చర్యలు తీసుకోవాల్సి ఉందని డీఓజే పేర్కొన్నట్లు అధికార వర్గాల కథనం. దీనిపై అధికారికంగా స్పందించడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ నిరాకరించింది. మరోవైపు గూగుల్ రెగ్యులేటరీ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ లీ అన్నే ముల్హోలాండ్ స్పందిస్తూ.. 'డీవోజే రాడికల్ ఎజెండా ముందుకు తీసుకొస్తున్నది. దీని వెనుక న్యాయ సమస్యలు ఉన్నాయి. ఇది వినియోగదారులకు నష్టం చేకూరుస్తుంది' అని వ్యాఖ్యానించారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టేందుకు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికవ్వడం కూడా దీనిపై ప్రభావం చూపుతుందని సమాచారం.తన పట్ల వివక్ష ప్రదర్శించిన గూగుల్ ను ఒక నెల రోజుల తర్వాత విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కదా అని అధ్యక్ష ఎన్నికలకు రెండు నెలల ముందు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. గూగుల్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ వాడుకుంటున్నందుకు ఆ సంస్థ ఆపిల్, ఇతర స్మార్ట్ ఫోన్ల తయారీ కంపెనీలకు ఏటా బిలియన్ల కొద్ది డాలర్లు చెల్లిస్తుంది. ఇందుకు ప్రతిగా గూగుల్, ఇతర స్మార్ట్ ఫోన్ సంస్థలు గూగుల్ క్రోమ్ ను డిఫాల్ట్ సెర్చింజన్ గా వినియోగిస్తుంటారు. ఇక నుంచి దీనికి చెక్ పెట్టాలని ప్రాసిక్యూటర్లు ప్రణాళిక రూపొందించారు. గూగుల్ క్రోమ్ ను విక్రయించాలా..? వద్దా..? ఇతర ప్రత్యామ్నాయాలు ఆలోచించాలా అన్న విషయమై ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

# దళిత ఎస్సైపై మంత్రి జూపల్లి పిఏ పెత్తనం

వనపర్తి ఎస్పీకి తెలియకుండానే ఎస్ఐ బదిలీ .

చిన్నంబావి ఎస్సై జగన్మోహన్ ఆకస్మిక బదిలీపై అనుమానాలు.లి

దళితుడనే నే పంతో నే జూపల్లి మంత్రి పిఏ పెత్తనం.

ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న ఎస్సైని బదిలీ చేసిన మంత్రి జూపల్లి పి ఎ.లి

మంత్రికి తెలవకుండా పీఏ పెత్తనంలి

వనపర్తి జిల్లా పోలీస్ శాఖలో వెలుగు చూసిన వైనంలి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ప్రజా భద్రత కోసం పనిచేస్తున్న పోలీస్ శాఖ పైన ఇటీవల అధికార కాంగ్రెస్ పార్టీ జులూమ్ పెత్తనం చలాయిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి వనపర్తి జిల్లా లోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల చిన్నంబాయి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పని చేస్తున్న దళిత ఎస్సై జగన్మోహన్ ఆకస్మికంగా వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేయడం పట్ల సత్వర విమర్శలు వినిపిస్తున్నాయి . వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వృత్తి తన బాధ్యతలను నిర్వర్తిస్తూ జిల్లాలోని 15 పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలను మూడు సర్కిల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిఐ లను ఒక డిఎస్పి ని ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో బాధ్యతగా నిబంధనలతో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మంచి చేయాలని తన సిబ్బందిని ఎప్పటికప్పుడు ఇబ్బంది పెట్టకుండా డ్యూటీలను చేయించుకుంటున్న సందర్భంలో ఆకస్మికంగా జిల్లా ఎస్పీకి తెలవకుండా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా సమాచారం లేకుండా మంత్రి జూపల్లి పిఏ చిన్నంబాయి ఎస్సై జగన్మోహన్ నో అక్కడ్నుంచి జిల్లా ఎస్పీకి బదిలీ చేయడం పట్ల పలు అనుమానాలు దారితీస్తున్నాయి. నిజాయితీగా నిబద్ధతతో పనిచేస్తున్న దళిత జగన్మోహన్ ఎస్సై పై మంత్రి జూపల్లి పిఏ పెత్తనం దళిత జాతి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు దళిత కుటుంబంలో జన్మించిన ఎస్సై జగన్మోహన్ నిజాయితీతో నిబంధనతో తనదైన శైలిలో ఎవరికి తొత్తుగా పనిచేయకుండా ఉన్నది ఉన్నట్లు పనిచేస్తున్న సందర్భంలో కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని చిన్నంబాయి మండలంలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా ఇసుక మాఫియాను అడ్డుకట్ట వేసిన ఎస్సై పై మంత్రి ప్రమేయం లేకుండా మంత్రికి సమాచారం ఇవ్వకుండా నేరుగా మంత్రి పిఏ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు ఒక ఫోన్ కాల్ చేసి అక్కడ పనిచేస్తున్న జగన్మోహన్ ఎస్ఐ ని వనపర్తి డి సి ఆర్ పి కి బదిలీ చేయడం పట్ల నిజాయితీగా పనిచేస్తున్న పోలీస్ అధికారులు విశ్వాసం కోల్పోతూ విధి నిర్వహణలో అంతుచిక్కని ఆలోచనలో పడ్డట్లు తెలుస్తుంది. ఈ తతంగం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కడ కూడా బహిర్గతం కాకపోయినా కూడా ప్రజా ప్రతిభ దినపత్రికకు అందిన సమాచారం మేరకు వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బదిలీ పైన ప్రజల్లో ముఖ్యంగా దళిత సంఘాలలో ఆందోళన కలిగిస్తున్నట్టు తెలుస్తుంది. గతంలో ఎక్కడ పనిచేసిన కూడా ఎస్సై జగన్మోహన్ తన విధి నిర్వహణ కర్తవ్యాన్ని బాధ్యతను విస్మరించకుండా కఠోరంగా పనిచేయడం వల్లనే బదిలీ జరుగుతుందని దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో గద్వాల జోగులాంబ జిల్లాలోని ఉండవల్లిలో పనిచేసిన కూడా అక్కడ కూడా ఆయన అవినీతిపై ఉక్కుపాదం మోపి అక్కడ కూడా కొంతకాలం పని చేశారని తిరిగి చిన్నంబాయి మండలం వస్తే అక్కడ కూడా ఇసుక మాఫియాను అడ్డుకట్ట వేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రి ప్రమేయం లేకుండా ఒక పిఏ ఆయన బదిలీ విషయంలో పెత్తనం చెలాయించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. దీనిపైన అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలని వనపర్తి జిల్లాలోని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిజాయితీగల పోలీసు అధికారుల పైన అధికార కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యకాలంలో




బదిలీలు సస్పెండ్ బెదిరింపులు, రకరకాల వేధింపులకు గురి చేస్తుందని అందులో భాగంగానే పోలీస్ శాఖ పైన టార్గెట్ చేసుకొని చెప్పిన మాట వినకుంటే మీ ఉద్యోగం ఊడిపోతుందని భయపెట్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక మాఫియా విషయంలో ఇతర మట్టి మాఫియా, లిక్కర్ మాఫియా, హత్యలు అత్యాచారాలు, కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న కూడా పోలీస్ శాఖ పట్టించుకోకపోవడానికి కారణం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులను బెదిరిస్తూ పని చేయకుండా బానిసలుగా వాడుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే కొల్లాపూర్ నియోజక వర్గంలో చిన్నంబాయి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన బొడ్డు శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తిని 2023 మే నెల లో ఇంటిముందు నిద్రిస్తున్న సమయంలో ధారణంగా హత్య చేసిన విషయంలో ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదని ప్రశ్నలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత మాత్రాన హత్య చేసిన వ్యక్తులను అరెస్టు చేయకుండా చివరకు పోలీసులను కూడా భయపెట్టిస్తూ వృత్తి ధర్మాన్ని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ నేరస్తులను కప్పిపుచ్చుకుంటున్న అధికార పార్టీ పైన పోలీస్ శాఖలో ఇతర ప్రతిపక్ష పార్టీల్లో ప్రజాసంఘాల నాయకులలో పాలు అనుమానాలకు దారితీస్తుంది. వనపర్తి జిల్లాలో పోలీస్ శాఖ లో పనిచేస్తున్న సిబ్బంది పైన అధికార పార్టీ పెత్తనం మానుకోవాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం శాశ్వతం కాదు జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# వాకింగ్‌లో ఎన్ని రకాలు ఉంటాయో తెలుసా..?

## మీకు ఏ వాకింగ్ సెట్ అవుతుంది..



మనకు అందుబాటులో ఉన్న అత్యంత సురక్షితమైన, అసలు ఖర్చు లేని వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎవరైనా సరే వాకింగ్ చేయవచ్చు. రోజూ 30 నిమిషాల పాటు వాకింగ్ చేయడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. అయితే వాస్తవానికి వాకింగ్‌లోనూ చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకమైన వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని భిన్న అవయవాలకు భిన్నమైన ఫలితాలు కలుగుతాయి. అయితే ఎవరైనా సరే తమకు ఏ రకమైన వాకింగ్ సెట్ అవుతుందో దాన్ని చేయాల్సి ఉంటుంది. దీంతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు. ఇక వాకింగ్ లో ఎన్ని రకాలు ఉంటాయో, ఏ తరహా వాకింగ్‌తో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### బ్రిస్క్ వాకింగ్..

వేగవంతమైన నడకను బ్రిస్క్ వాకింగ్ అంటారు. ఈ వాకింగ్‌లో చేతులను గట్టిగా ఊపుతూ గంటకు కనీసం 3 నుంచి 4 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాల్సి ఉంటుంది. దీన్నే బ్రిస్క్ వాకింగ్‌గా చెబుతారు. ఈ తరహా వాకింగ్‌ను రోజూ 30 నిమిషాల పాటు చేస్తే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఈ వాకింగ్‌ను రోజూ చేయాల్సిన పనిలేదు. వారంలో కనీసం 5 సార్లు చేసినా చాలు, దీంతో ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కొలెస్ట్రాల్, అధిక బరువు ఎక్కువగా ఉన్నవారు, షుగర్ ఉన్నవారు ఈ వ్యాయామం చేస్తే మంచిది.

### పవర్ వాకింగ్.

ఇక బ్రిస్క్ వాకింగ్‌నే ఇంకాస్త వేగంగా చేయాల్సి ఉంటుంది. అంటే గంటకు 5 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాలన్నమాట. అలాగే చేతులను కూడా ఇంకాస్త వేగంగా ఊపాల్సి ఉంటుంది. దీన్నే పవర్ వాకింగ్ అంటారు. పవర్ వాకింగ్ వల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి పవర్ వాకింగ్ ఎంతగానో మేలు చేస్తుంది. త్వరగా బరువు తగ్గవచ్చు. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఈ వ్యాయామాన్ని కూడా వారంలో 5 రోజుల పాటు చేస్తే సరిపోతుంది. 2 రోజులు విశ్రాంతి తీసుకోవచ్చు.

### ట్రెయిల్ వాకింగ్..

ప్రకృతి కాసేపు వాకింగ్ చేస్తూ కాసేపు రెస్ట్ తీసుకోవడాన్ని ట్రెయిల్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఈ తరహా వాకింగ్‌ను రోజూ చేయవచ్చు. ఇక చిన్నపాటి పొడవైన స్టిక్స్ సహాయంతో నడవడాన్ని నోర్డిక్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరంలోని పైభాగానికి కూడా సపోర్ట్ లభిస్తుంది. కండరాలు దృఢంగా మారుతాయి. వయస్సు మీద పడినవారు, బ్యాలెన్స్ సరిగ్గా లేనివారు లేదా సర్జరీలు అయిన వారు స్టిక్స్ సహాయంతో ఈ వాకింగ్ చేయవచ్చు. దీంతో త్వరగా కోలుకుంటారు.

### బ్యాక్ వార్డ్స్ వాకింగ్..


సాధారణ వాకింగ్‌కు బదులుగా వెనక్కి కూడా నడవవచ్చు. దీన్నే బ్యాక్‌వార్డ్స్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీర భంగిమ సరిగ్గా ఉంటుంది. బ్యాలెన్స్ అదుపులోకి వస్తుంది. వెన్నెముక కండరాలు దృఢంగా మారి వెన్నుకు సపోర్ట్ లభిస్తుంది. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చెప్పుల్లేకుండా కూడా నడవవచ్చు. ఇలా ప్రకృతిలో పచ్చగడ్డి మీద నడవాల్సి ఉంటుంది. దీంతో అరికాళ్లలో ఉండే పలు నాడులకు భూమి ఆకర్షణ శక్తి లభిస్తుంది. దీంతో శరీరంలోని పలు నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో పలు రకాల వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఇలా పలు రకాల వాకింగ్‌లలో మీకు కావల్సిన వాకింగ్‌ను చేసి దాంతో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ముఖ్య కారణాలు ఇవే ఈ లోపం ఉంటే ఏం చేయాలి..?

మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది విటమిన్ బి12 లోపం బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. 2023లో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం యుక్త వయస్సులో ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్నట్లు తేలింది. విటమిన్ బి12 లోపిస్తే మన శరీరం మనకు పలు లక్షణాలు తెలియజేస్తుంది. తీవ్రమైన అలసట, నాడుల సమస్యలు, మెడ, భుజాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే విటమిన్ బి12 లోపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వీటిని వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే మనం ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

### శాకాహారుల్లో..

విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని ఇటీవలే కొందరు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. సుమారుగా 50 శాతం మంది శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చే చాన్స్ ఉంటుందని వారు అంటున్నారు. ఎందుకంటే విటమిన్ బి12 ముఖ్యంగా మనకు మటన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తుల ద్వారా లభిస్తుంది. అయితే ఈ ఆహారాలను కొందరు శాకాహారులు తీసుకోరు. ఫలితంగా విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. కనుక మాంసాహారుల కంటే శాకాహారుల్లోనే ఈ విటమిన్ లోపం ఏర్పడే అవకాశం ఎక్కువని సైంటిస్టులు చెబుతున్నారు.




### గ్యాస్ ట్రబుల్ ఉంటే..

ఇక గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారిలోనూ విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే మనం తినే ఆహారంలో ఉండే విటమిన్ బి12ను శరీరం సరిగ్గా శోషించుకోదు. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లోపించేందుకు గ్యాస్ ట్రబుల్ కూడా ఒక కారణమని చెప్పవచ్చు. గ్యాస్ ట్రబుల్ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నవారు కచ్చితంగా విటమిన్ బి12 లోపం ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తినాలి.

### వయస్సు మీద పడడం..

వయస్సు మీద పడడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వయస్సు మీద పడడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల విటమిన్ల లోపం ఏర్పడుతుంది. కనుక వయస్సు పైబడుతున్నవారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని రకల మందులను వాడే వారిలోనూ విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, గ్యాస్ ట్రబుల్ సమస్యలకు గాను మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుందని చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల కారణంగా కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. విటమిన్ బి12 లోపిస్తే తీవ్రమైన నీరసం ఉంటుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. చేతులు, కాళ్లలో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది లేదా ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు అనిపిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. ఏ పని మీద దృష్టి సారించలేరు. కామెర్లు, నాలుక వాపు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

### విటమిన్ బి12 ఉండే ఆహారాలు..

కనుక విటమిన్ బి12 లోపం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. వారు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వాటిని వాడుకోవాలి. అలాగే ఆహారంలో భాగంగా చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి వాటిని తీసుకుంటే విటమిన్ బి12 పొందవచ్చు. శాకాహారులు పాలు, చీజ్, పెరుగు వంటి వాటిని తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే తృణ ధాన్యాలు, పుట్టగొడుగుల్లోనూ విటమిన్ బి12 లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఈ లోపం నుంచి బయట పడవచ్చు.

# సబ్బుల ధరలకు రెక్కలు టీ పొడి కూడా

**8% వరకు పెంచిన ఎఫ్ఎంసీజీలు**

**పామాయిల్ ధరలు పెరగడం వల్లనే**




సబ్బుల ధరలకు రెక్కలొచ్చాయి. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసీజీ సంస్థలు అన్ని రకాల సబ్బుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పామాయిల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడం వల్లనే వీటి ధరలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, విప్రో సంస్థలు ప్రకటించాయి. సబ్బుల తయారీలో కీలక ముడి సరుకైన పామాయిల్ ధర అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమన్నది. దీంతో పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి సబ్బుల ధరలు పెంచకతప్పలేదని సంస్థలు పేర్కొన్నాయి. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో వీటి ధరలను ప్రస్తుత త్రైమాసికంలో పెంచాల్సి ఉంటుందని గత త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు సందర్భంగా ప్రకటించాయి కూడా. సబ్బుల తయారీలో కీలక ముడిసరుకైన పామాయిల్ ధరలు గడిచిన ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగాయని విప్రో కన్స్యూమర్ కేర్ సీఈవో నీరజ్ ఖత్రియా తెలిపారు. మిగతా సంస్థలు కూడా తమ సబ్బుల ధరలను 7-8 శాతం వరకు పెంచుతాయని అనుకుంటున్నట్లు చెప్పారు. గడిచిన మూడు నెలల్లోనే పామాయిల్ ధరలు 35 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతోపాటు దిగుమతి సుంకం పెరగడం ఇందుకు కారణం. ప్రస్తుతం పది కిలోల పామాయిల్ ధర రూ.1,370గా ఉన్నది.

### టీ పొడి ధరలు కూడా..

టీ పొడి ధరలు కూడా పెంచాయి సంస్థలు. అస్థిర వాతావరణ పరిస్థితుల కారణంగా టీ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్లనే ధరలు సవరించాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్ సంస్థలు ప్రకటించాయి. టీ పొడి ధరలను 25 శాతం నుంచి 30 శాతం వరకు సవరించినట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ ఇప్పటికే ప్రకటించింది కూడా.

# విమానాల్లో బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు

**20 శాతం వరకు ఎయిర్ ఇండియా ఆఫర్**

**రూ.1,199కే ఇండిగో ప్రారంభ టికెట్**




విమాన ప్రయాణికులను ఆకట్టుకోవడానికి పలు విమానయాన సంస్థలు ప్రత్యేకంగా 'బ్లాక్ ఫ్రైడే సేల్స్' ఆఫర్లను ప్రకటించాయి. దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోతోపాటు ఎయిర్ ఇండియా ఈ ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. దీంట్లో ఇండిగో ఒకవైపు ప్రారంభ విమాన టికెట్ ధరను రూ.1,199గా నిర్ణయించింది. అంతర్జాతీయ రూట్‌లో రూ.5,199కే అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జనవరి 1 నుంచి మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. అలాగే ఎయిర్ ఇండియా విమాన టికెట్ల బేస్‌రేట్‌పై 20 శాతం వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తుండగా..అంతర్జాతీయ రూట్లపై 12 శాతం తగ్గింపునిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూన్ 30, 2025 లోపు ప్రయాణించాల్సి ఉంటుంది. భారత్ నుంచి ఆస్ట్రేలియా లేదా ఉత్తర అమెరికాల మధ్య మాత్రం అక్టోబర్ 30, 2025 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, లిమిటెడ్ సీట్లు ఉండగా, తొలుత వచ్చిన వారికి మాత్రమే ఈ ఆఫర్ లభించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్లు డిసెంబర్ 2 వరకు అందుబాటులో ఉండనున్నాయి.

# రూపీ.. ఆల్‌టైమ్ లో

**ఒక్కరోజే 13 పైసలు పతనం**

**84.60 వద్దకు మారకపు విలువ క్షీణత**



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 13 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ కరెన్సీ 84.60 వద్దకు క్షీణించింది. దేశ జీడీపీ వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి పతనం కావడం.. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను అదేపనిగా ఉపసంహరించుకుంటుండటం ఓవరాల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దీనికితోడు దేశంలోని దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన డిమాండ్ కూడా రూపీని బలహీనపర్చిందని చెప్తున్నారు. నిజానికి ఇటీవలికాలంలో డాలర్ ముందు రూపీ వెలవెలబోతూనే ఉన్నది. ఒక్కరోజే 10 పైసలకుపైగా క్షీణించిన సందర్భాలు అనేకం ఉన్నాయంటే కరెన్సీ మార్కెట్‌లో రూపాయి ఎదుర్కొంటున్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చు. రూపాయి విలువ ఇలాగే పడిపోతే ఆ ప్రభావం.. ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు, జీడీపీలపై గట్టిగానే పడవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కోలుకున్న స్టాక్ మార్కెట్లు

భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కోలుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 759.05 పాయింట్లు లేదా 0.96 శాతం ఎగిసి 79,802.79 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 880.16 పాయింట్లు పెరగడం గమనార్హం. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 216.95 పాయింట్లు లేదా 0.91 శాతం ఎగబాకి 24వేల స్థాయికి ఎగువన 24,131.10 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. రంగాలవారీగా హెల్త్‌కేర్, టెలికమ్యూనికేషన్స్, ఎనర్జీ, టెక్నాలజీ షేర్లు రాణించాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 0.76 శాతం, మిడ్‌క్యాప్ 0.31 శాతం మేర పుంజుకున్నాయి. గురువారం సెన్సెక్స్ 1,190, నిఫ్టీ 361 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే.

# వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

**జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే**

**తయారీ, గనుల రంగాలు పేలవం**

**వినిమయ శక్తి బలహీనం**




దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.

### తయారీ, గనులు నిరాశాజనకం..

తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్లు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.

### బేస్ ఇయర్ మార్పు!

జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది. రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు. వీ అనంత నాగేశ్వరన్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు జూలై-సెప్టెంబర్‌లో జీడీపీ వృద్ధిరేటు ఊహించినదానికంటే బాగా తగ్గిపోయింది. కీలక రంగాల్లో నిస్తేజం కనిపించింది. తయారీ, గనుల రంగాల్లో ఉత్పాదకత రేటు మరీ దారుణంగా నమోదైంది.

**అదితి నాయర్, ఐసీఆర్ఏ ప్రధాన ఆర్థికవేత్త**

### మెప్పించని మౌలికం

బొగ్గు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తుల రంగాల్లో ఉమ్మడి వృద్ధిరేటు ఈ ఏడాది అక్టోబర్ నెలలో క్షీణించింది. 3.1 శాతంగానే ఉన్నట్టు తాజా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో ఈ 8 కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 12.7 శాతంగా నమోదు కావడం గమనార్హం. ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించినట్టు స్పష్టమైంది. కాగా, ఈ ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఈ రంగాల వృద్ధిరేటు 4.1 శాతం వద్దే ఆగిపోయింది. నిరుడు ఇదే వ్యవధిలో 8.8 శాతంగా ఉన్నది. దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండగా, వీటి పనితీరు ఐఐపీని గట్టిగానే ప్రభావితం చేస్తుంది.

# ఉబర్ క్యాబ్‌లలో ప్రయాణం మరింత చౌక మెంబర్‌షిప్‌తో ప్రయోజనాలెన్నో..!





ప్రముఖ క్యాబ్ సర్వీసు సంస్థ ఉబర్ కు దేశంలో మంచి ఆదరణ ఉంది. దీని ద్వారా పలు నగరాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. వివిధ పనులపై నగరానికి వచ్చే వారితో పాటు స్థానికులు కూడా ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. వేగంగా, సురక్షితం ప్రయాణం చేయాలనుకునే వారికి ఉబర్ క్యాబ్ ఎంతో బాగుంటుంది. ఉబర్ యాప్ లో మీరు ఉన్న ప్రదేశం, మీరు వెళ్లాల్సిన చోటును నమోదు చేస్తే చాలు. నిమిషాల్లో క్యాబ్ మీ ముందు ఉంటుంది. చార్జీల వివరాలు, డ్రైవర్ సమాచారం అంతా తెలుస్తుంది. బేరం ఆడాల్సిన పనిలేకుండా చాలా తొందరగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉబర్ తన ప్రయాణికులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించడానికి ఉబర్ వన్ అనే మెంబర్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టింది. ఉబర్ కంపెనీ తన మెంబర్ షిప్ ప్రోగ్రామ్ అయిన ఉబర్ వన్ ను దేశంలో ఇటీవల ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మిలియన్ల మంది రైడర్లకు పొదుపు ప్రయోజనాలు కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. మెంబర్ షిప్ లో భాగంగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. నెలకు రూ.149 లేదా ఏడాదికి రూ.1499 చెల్లించి వీటిని తీసుకోవచ్చు. ఉబర్ వన్ మెంబర్ షిప్ తీసుకున్నవారు ఆ సంస్థ క్రెడిట్స్ కు అనుమతి పొందుతారు. ఒక ట్రిప్పుకు గరిష్టంగా రూ.150 వరకూ అందుతుంది. దీనితో పాటు జొమాటో గోల్డ్ కు మూడు నెలల కాంప్లిమెంటరీ సభ్యత్వం లభిస్తుంది. తరచూ ప్రయాణాలు చేసే వారికి, ఫుడ్ డెలివరీ సేవలను ఎక్కువగా ఉపయోగించుకునే వారికి ఈ ఆఫర్ చాలా ఉపయోగంగా ఉంటుంది. ఉబర్ గో, ప్రీమియర్, ఎక్స్ ఎల్, రిజర్వ్, ఆటో, మోటో, ఇంటర్ సిటీ, రెంటల్, షటిల్ తదితర అన్ని రైడ్ ల ఎంపికలు మెంబర్ షిప్ ప్రోగ్రామ్ లో అందుబాటులో ఉంటాయి. ఉబర్ వన్ మెంబర్ షిప్ తో కస్టమర్లకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఫోర్, త్రీ, టూ వీలర్ రైడ్ లపై పదిశాతం వరకూ తగ్గింపు లభిస్తుంది. అలాగే మీకు ప్రాధాన్యం కలిగిన కస్టమర్ గుర్తింపు లభిస్తుంది. అత్యధిక రైటింగ్ ఉన్న డ్రైవర్లు అందుబాటులోకి వస్తారు. ఎలాంటి ఆందోళన లేకుండా సురక్షితంగా ప్రయాణం చేయడంతో పాటు ఖర్చులను పొదుపు చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇది మన దేశంలో కొత్తగా ప్రారంభించినప్పటికీ కెనడా, అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. దేశంలో రైడ్ హెయిలింగ్ సర్వీస్ కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో ఉన్న ఉబర్, ర్యాపిడో తదితర సంస్థల మధ్య పోటీ పెరుగుతోంది. దీంతో ఉబర్ తమ కస్టమర్లకు అనేక ప్రయోజనాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటోంది. సురక్షిత ప్రయాణం, భద్రత అందించేందుకు ఫీచర్లను తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా ఎస్ వోఎస్ ఇంటిగ్రేషన్, పిలియన్ రైడర్ల కోసం హెల్మెట్ సెల్ఫీ, మహిళా డ్రైవర్ల కోసం మహిళా రైడర్ ఫీచర్లు ప్రవేశపెట్టింది.

# కొన్ని గంటల్లో 73 వేల కోట్లు రాబట్టి రికార్డు సృష్టించిన గౌతమ్ ఆదానీ

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. ఒక వైపు, శుక్రవారం ఎలోన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎలిసన్, మైఖేల్ డెల్ సంపదలో క్షీణత కనిపించింది. మరోవైపు అమెరికాలో కొనసాగుతున్న అక్రమాస్తుల మధ్య గౌతమ్ అదానీ బిలియనీర్ల ప్రపంచంలో కలకలం సృష్టించాడు. శుక్రవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో పెరుగుదల కారణంగా, గౌతమ్ అదానీ సంపద రూ.73 వేల కోట్లు రాబట్టారు. ఆ తర్వాత అతను మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలోకి వచ్చాడు. గౌతమ్ అదానీ సంపదలో ఎంత పెరుగుదల కనిపించిందో చూద్దాం.

**గౌతమ్ అదానీ నికర విలువలో పెరుగుదల:** బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపద ప్రపంచంలోని 500 బిలియనీర్లలో అత్యధికంగా పెరిగింది. డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపదలో 8.64 బిలియన్ డాలర్లు పెరిగాయి. అంటే గౌతమ్ అదానీ నికర విలువ రూ.73 వేల కోట్లకు పైగా పెరిగింది. గత కొన్ని రోజులుగా అతని నికర విలువలో భారీ క్షీణత ఉంది. నవంబర్ 21 నుండి నవంబర్ 28 వరకు గౌతమ్ అదానీ నికర విలువలో %వి% 18.7 బిలియన్ల క్షీణత ఉంది. నవంబర్ 28న గౌతమ్ అదానీ నికర విలువ 66.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. అయితే, ప్రస్తుత సంవత్సరంలో అతని సంపద 8.83 బిలియన్ డాలర్లు క్షీణించింది. నవంబర్ 6న గౌతమ్ అదానీ నికర విలువ 97.2 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 21.7 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది. జూన్ 3న గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 122 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 46.5 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది.

### సంపద ఎందుకు పెరిగింది?



అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన 11 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లు శుక్రవారం వృద్ధిని నమోదు చేశాయి. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ వాటా 21.72 శాతం అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 15.56 శాతం, అంబుజా సిమెంట్స్ 3.73 శాతం, అదానీ పోర్ట్స్ 1.94 అదానీ, ఏసీసీ 1.59 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.03 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం. 0.05 శాతం పెరిగింది. అయితే, అదానీ పవర్ షేర్లు 1.01 శాతం క్షీణించగా, సంఘీ ఇండస్ట్రీస్ షేర్లు 0.45 శాతం క్షీణించాయి. ఇక బిఎస్ఇ సెన్సెక్స్ 759.05 పాయింట్ల లాభంతో 79,802.79 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 216.95 పాయింట్ల లాభంతో 24,131 వద్ద ముగిసింది.

# తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు..!



24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం. బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత నాలుదైదు రోజులుగా తగ్గుముఖం పడుతున్న పసిడి ధరలు.. మళ్లీ ఎగబాకుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో పెరుగుతున్నాయి. ధరలు ఎంత పెరిగినా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతుంటాయి. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యక్రమాలలో కొనుగోలుదారులతో షాపులు బిజీగా ఉంటాయి. తాజాగా నవంబర్ 30న దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. దేశీయంగా పరిశీలిస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,120 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. ఇక బంగారం బాటలో వెండి పయనిస్తోంది. వెండి ధర కూడా పెరిగింది. ప్రస్తుతం కిలో సిల్వర్ రేటు రూ.91,600 ఉంది.

### 24 క్యారెట్ల బంగారం


24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

### 22 క్యారెట్ల బంగారం

ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహం. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. అలాగే ఆభరణాలకు అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

# మిత్ర సమ్మేళనం

ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. "అమ్మాయిలూ! మీరెవరో, ఎక్కడినుంచి వచ్చారో వివరంగా చెప్పండి. మీ స్వస్థానానికి మిమ్మల్ని చేర్చే పూచీ నాది" అన్నాడు చక్రధర నాయకుడు."మహారాజా! మాది పాటలీపుత్రం. మేము రతినూపుర అనే వేశ్యపుత్రికలం. నా పేరు చిత్రసేన, దీనిపేరు రతిమంజరి. నా భర్త దత్తుడనే విద్వాంసుడు. దీని భర్త గోణికాపుత్రుడు. మేము తల్లి సంపదలను, గుణాన్నీ వదిలేశాం. మగనాలులుగా మారిపోయాం. గోణికాపుత్రుని వెంట దత్తుణ్ని కలుసుకోవడానికి ధారానగరం వెళ్తుండగా.. ఒక మతంగ యోగిని మా వెంట పడింది. 'మేం వేశ్యాధర్మాలను విడిచిపెట్టాం' అని ఎంత చెప్పినా వినలేదు. చివరికి ధారానగరం నుంచి ఒక బండిలో మమ్మల్ని బలవంతంగా తీసుకుపోయి, విపులుడనే మహారాజు చెంతకు చేరింది. వెలయాలికి నీతి ఎక్కడిదని ఆ మహారాజు మమ్మల్ని ఈసడించాడు. అయినా మేము మా వ్రతాన్ని విడిచిపెట్టలేదు. ఇంతలో అతగాడు మిమ్మల్ని ఎందుకో పిలిపించాడు. మీవెంట పంపాడు. ఇదీ జరిగింది" అని చిత్రసేన చెప్పడం పూర్తి చేసింది. మాటతో నాకు మేను ఉప్పొంగింది.



## నేను చక్రధర నాయకుడితో..

"రాజా! ఈ గణికల భర్తలు నాకు ప్రాణస్నేహితులు. ప్రస్తుతానికి వారు ధారానగరంలో ఉన్నారు. వీళ్లను తమ భర్తలతో కలిపే బాధ్యత నాకు అప్పగించండి. నేను తీసుకువెళ్తాను" అని కోరాను. "అంతకంటే కావాల్సింది ఏముంది? మీకు కావాల్సినన్ని రోజులు ఇక్కడ విశ్రాంతి తీసుకుని బయల్దేరవచ్చు" అని సెలవిచ్చాడు చక్రధరుడు. నేను ఒకనాడు చక్రధరుని ఇల్లాలు మిత్రవిందతో.. ఆమెను పరమ పతివ్రత, దత్తభాగవతంలో గొప్ప వైరాగ్యభోధ చేసిన మహాతల్లి అయిన మదాలసతో పోల్చాను. మదాలస చరితాన్ని ఆమె మనసుకు ఆనందం కలిగేలా చెప్పాను. దాంతో పరోక్షంగా త్వరలో నీకు పుత్రసంతానం కలగాలి! అని కథాశ్రవణ ఫలరూపంగా ఆశీర్వదించినట్లయింది.వారు ఆ కథ విని ఆనందిస్తున్న సమయంలో.. ముసలావిడతో నా మనోభీష్టాన్ని తెలియచేశాను. దానికి చక్రధర నాయకుడు, మిత్రవింద సైతం ఆమోదించారు. సుముహూర్తం చూసి, వారి కుమార్తె అయిన జాంబవతిని నాకిచ్చి పెళ్లి చేశారు. కొంతకాలం ఆమెతో సుఖించిన తరువాత, నాకు మిమ్మల్ని కలుసుకోవాలనే సంగతి జ్ఞాపకం వచ్చింది. చిత్రసేనను, రతిమంజరిని వెంటబెట్టుకుని ఇలా వచ్చేశాను. మీరున్న చోటు తేలికగానే తెలుసుకోగలిగాను. ఇదీ జరిగింది...అని ఘోటకముఖుడు తన కథను పూర్తి చేశాడు."మిత్రమా! నీకొక సంగతి చెప్పనా?" అని అడిగాడు గోణికాపుత్రుడు. "ఏమిటీ!?" అని ఘోటకముఖుడు ఆశ్చర్యంగా చూస్తుండగానే.. "ఇంతకాలం నుంచి ఏ మహాసాధ్విని రక్షించడానికి నువ్వు ప్రయత్నించావో ఆ లీలావతి.. ఇప్పుడిక్కడే ఉంది" అని పూర్తి చేశాడు. "మిత్రమా! ఇంకో ఆశ్చర్యం కలిగించే సంగతి చెప్పనా?" అన్నాడు సువర్ణనాభుడు. మధ్యలోనే గోణికాపుత్రుడు అందుకుని.. "నువ్వు ఇంతకాలం ఏ పెద్దమనిషికి సహకరించి, ఈ లీలావతిని ఆయనతో కలపాలని ప్రయత్నించావో.. ఆ పెద్దాయన మరెవరో కాదు.. సాక్షాత్తూ భోజ మహారాజు" అని చెప్పాడు. ఘోటకముఖుడికి మరింత ఆనందం కలిగింది.చారాయణుడు కొనసాగిస్తూ.. "నన్ను గాడిదగా చేసిన భైరవుడే భోజ మహారాజును, ఆయన భార్య లీలావతిని కూడా జంతువులుగా మార్చాడు. భోజులవారు వాడి బారినుంచి కాళిదాసు చాతుర్యంతో తప్పించుకున్నారు. మహారాణి లీలావతి కూడా ఇదిగో.. ఈ సువర్ణపదిక వల్ల తన పూర్వరూపానికి రాగలిగారు" అని చెప్పాడు.మిత్రుల మధ్య ఆ మాటలు జరుగుతుండగా, మేలిముసుగు మాటున లీలావతి వారి వద్దకు వచ్చింది. ఘోటకముఖునికి నమస్కరించింది.అతడు సంతోషించాడు. "ఇంతకూ మన దత్తకుడేమయ్యాడు?" అనిప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు సువర్ణనాభుడు సమాధానమిచ్చాడు. "ఒక యక్షుని శాపం వల్ల మన దత్తకుడు స్త్రీగా మారాడు. ఏడాది తరువాత తన పూర్వరూపానికి వచ్చాడు. కానీ, శాపావశాన్ని చెబుతూ యక్షుడు పెట్టిన నియమాన్ని మరిచిపోయి, మళ్లీ స్త్రీరూపానికి మారిపోయాడు. నిజానికి వాడెక్కడున్నాడో తెలియదు. కానీ, యువరాజు చిత్రసేనుల వారి ప్రియురాలిగా ఉన్నది వాడేనని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు!". "ఏమిటీ గందరగోళమంతా.. వాడే అని మనకు తెలిసి ఉంటే మనమే వెళ్లి, గతాన్ని గుర్తుచేద్దాం. ఆ యక్షుడు ఎక్కడున్నాడో తెలుసుకుని, మన్నించమని కోరుదాం" అన్నాడు ఘోటకముఖుడు సాలోచనగా. "ఆ అవకాశమే లేదు. భైరవుడు ఆ యక్షుణ్ని కూడా ఏదో జంతువుగా మార్చాడు. ముందు వాడి భరతం పడితే తప్ప, మనం దత్తకుణ్ని రక్షించుకోలేం" అని చెప్పాడు సువర్ణనాభుడు."మరో రెండురోజుల్లో ఆ భైరవుడి జంతుప్రదర్శన జరగబోతున్నది. అప్పుడు నా సిద్ధులతో వాణ్ని భయపెడతాను. లొంగివచ్చేలా చేస్తాను. వాడు జంతువులుగా మార్చిన వారందరినీ విడిపిస్తాను" అని కుచుమారుడు ప్రతిజ్ఞ చేశాడు. ప్రదర్శన రోజు రానేవచ్చింది. పురమందిరంలో అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు వచ్చారు. స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా ఆసనాలు సమకూర్చారు. లీలావతి, రుక్మిణి మొదలుగా గల స్త్రీలందరూ ఒకపక్క కూర్చున్నారు. చారుమతి వేషంలో ఉన్న దత్తకుడు కూడా.. ప్రదర్శన చూసివద్దామని యువరాజు చిత్రసేనుణ్ని తెగ బతిమాలాడు. దాంతో చిత్రసేనుడు ఒక ఆలోచన చేశాడు. చారుమతికి పురుష వేషం వేయించాడు. వారిద్దరూ ఎవరికంటా పడకుండా ఒకమూలగా కూర్చున్నారు. కుచుమారుడు మొదలైన ఆరుగురు మిత్రులూ ఒక దగ్గర కూర్చున్నారు. కాళిదాసుతోసహా భోజరాజు సమయానికి విచ్చేశాడు. ఘోటకముఖుడు ఆయనను సందర్శించాడు. భోజరాజు తనకు ఎంతో సాయం చేసిన ఘోటకముఖుణ్ని ఆలింగనం చేసుకుని, సన్మానించాడు. "ఆహా! నా లీలావతి కూడా లభిస్తే నా జీవితంలో ఇదే సుదినం అవుతుంది" అన్నాడు ఆనందబాష్పాలు రాల్చుతూ. "మహారాణిగారు కూడా ఇక్కడే ఉన్నారు ప్రభూ!" అని ఘోటకముఖుడు విన్నవించాడు. "ఈ ప్రదర్శన పూర్తయిన తరువాత ఆమెను కలుసుకోవచ్చు" అని చెప్పాడు. భైరవుడి జంతు ప్రదర్శన మొదలైంది.క్రూర జంతువులు, అడవి జంతువులు, పెంపుడు జంతువులు అనేకం బోనులలో వేదిక మీదికి తీసుకువస్తున్నారు. ఒక్కొక్క జంతువు చేత ఒక్కొక్క విన్యాసం చేయించసాగాడు భైరవుడు.కొద్దిసేపటి తరువాత కుచుమారుడు పైకిలేచాడు. వేదికను సమీపించాడు. తన మెడలోని అస్థిమాలను చేత పట్టుకుని, మృగాలనే చూస్తూ హుంకారహేల చేశాడు. అంతే.. వెనువెంటనే మృగాలన్నీ వచ్చి కుచుమారుని పాదాలవద్ద వినయం చూపుతూ నిలిచిపోయాయి. భైరవుడు తన చేతనున్న బెత్తాన్ని చూపిస్తూ వెనక్కు రమ్మని ఒక ఎలుగుబంటిని పిలిచినా, వెనక్కి పోలేదు. బెత్తంతో కొట్టబోయేసరికి బొబ్బపెడుతూ భైరవుణ్ని రక్కింది. మరో పులిని బెదిరించేసరికి, కరవబోయింది. భైరవుడు ఎంతగా ప్రయత్నించినా ఏ మృగమూ వెనుతిరిగి రాలేదు. అప్పుడు వాడు చెయ్యెత్తి కుచుమారుడి వైపు చూపిస్తూ.."వీడెవడో ప్రయోగం చేశాడు మహారాజా! ఇలా అయితే నా ప్రదర్శన జరిగేట్లు లేదు. వీణ్ని ప్రయోగం ఉపసంహరించమని ఆజ్ఞాపించండి" అని భోజరాజును ప్రార్థించాడు. వెనువెంటనే చారాయణుడు పైకి లేచాడు. "ఓరీ! నన్నెప్పుడైనా చూశావా? నా ముఖం చూసి చెప్పు" అని గద్దించాడు. భైరవుడు గుటకలు మింగాడు. "గురువును చంపిన మహాపాతకుడా! నీ పాపం నేటికి పండింది" అన్నాడు చారాయణుడు. "ఆడవారిని చెరపట్టిన నీకు ఏ శిక్ష విధించినా తక్కువే!" అని ఘోటకముఖుడు గద్దించాడు. ఇంతలో వేదికమీద నుంచి భైరవుడు పారిపోతుండగా కోతులు ఆటంక పరిచాయి. కుక్కలు తరిమాయి. గుర్రాలు తన్నాయి. వాడు వేదికపైనే అటూఇటూ పరుగెడుతుండగా.. ప్రేక్షకులు గొల్లున నవ్వసాగారు.కుచుమారుడు మరోసారి హుంకారం చేశాడు. ఒక ఎలుగుబంటి వెళ్లి, భైరవుణ్ని చాచి లెంపకాయ కొట్టింది. వాణ్ని లాక్కువచ్చి, కుచుమారుని పాదాలమీద పడేసింది. కుచుమారుడు అప్పుడు భైరవుడి తలను పాదాలతో తన్నుతూ.. "గురుద్రోహీ! పరమ తపోనిధి అయిన ఆ సిద్ధుని పరిమార్చి ఏం గొప్ప సంపదలు మూట కట్టుకున్నావు? యముడు నీ నిమిత్తమై కొత్త నరకాన్ని కట్టిస్తున్నాడు. పదపద. నీవింక ఈ భూమిలో ఉండదగినవాడవు కావు" అని పలికాడు.భైరవుని కాళ్లకు, చేతులకు సంకెళ్లు తగిలించారు.

ఆరుగురు మిత్రులూ కలిసి, జంతువులన్నిటినీ పరీక్షించ సాగారు. వాటి మెడల్లోని తాయెత్తులను లాగివేయసాగారు. ప్రతిఒక్క జంతువు నుంచీ ఒక్కొక్కరు చొప్పున మనుషులే వస్తున్నారు. వారిలో యక్షుడు కూడా ఉన్నాడు.సువర్ణనాభుడు తన తోడల్లుడైన యక్షుని వద్దకు వెళ్లి.. "మహాభాగా! రండి. మేమంతా మీకోసమే చూస్తున్నాం!" అంటూ తనతో తీసుకువెళ్లాడు. భోజమహారాజుకు ఆ యక్షుణ్ని చూపించాడు. "మహాత్మా! నువ్వు మానవాతీతుడివి. అయినా మాతోపాటు కలిసిమెలిసి తిరుగుతూ మహోపకారాలు చేశావు. నీ దయ లేకపోతే ఆ భైరవుని వల్ల చారాయణుడు ఈపాటికి పిండివంటగా మారి ఉండేవాడు. నా భార్యను రక్షించడం కోసం కూడా మీరెంతో శ్రమ తీసుకున్నారని తెలిసింది. మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు" అని యథోచితంగా స్తోత్రం చేసి, నమస్కరించాడు.తన చరిత్రను కావ్యరూపంగా రచించిన కాళిదాసుకు, యక్షుడు పాదాభివందనం చేశాడు.చిత్రసేనుడి పక్కన కూర్చున్న దత్తుణ్ని మొదటిగా గోణికాపుత్రుడు గుర్తించాడు. "అడుగో దత్తుడు.." అని కేకపెట్టాడు.అందరూ వచ్చిచూశారు. పెదవి విరిచారు. "ఇతను దత్తుణ్ని పోలి ఉన్నాడు కానీ, దత్తుడు కాదు. మనల్ని గుర్తుపట్టనే లేదు!" అన్నారు. ఆ సందడిలో రుక్మిణి వచ్చింది. "నాకు గర్భాన్ని కలిగించిన వ్యక్తి.. అచ్చంగా ఈ పోలికలోనే ఉన్నాడు. కానీ, ఇతను మాత్రం అతను కాదు" అన్నది.అయితేమరి చిత్రసేనుడితో ఉన్నది ఎవరు? అని సమస్య వచ్చింది.అప్పుడు.. "అల్లుడే కోడలైంది కదా!" అని భోజరాజు సంస్కృత ఛందస్సులో ఒక సమస్యను కాళిదాసు ముందు పెట్టాడు.దానికి కాళిదాసు శ్లోకంలోనే చెప్పిన సమాధానానికి సారాంశం ఇది..

మన్మథుని పోలి ఉన్న దత్తకుడు భోజరాజ పుత్రికకు గర్భం కలగచేసి.. యక్షుని శాపం వల్ల అమ్మాయిగా మారాడు. చిత్రసేనుడికి భార్యగా ఉన్నాడు. అందువల్ల ఓ రాజా! నీకు అల్లుడే కోడలయ్యాడు.కాళిదాసు చేసిన ఆ పూరణ వింటూనే సభాసదులందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.సువర్ణనాభుడు మొదలైన ఆరుగురు మిత్రులూ యక్షుణ్ని ఆశ్రయించారు. "ఇతను మా మిత్రుడు. దయచేసి కాపాడండి" అని కోరారు.అప్పుడు యక్షుడిలా పలికాడు. "ఓ కాంతా! అజ్ఞానం కొద్దీ పూర్వం నా రహస్యాన్ని వెల్లడి చేసినందువల్ల నువ్విలా ఉన్నావు. ఇప్పుడు కాళిదాసుగారి అనుగ్రహంతో పురుషునిగా.. దత్తకుడిగా మళ్లీ మారు!".ఈ మాటలు పలకగానే దత్తకుడికి పూర్వరూపం వచ్చింది.భైరవుడికి ఉరిశిక్ష పడింది.చివరికి ఏడుగురు మిత్రులలో..ఇద్దరు రాజులయ్యారు.వారే గోనర్దీయుడు, కుచుమారుడు.మరో ఇద్దరు రాజులకు అల్లుళ్లయ్యారు.వాళ్లే ఘోటకముఖుడు, దత్తకుడు.భోజరాజుకు అల్లుడిగా మారడంతో దత్తకుడు అందరికంటే ఎక్కువ పరపతి కలిగినవాడయ్యాడు.అతనికి వేశ్యాపుత్రిక అయిన చిత్రసేన రెండో భార్య అయింది. అలాగే ఘోటకముఖుడు వరాహపురాన్ని ఏలే చక్రధర నాయకుడికి అల్లుడైన సంగతి విదితమే.ఐదోవాడైన గోణికాపుత్రుడు ఎప్పుడూ భోజరాజ కుమారుడైన చిత్రసేనుడి చెలిమిని విడిచిపెట్టలేదు. ఆరోవాడైన సువర్ణనాభుడు యక్షకన్యను పెళ్లాడాడు.ఏడోవాడైన చారాయణుడు వేదపండితుని కుమార్తెను పెళ్లాడి సుఖించాడు.ఈ ఏడుగురు మిత్రులూ తదనంతర కాలంలో కామశాస్త్ర ప్రవక్తలలో అగ్రగణ్యులుగా కీర్తి గడించారు.

# ఇన్సులిన్ సూది..



గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్లు పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు. అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు

# స్మార్ట్ వర్కర్‌గా మారిపోండి!



ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌గా మారిపోవాలనుకుంటే ఇదిగోండి కొన్ని టిప్స్.

పనుల జాబితా: రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్ డిస్కషన్స్ ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే, ఆ సమయానికి మిమ్మల్ని మీరు చక్కగా ప్రెజెంట్ చేసుకోగలుగుతారు. ఏ గ్యాప్ దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు. ఏ సమయంలో పనిచేసుకోవచ్చు అన్నదీతెలుస్తుంది

**.ప్రాధాన్యతా క్రమంలో..**: పనిచేసేప్పుడు కూడా ఏ పని ఎక్కువ ప్రయారిటీ అన్నది చూసుకోవాలి. అంటే 20 శాతం టాస్క్‌లు 80 శాతం పనిని పూర్తిచేస్తాయి. ముందుగా ప్రాధాన్యం ఉన్న అలాంటి వాటిని గుర్తించి, పూర్తి చేసుకుంటే మిగతావి చేయడం సులభం అవుతుంది.

**నో చెప్పండి**: చెప్పిన ప్రతి పనికీ తలూపడం కాకుండా, ముందుగా మీ దగ్గర ఉన్న పనులకు పట్టే సమయాన్నీ వాటి ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోండి. అవీ ఇవీ చేయడం కష్టం అనిపిస్తే తప్పకుండా నో చెప్పండి. లేకపోతే లేనిపోని గందరగోళానికి గురై సకాలంలో ఏ పనీ పూర్తిచేయలేరు.ఇంటర్‌వెల్ ఉండాలి: సుదీర్ఘ సమయం పనిచేస్తూ ఉండటం అంటే హార్డ్ వర్క్ చేయడమే. కానీ, క్రమం తప్పకుండా బ్రేక్‌లు తీసుకుంటూ పనులు పూర్తి చేస్తే అది ఒత్తిడిగా అనిపించదు. అధ్యయనాలు చెబుతున్న విషయం ఏమిటంటే ఇలాంటప్పుడు పనులు త్వరగా పూర్తవుతాయట కూడా.

**సత్వర స్పందన**: ఏదైనా ఇష్యూ మీ దగ్గరకి వచ్చినప్పుడు, ఒక మెయిల్‌కు రెస్పాండ్ అవ్వాల్సి వచ్చినప్పుడు వెనువెంటనే దానికి రిట్కప్లై ఇవ్వండి. అవసరమైన వారి దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లండి. దీని తర్వాతే ఆ టాస్క్‌కు సంబంధించిన పని మొదలుపెట్టండి. వెంటనే స్పందిచడం అన్నది స్మార్ట్ వర్కర్ లక్షణాల్లో ప్రధానమైనది.

## వెనుక నుంచి గ్యాస్ ఎక్కువగా వస్తుందా

# అయితే ఈ చిట్కాలను పాటించండి

వెనుక నుంచి గ్యాస్ రిలీజ్ చేయడం అన్నది సహజంగానే అందరికీ జరుగుతూ ఉంటుంది. అయితే కొన్ని సార్లు పలు కారణాల వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది. అపాన వాయువు మరీ అతిగా రిలీజ్ అవుతుంది. దీంతో నలుగురిలో ఉన్నప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారు. అయితే గ్యాస్ సమస్య ఇలా తీవ్రంగా వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. వేళ తప్పించి భోజనం చేయడం, అతిగా ఆహారం తినడం, అజీర్తి, కడుపు ఉబ్బరం, శీతల పానీయాలను లేదా చల్లని పానీయాలను అధికంగా తాగడం, టీ, కాఫీలను అధికంగా తాగడం, పప్పు దినుసులను, నట్స్, డ్రై ఫ్రూట్స్‌ను అతిగా తీసుకోవడం, ఆందోళన, ఒత్తిడి.. వంటి కారణాల వల్ల గ్యాస్ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం..

సాధారణంగా అందరి ఇళ్లలోనూ అల్లం ఉంటుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. భోజనం చేసే ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. లేదా అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. తిన్న ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, మలబద్ధకం, కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి సమస్యలు ఉండవు. గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడుతున్నవారికి పెప్పర్‌మింట్ టీ కూడా అద్భుతమైన ఆప్షన్ అని చెప్పవచ్చు. పెప్పర్‌మింట్ టీని పుదీనా ఆకులతో తయారు చేస్తారు. అందువల్ల ఈ హెర్బల్ టీని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుదీనాలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెప్పర్‌మింట్ టీని తాగితే జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో ట్రాప్ అయి ఉన్న గ్యాస్ కూడా బయటకు వస్తుంది.



గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

### సోంపు గింజలు..

కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. సోంపు గింజలను నేరుగా తినవచ్చు లేదా వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇక రాత్రిపూట సోంపు గింజలను నీటిలో వేసి నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా ఏ చిట్కా పాటించినా కూడా సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. సోంపు గింజలను భోజనం చేసిన అనంతరం నమిలితే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ ఉత్పత్తి అవదు. జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం కూడా పోతుంది.

### యాపిల్ సైడర్ వెనిగర్..

యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకోవడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా దీని వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి భోజనం చేసే ముందు సేవించాలి. ఇలా తీసుకుంటుంటే గ్యాస్ ట్రబుల్ తగ్గిపోతుంది. ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన '%జు=వా%' సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లైలు కూడా ఇచ్చేస్తుంటాయి. మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# రిలయన్స్ ఎయిర్‌టెల్ దన్నుతో లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం పాజిటివ్ నోట్‌తో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 703.38 పాయింట్లు లాభంతో 79,747.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,923.90 పాయింట్ల నుంచి 79,026.18 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 216.95 పాయింట్లు పుంజుకుని 24,131.10 పాయింట్ల వద్ద ముగింది. ఎన్ఎస్ఈ-50లో 43 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, సిప్లా, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ స్టాక్స్ 4.40 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరాం ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెచ్డీఎఫ్సీ లైఫ్, నెస్లే ఇండియా 1.35 శాతం వరకూ నష్టపోయాయి. ఇదిలా ఉంటే రిలయన్స్ షేర్ 1.63 శాతం లాభంతో ముగిసింది.నిఫ్టీ మిడ్ క్యాప్ 0.16 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.75 శాతం వృద్ధి చెందాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ మినహా అన్ని ఇండెక్సులు లాభ పడ్డాయి. నిఫ్టీ ఫార్మా 2.35 శాతం, నిఫ్టీ హెల్త్ కేర్ 2.04శాతం లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఆల్ట్రా టెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభ పడితే, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ నష్టాలతో స్థిర పడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర 72.67 డాలర్లు, ఔన్స్ బంగారం 2662 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**ఒక్కరోజే 1190 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్**

**24 వేల కిందకు నిఫ్టీ**



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా నష్టపోయాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురికావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలే ప్రధాన కారణం. అక్టోబర్ నెలకుగాను అమెరికాలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.3 శాతానికి పెరగడం.. రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాలకు గండికొట్టింది. ఇక భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఈ క్రమంలోనే మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేశారు. పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. ఫలితంగా ఐటీ, వాహన, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు పతనమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,300 పాయింట్లకుపైగా దిగజారి 79 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190.34 పాయింట్లు లేదా 1.48 శాతం నష్టపోయి 79,043.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 360.75 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 23,914.15 వద్ద స్థిరపడింది.

### లక్షన్నర కోట్ల సంపద ఆవిరి

గత రెండు రోజులుగా భారీ లాభాలతో కళకళలాడిన మదుపరులకు గట్టి షాక్‌తగిలింది. గురువారం ఒకేరోజు మదుపరులు రూ.1.50 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోవడంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటల్ విలువ రూ.1,50,265.63 కోట్లు కరిగిపోయి రూ.4,42,98,083.42 కోట్లు(5.24 ట్రిలియన్ డాలర్లు)కి జారుకున్నది. అమెరికా మార్కెట్లలో భారీగా అమ్మకాలు జరగడంతో ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు లేకపోవడం, అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటం మదుపరుల్లో ఆందోళన పెంచిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఐటీ రంగ సూచీ అత్యధికంగా 2.35 శాతం నష్టపోయింది.

# 200 కోట్లతో బన్యన్ నేషన్ విస్తరణ




ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తున్న అంకుర సంస్థ 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం సంస్థ ప్రతినిధులు సచివాలయంలో మంత్రిని కలుసుకొని భవిష్యత్తు పెట్టుబడి ప్రణాళికను వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 15 వేల టన్నుల వార్షిక సామర్థ్యంతో 'బన్యన్ నేషన్' రీసైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తున్నది. ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని 45 వేల టన్నులకు విస్తరించడానికి నూతన ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిందన్నారు. ఈ విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి వెల్లడించారు. రీసైక్లింగ్ చేసిన ప్లాస్టిక్‌ను ఈ సంస్థ యూనీలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు విక్రయిస్తుందని మంత్రి తెలిపారు. రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ కలిగిన బన్యన్ నేషన్ లాభాల్లో నడుస్తున్నదని, కొత్త ప్లాంట్ ఏర్పాటు కోసం వారు మరికొంత భూమిని అడుగుతున్నారని, దీనిపై టీజీఐఐసీ నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వివరించారు.

# ఆడీ క్యూ7 ఎస్‌యూవీ

**ప్రారంభ ధర రూ.88.66 లక్షలు**



జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడీ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి తన ఫ్లాగ్‌షిప్ ఎస్‌యూవీ క్యూ7 సరికొత్త వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.88.66 లక్షలు మొదలుకొని రూ.97.81 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 3.0 లీటర్ల వీ6 టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌లో 8-స్పీడ్ గేర్‌బాక్స్, కేవలం 5.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా ఆడీ ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ..వచ్చే ఏడాది లగ్జరీ కార్ల ఇండస్ట్రీ 8-10 శాతం వృద్ధిని నమోదు చేసుకోనుండగా, సంస్థ కూడా ఇంతే స్థాయిలో వృద్ధిని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి-సెప్టెంబర్ మధ్యకాలంలో ఇండస్ట్రీ 5 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, ఈ ఏడాది 50 వేల యూనిట్లకు చేరుకుంటున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# ఎల్ఐసీ చేతికి మణిపాల్‌సిగ్నా!




దేశీయ అతిపెద్ద బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అంశంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతందాకా వాటాను కొనేందుకు గట్టిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలోకి వెళ్లామని ఎల్ఐసీ ఎప్పట్నుంచో యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా ఓ సంస్థను పెట్టి దానిద్వారా ఈ సెగ్మెంట్‌లో ముందుకెళ్లడం కంటే ఇప్పటికే ఉన్న సంస్థలో వాటాను సొంతం చేసుకొని వెళ్లడమే లాభదాయకం అని ఎల్ఐసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. దేశీయ అతిపెద్ద బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అంశంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతందాకా వాటాను కొనేందుకు గట్టిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలోకి వెళ్లామని ఎల్ఐసీ ఎప్పట్నుంచో యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా ఓ సంస్థను పెట్టి దానిద్వారా ఈ సెగ్మెంట్‌లో ముందుకెళ్లడం కంటే ఇప్పటికే ఉన్న సంస్థలో వాటాను సొంతం చేసుకొని వెళ్లడమే లాభదాయకం అని ఎల్ఐసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే మణిపాల్‌సిగ్నాలో వాటాల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నట్టు చెప్తున్నారు. ఈ నెల 8న ఎల్ఐసీ త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రకటన సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతీ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి ఆఖర్లోగా ఇప్పటికే ఆరోగ్య బీమా సేవల్ని అందిస్తున్న కంపెనీలో వాటాను కొంటామని, తద్వారా ఈ విభాగంలోకి వస్తామని ఆయన చెప్పారు. అయితే ఏ సంస్థలో వాటాను కొంటామన్న వివరాల్ని మాత్రం తెలియపర్చలేదు.

### ఇండో-అమెరికన్ జాయింట్ వెంచర్

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది ఓ ఇండో-అమెరికన్ జాయింట్ వెంచర్. బెంగళూరు ఆధారిత మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ కలిసి ఏర్పాటు చేశాయి. ఇందులో మణిపాల్ గ్రూప్‌నకు 51 శాతం వాటా ఉన్నది. మిగతా 49 శాతం వాటా సిగ్నాది. అయితే ఈ డీల్ కుదిరితే ఎల్ఐసీకి దామాషా ప్రకారం అటు మణిపాల్ గ్రూప్, ఇటు సిగ్నా రెండూ కలిసి తమ వాటాల నుంచి 50 శాతం వాటాను అమ్మవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. మణిపాల్‌సిగ్నా స్టాక్ మార్కెట్లలో నమోదు కాలేదు. ఇది కూడా ఇందులోనే ఎల్ఐసీ వాటా కొనేందుకు దోహదం చేస్తున్నది. స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్‌లు స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయి. దీంతో వాటి మార్కెట్ విలువ వరుసగా రూ.13,740 కోట్లు, రూ.26,843 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోల్చితే మణిపాల్‌సిగ్నానే ఎల్ఐసీకి చౌకగా లభిస్తున్నది.

### డీల్ విలువ రూ.2వేల కోట్లు?

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఎల్ఐసీ చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ వార్తల్నిబట్టి తెలుస్తున్నది. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) మణిపాల్‌సిగ్నా ప్రీమియం వసూళ్లు స్థూలంగా రూ.1,691 కోట్లుగా ఉన్నాయి. అలాగే కంపెనీ విలువను రూ.3,500-4,000 కోట్లుగా అంచనా వేస్తున్నారు. దీంతో డీల్ కుదిరితే 50 శాతం వాటాకు ఎల్ఐసీ రూ.1,750-2,000 కోట్లు చెల్లించాల్సి రావచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్‌కు నానాటికీ పెరుగుతున్న ఆదరణ దృష్ట్యానే ఎల్ఐసీ ఈ వ్యాపారంలోకి రావాలని నిర్ణయించుకున్నది. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్ల జనరల్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 37 శాతం వాటా హెల్త్ ఇన్సూరెన్స్‌దే.

### బ్యాంక్ అస్యూరెన్స్‌కు లిమిట్

బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. బ్యాంక్ అస్యూరెన్స్ బిజినెస్‌కు పరిమితుల్ని పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా సంస్థకు, బ్యాంకుకు మధ్య కుదిరే భాగస్వామ్య ఒప్పందాన్నే బ్యాంక్‌అస్యూరెన్స్ అంటారు. ఇందులో బ్యాంక్ కస్టమర్లకు ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పాలసీలను బ్యాంకుల ద్వారానే అమ్ముతూంటాయి. అయితే పాలసీలను అమ్మే విషయంలో బ్యాంకులపై బీమా సంస్థలు అధికంగా ఆధారపడటం మంచిది కాదని, దీనివల్ల సదరు బ్యాంకులు ఆర్థిక ఇబ్బందుల్లో పడితే పాలసీదారులూ నష్టపోతారని ఐఆర్‌డీఏఐ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సైతం రిస్క్‌తో కూడిన విధానాల ద్వారా బీమా పాలసీలను అమ్మడం ఆపాల్సిన అవసరం ఉందని ఇటీవల అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఐఆర్‌డీఏఐ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు తమ మొత్తం వ్యాపారంలో బ్యాంకుల ద్వారా జరుగుతున్న వ్యాపారాన్ని 50 శాతానికి తగ్గించుకోవాలని ఐఆర్‌డీఏఐ కోరినట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ నివేదిక చెప్తున్నది. వచ్చే కొద్దినెలల్లో ఈ వ్యవహారంపై ఐఆర్‌డీఏఐ ఓ తుది నిర్ణయం తీసుకోవచ్చని కూడా అంటున్నారు. ప్రస్తుతం ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 90 శాతం వ్యాపారం ఎస్బీఐ ద్వారానే జరుగుతున్నది. అలాగే హెచ్‌డీఎఫ్సీ లైఫ్‌లో 85 శాతం హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ ద్వారానే వస్తున్నది. మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మొత్తం వ్యాపారంలో యాక్సిస్ బ్యాంక్‌తో అందుకుంటున్నదే 90 శాతం. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఐసీఐసీఐ బ్యాంక్ వాటా దాదాపు 50 శాతంగా ఉన్నది. మరోవైపు ఐఆర్‌డీఏఐ ఆలోచనతో గురువారం స్టాక్ మార్కెట్లలో ఆయా ఇన్సూరెన్స్ సంస్థల షేర్లు పడిపోయాయి. మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డీఎఫ్సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్ షేర్ల విలువ 3.29-5.41 శాతం మేర నష్టపోయాయి.

# భారీగా పెరుగనున్న పసిడి, చమురు ధరలు గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా

**వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఔన్స్ బంగారం 3,150 డాలర్లకు**

**బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు**

**ఎగదోయనున్న ఆందోళనకర పరిస్థితులు**

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, ముడి చమురు ధరలు వచ్చే ఏడాది ఆఖరుకల్లా భారీగా పెరుగవచ్చని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే ఔన్స్ పసిడి విలువ 2025 డిసెంబర్ నాటికి ఏకంగా 3,150 డాలర్లను తాకవచ్చని చెప్తున్నది. ఇది ప్రస్తుతంతో పోల్చితే 19 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గ్లోబల్ మార్కెట్‌లో ఇప్పుడు ఔన్స్ 2,550 డాలర్ల వద్ద ఉన్నది. కాగా, అంచనా నిజమైతే భారతీయ మార్కెట్లో తులం బంగారం లక్ష దాటేయడం ఖాయం. ఇక బ్యారెల్ క్రూడాయిల్ రేటు 100 డాలర్లకు చేరవచ్చని అంటున్నది. ఇప్పుడిది 70 డాలర్లలో ఉన్నది.

### ఇదీ సంగతి..

ప్రపంచవ్యాప్తంగా నెలకొనే ప్రతికూల పరిస్థితులు.. ఓవైపు మదుపరులను, మరోవైపు డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సురక్షిత మదుపు సాధనమైన బంగారంతోనే తమ పెట్టుబడులకు రక్షణ అని మెజారిటీ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అందుకే ద్రవ్యోల్బణం పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లు పతనమవుతున్నా, యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా, అధికారాలు మారి వ్యాపార-వాణిజ్య పరిస్థితులు దిగజారినా.. వెంటనే పెట్టుబడులను గోల్డ్ వైపునకు మళ్లిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఇలాంటి ఘటనలకు ఎక్కువగానే ఆస్కారముందని, పుత్తడి ధరలు ఆల్‌టైమ్ హైల్లోకి చేరడం ఖాయమన్న అభిప్రాయాలు గట్టిగా వ్యక్తమవుతున్నాయిప్పుడు. ఇక పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు క్రూడాయిల్ ధరల్ని సహజంగానే ఎగదోస్తాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇబ్బందికర వాతావరణం తప్పక ముడి చమురును ఖరీదెక్కిస్తుందని అంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దీనిపై ఐరోపా దేశాల వైఖరి, డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా తీసుకునే నిర్ణయాలు, చైనాతో సుంకాల పోరు ఇలా అనేకాంశాలతో క్రూడ్ సెంచరీ కొడుతుందన్న అంచనాలు పుష్కలంగా వస్తున్నాయి.

### అమెరికానే..

అటు బంగారం కావచ్చు, ఇటు ముడి చమురు కావచ్చు.. ఈ రెండు కమోడిటీ మార్కెట్లను అమితంగా ప్రభావితం చేస్తున్నది





అమెరికా ప్రభుత్వ నిర్ణయాలు, ఆ దేశ ఆర్థిక పరిస్థితులే. వచ్చే ఏడాది జనవరిలో అగ్రరాజ్యంలో అధికార మార్పిడి జరుగనున్నది. ట్రంప్ అధ్యక్షుడు కానున్నారు. దీంతో ట్రంప్ దుందుడుకు వైఖరి, ఇప్పటికే బలహీనంగా ఉన్న అమెరికా ఆర్థిక వ్యవస్థ.. గోల్డ్, క్రూడ్ రేట్లను అమాంతం పెంచేస్తాయన్న అంచనాల్ని గోల్డ్‌మన్ సాచ్స్ వేస్తున్నది. ద్రవ్యోల్బణం భయాలు, ఆర్థిక ఇబ్బందులు గోల్డ్ ఈటీఎఫ్‌లకు డిమాండ్‌ను పెంచుతాయని, ముఖ్యంగా అమెరికా రుణ భారం.. అమెరికాసహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులను బంగారం కొనుగోళ్లకు ఉసిగొల్పవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఇక ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు.. బాండ్, స్టాక్ మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేస్తాయన్నది తెలిసిందే. దీంతో విదేశీ మదుపరుల పెట్టుబడుల తీరు కూడా ప్రధానం కానున్నది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ విలువ కదలికల్నీ తక్కువగా చూడలేం. కాగా, ఇరాన్‌కు చమురు సరఫరాపై ట్రంప్ సర్కారు వ్యవహార శైలి, హార్మూజ్ జలసంధి మూసివేత తదితర అంశాలు ముడి చమురు ధరలకు రెక్కల్ని తొడుగుతాయని సాచ్స్ చెప్తున్నది.

### పెరిగిన బంగారం ధర

వరుసగా రెండు రోజులు భారీగా పతనమైన బంగారం ధరలు బుధవారం కోలుకున్నాయి. హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ రేటు రూ.270 పెరిగి రూ.77,510గా ఉన్నది. సోమ, మంగళవారాల్లో రూ.24,00 పడిపోయిన విషయం తెలిసిందే. 22 క్యారెట్ రూ.250 అందుకుని రూ.71,050 వద్ద నిలిచింది. ఇక ఢిల్లీలో 10 గ్రాములు 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.650 పుంజుకొని రూ.78,800 పలికింది. కాగా, వెండి ధరల విషయానికొస్తే.. ఈ ఒక్కరోజే కిలో రూ.5,200 ఎగబాకి రూ.95,800లకు చేరింది. అంతర్జాతీయంగా అనుకూల పరిస్థితులు, స్థానిక జ్యుయెల్లర్స్ నుంచి పెరిగిన డిమాండే కారణమని అంటున్నారు.

# ఈవీ ప్రియులకు గుడ్‌న్యూస్.. రెండు ఈవీ స్కూటర్లను లాంచ్ చేసిన హెూండా



భారతదేశంలో ఈవీ వాహనాలకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్‌ల వరకు నయా ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ హెూండా ఇండియా తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌లను భారతీయ మార్కెట్లో ప్రవేశపెట్టింది. యాక్టివాఈ, క్యూసీ1 పేరుతో లాంచ్ చేసి ఈ స్కూటర్లు రిమూవబుల్ బ్యాటరీ సెటప్‌తో వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు స్కూటర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హెూండా యాక్టివా అంటే మధ్య తరగతి ప్రజలు అధికంగా ఇష్టపడే స్కూటర్ ఇప్పుడు యాక్టివా ఈ పేరుతో యాక్టివా ఈవీ వెర్షన్‌ను హెూండా లాంచ్ చేసింది. చూడడానికి అచ్చం యాక్టివా ఐసీఈ స్కూటర్ మాదిరిగా ఉన్నా స్టైలింగ్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ స్కూటర్ మినిమలిస్టిక్ విధానంలో ఉంటుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్ ఇరువైపులా టర్న్ ఇండికేటర్‌లతో ఉంటుంది. హెూండా యాక్టివా పొడవాటి సీటుతో చిన్న ఫ్లోర్‌బోర్డ్‌ను కలిగి ఉన్నట్లు అనిపిస్తుంది. ముఖ్యంగా యాక్టివా ఈ రిమూవబుల్ బ్యాటరీ సెటప్‌తో రెండు 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీలతో వస్తుంది. అందువల్ల చార్జింగ్ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఈ యూనిట్ల ద్వారా శక్తి వీల్-సైడ్ ఎలక్ట్రిక్ మోటారుకు బదిలీ అవుతుంది. ఇది 4.2 కేడబ్ల్యూ పవర్ అవుట్‌పుట్‌ని కలిగి ఉంటుంది. ఈ అవుట్‌పుట్ గరిష్టంగా 6.0 కేడబ్ల్యు వరకు పెంచుకోవచు. హెూండా యాక్టివా-ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 102 కిమీల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్‌లో స్టాండర్డ్, స్పోర్ట్, ఎకాన్ వంటి రైడింగ్ మోడ్‌లు ఉంటాయి.

### హెూండా క్యూసీ-1

హెూండా క్యూసీ-1 భారతదేశంలో 2025 మధ్యలో నుంచి ప్రత్యేకంగా విడుదల చేయనున్నారు. ముఖ్యంగా తక్కువ దూరం ప్రయాణించే ప్రయాణికుల ఈ స్కూటర్ రూపొందించారు. ఈ స్కూటర్ కూడా యాక్టివా-ఈ డిజైన్ మాదిరిగా ఉన్నాయి. ఈ స్కూటర్ ఆప్రాన్, వాహనానికి సంబంధించిన సైడ్ ప్యానెల్‌లు ఆకట్టుకుంటాయి.అయితే యాక్టివా-ఈ మాదిరి డీఆర్ఎల్‌లు లేకపోవడంతో స్కూటర్ కొంచెం భిన్నంగా కనిపిస్తుంది. క్యూసీ %-% 1 స్థిరమైన 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఇది ఫ్లోర్‌బోర్డ్‌పై ఉంచిన సాకెట్ ద్వారా స్కూటర్‌కు కనెక్ట్ చేసేలా ప్రత్యేక ఛార్జర్‌తో వస్తుంది. క్యూసీ-1 స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 80 కిలో మీటర్ల పరిధిని అందిస్తుంది. క్యూసీ-1 ఐదు అంగుళాల ఎల్‌సీడీ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్‌తో వస్తుంది. ఈ ఈవీ స్కూటర్‌లో అండర్-సీట్ స్టోరేజ్, యూఎస్‌బీ టైప్-సీ సాకెట్ వంటి అధునాతన ఫీచర్లు ఆకట్టుకుంటాయి.

# తుదిపోరు పొలికేక



తెలంగాణ గోస తెగించి కొట్లాడే దాకా వచ్చింది. తెలంగాణ ఆత్మకు మూలమైన అస్తిత్వకాంక్ష అన్నివైపుల నుంచి మోసకారి వెన్నుపోట్లకు గురవుతున్నది. అదొక సంధియుగం. నిరాశల చీకట్లను చీలుస్తూ విముక్తి ప్రదాత వెలుగుదారి చూపిన కీలక ఘట్టమది. మలిదశ ఉద్యమాన్ని వేలుపట్టి నడిపించిన నాయకుడు సర్వోన్నత త్యాగానికి సిద్ధమైన ఉద్విగ్న క్షణాలవి. కత్తుల వంతెనపై నడిచింది తెలంగాణ. గుండె నెత్తురులు ఒలికించింది. వివక్షలు, దురన్యాయాలు ఇంకానా ఇకపై సాగవు? అని గిరిగీసి బరిలో నిలిచింది. ఇంకెన్నాళ్లీ ద్రోహాలు, దోపిడులని తిరగబడుతున్న మలుపులో మహానేతకు గాంధేయమే గాండీవమైంది. అహింసతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన సత్యాన్వేషి మార్గంలో సమిధగా మారేందుకు ఉద్యమించారు. తెలంగాణ బిడ్డల ప్రాణాలు పిట్టల్లా రాలుతుంటే ఆయన తల్లడిల్లిపోయారు. బలిదానాలు గతచరిత్ర కావాలని తపించారు. రేపటి వెలుగుల కోసం తనను తాను సమర్పించుకునేందుకు సమాయత్తమయ్యారు. తెలంగాణ సంకెళ్లు తెగటార్చేందుకు నిరశన దీక్షతో ప్రాణాలను పణంగా పెట్టి రణరంగంలోకి దూకారు. మృత్యువుకు ఎదురేగారు. 'తెలంగాణ ఇచ్చుడో.. నేను సచ్చుడో' అంటూ తుదిసమరం ప్రకటించారు. శాంతియుత దీక్షపై మహాత్ముని అంతేవాసులమని చెప్పుకొని తిరిగే రాజకీయ ముఠా కత్తిగట్టింది. కుట్రలకు తెరలేపింది. పోలీసు బలగాలతో తెలంగాణను దిగ్బంధించింది. అయినా దీక్ష ఆగలేదు. నిలువెల్లా తెలంగాణను నింపుకొన్న నేతకు లేశమాత్రమైనా హాని కలిగితే జనాగ్రహం కట్టలు తెంచుకునే పరిస్థితి. తెలంగాణ భగభగమండే అగ్నిపర్వతమైంది. లావా ప్రవాహాలు ఉప్పొంగుతున్నాయి. ఇక కేంద్రం దిగిరాక తప్పలేదు. ఎందరెందరో మహామహులు, హింసాత్మక పోరాటాలు సాధించలేనిది ఒక వ్యక్తి సంకల్పం సాధించింది. ఆ సంకల్పం పేరే కేసీఆర్. ఆ విజయాన్ని సాధించిన మృత్యుంజయుని పేరే కేసీఆర్. ఆ దీక్ష తెలంగాణ పాలిట శ్రీరామరక్ష అయ్యింది. అంతిమ పోరాటపు పొలికేక మరపురాని మహోజ్వల ఘట్టంగా నిలిచింది. కేసీఆర్ దీక్షా దక్షతలు ఫలించి తెలంగాణ కల నిజమైంది. స్వరాష్ట్రమై, ఆత్మగౌరవ పతాకమై రెపరెపలాడింది. స్వరాష్ట్ర సాధకుడే ప్రగతిపథ నిర్దేశకుడై చల్లని రాజ్యాన్ని స్థాపించడం ఘన చరిత్ర. సంక్షేమం, సమృద్ధి రెండు చక్రాలుగా నడిచాయి. బీటలువారిన తెలంగాణ తేటపడింది. నీరు పైపైకి పారింది. పొలం పచ్చబారింది. కరువు దరువులు మోగిన గడ్డ దేశానికే అన్నపూర్ణగా మారింది. అన్నిరంగాల్లో తెలంగాణ దేశానికే తలమానికంగా నిలవడం మరో చరిత్ర. ఈనగాచి నక్కలపాలైనట్టు తెలంగాణ మళ్లీ గోస పాలైంది. తెలంగాణ సోయిలేని పాలకుల ఏలుబడిలో నిత్య నరకం అనుభవిస్తున్నది. ప్రభుత్వ దుష్పరిపాలనపై ప్రజలు బాహాటంగా తిరగబడుతున్నరు. సర్కారు మెడలు వంచుతున్నరు. ఆ పదేండ్ల పాలన నిమ్మళాన్నే పదేపదే యాది చేసుకుంటున్నరు. అందుకే ఈసారి దీక్షా దివస్ మరింతగా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. మరో మహాపోరుకు పిలుపునిస్తున్నది. ఇవాళ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిని పొందిన నవంబర్ 29 దీక్షా దివస్ మరోమారు మారుమోగుతున్నది. ఇది పిదపబుద్ధులు చెరిపేస్తే చెరిగిపోయేందుకు నీటిమీద రాతకాదు.. సువర్ణాక్షరం. కేసీఆర్ అంటే తెలంగాణ ఆనవాలు. చెరగని చేవ్రాలు.

# అది ఎవరు.. డబుల్ మర్డర్ ఎట్ హోమ్

స్టేషన్‌లోకి అప్పుడే ఎంటరైన ఇన్‌స్పెక్టర్ రుద్ర మొబైల్ మోగింది. 'ఏంటా?' అని ఆరా తీస్తే, కృష్ణాపురం కాలనీలో ఓ ఇంట్లో ఇద్దరు చిన్నారులు ఫుడ్ పాయిజన్‌తో చనిపోయారని తెలిసింది. దీంతో తన సిబ్బందితో సరాసరి ఘటనాస్థలికి చేరుకొన్నాడు రుద్ర. ఇంట్లోని ఓ బెడ్‌రూమ్‌లో మంచంపై నోట్లోంచి నురగలు కక్కుకొని ఓ 17 ఏండ్ల అమ్మాయి చనిపోయి ఉన్నాడు. కిచెన్ పక్కనున్న డైనింగ్ టేబుల్ కుర్చీలో పదేండ్ల అబ్బాయి కూడా నోట్లోంచి నురగకక్కుకొని అదేవిధంగా మరణించి పడి ఉన్నాడు. ఇద్దరి మృతదేహాలను చూస్తూ.. 'అక్కా.. అన్నయ్య' అంటూ ఓ ఎనిమిదేండ్ల పిల్లాడు గుక్కపెట్టి ఏడుస్తూ కనిపిస్తున్నాడు. ఓ వృద్ధురాలు ఆ పిల్లాడిని ఓదారుస్తున్నది. మరో ఇద్దరు మహిళలు గుండెలు బాదుకుంటూ గగ్గోలు పెడుతున్నారు. ఆ అరుపులు విని చుట్టుపక్కల వారంతా గుమిగూడారు. దీంతో ఇంటిబయట బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు అసలేం జరిగిందో వాకబు చేయడం ప్రారంభించారు. 'అసలేమైంది?' వృద్ధురాల్ని ప్రశ్నించాడు రుద్ర. 'సార్.. నేను పక్కింట్లో ఉంటాను. బెడ్‌రూమ్‌లో చనిపోయిన అమ్మాయి పేరు మిత్ర. ఇదిగో ఈ కుర్చీలో చనిపోయిన బాబు పేరు మోక్ష. వీళ్లిద్దరూ అక్కా-తమ్ముళ్లు. నా చేతుల్లో ఉన్న ఈ బాబు దేవాన్ష్. వాళ్లకు చిన్నతమ్ముడు. వీళ్ల తల్లిదండ్రులు ఓ యాక్సిడెంట్‌లో చనిపోయారు' చీర కొంగుతో కండ్లు తుడుచుకొంటూ చెప్తూ పోయింది ఆ వృద్ధురాలు. 'సార్.. వీళ్లది ఎంతతిన్నా తరగని ఆస్తి. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లల ఆలనాపాలన పేరిట ఆస్తిపై కన్నేస్తూ ఇంట్లోకి చేరేవారు ఎక్కువయ్యారు. ఇది గమనించిన పిల్లల మేనమామ సురేశ్.. ఆస్తిని కంటికి రెప్పలా కాపాడుతూ ఇన్నేళ్లూ వస్తున్నాడు. పిల్లలు మేజర్లయ్యాక వారికి దాన్ని అప్పగించాలని అతని ఆలోచన. బిజినెస్ పనిమీద మూడ్రోజుల కిందటే అతను ఢిల్లీకి వెళ్లాడు. ఇంతలో.. పిల్లల నోట్లోంచి నురగవస్తోందంటూ పనిమనిషి రమణమ్మ, పిల్లల పిన్ని సునయన పరిగెత్తుకొంటూ బయటకు వచ్చారు. నేను వచ్చేలోపు పిల్లలు నిర్జీవులుగా పడి ఉన్నారు.. ' అని బాధతో వృద్ధురాలు చెప్తూ పోయింది. 'మీరేనా సునయన?' అడిగాడు రుద్ర. అవునంటూ తలూపింది ఆమె. 'పిన్ని అంటే, పిల్లల తల్లికి మీరు సిస్టరా?' రుద్ర అడిగాడు. 'ఓన్ సిస్టర్‌ను కాదు. అక్కచెల్లెల్ల బిడ్డలం' బదులిచ్చింది సునయన. 'మీరేం చేస్తారు?' రుద్ర ప్రశ్న. 'సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నా..' ఆమె సమాధానం. 'సరే.. పిల్లలు ఏం తిన్నారు?' సూటిగా మ్యాటర్‌లోకి వచ్చాడు రుద్ర. 'మోక్ష పాయసం తిన్నాడు. మిత్ర యాపిల్ తిన్నది' బదులిచ్చింది సునయన. 'పాయసం ఎవరు చేశారు?' అడిగాడు రుద్ర. 'మోక్ష బాబు బర్త్‌డే అని సునయనమ్మే చేశారు' బదులిచ్చింది రమణమ్మ. 'పాయసం తినడం ఇష్టంలేదంటే, మిత్ర అమ్మగారికి కూడా యాపిల్‌ను బలవంతపెట్టి మరీ సునయనమ్మే తినిపించారు. ఇంతలోనే ఈ ఘోరం జరిగింది' అంటూ రమణమ్మ గగ్గోలు పెట్టింది. ఇంతలో.. పాయసంలో, యాపిల్‌లో విషం కలవడంతోనే పిల్లలు చనిపోయారని ఫోరెన్సిక్ టీమ్ తేల్చిచెప్పింది. 'మేడమ్ సునయన.. మీరు మాతో స్టేషన్‌కు రావాల్సి ఉంటుంది' అన్నాడు రుద్ర. 'ఇన్‌స్పెక్టర్.. పిల్లల్ని నేనే చంపానంటున్నారా? మోక్షకు పాయసం నేనే ఇచ్చా. మిత్రకు యాపిల్‌ను కూడా నేనే ఇచ్చా. కాదనట్లేదు. అయితే, మోక్షకు ఇచ్చిన పాయసాన్నే నేను, రమణమ్మ తాగాం. మిత్రకు ఇవ్వగా మిగిలిన సగం యాపిల్‌ను దేవాన్ష్‌కు కూడా ఇచ్చా. వాడు కూడా తిన్నాడు. ఒకవేళ, నేను నిజంగా వాటిల్లో విషం కలిపి ఉంటే, పాయసం తిన్న మేము, యాపిల్ తిన్న వాడు కూడా చనిపోవాలిగా?!' కండ్లు తుడుచుకొంటూ ప్రశ్నించింది సునయన. 'మేడమ్.. సివిల్స్ ట్రిక్స్ ఇక్కడ వద్దు. అవన్నీ ఇన్వెస్టిగేషన్‌లో తెలుస్తాయి. ముందు స్టేషన్‌కు పదండి. రమణమ్మ నువ్వు కూడా నడువ్' అంటూ హెడ్ కానిస్టేబుల్ రామస్వామి గద్దించాడు. 'బాబాయ్.. ' అంటూ రామస్వామి బిహేవియర్‌ను తన స్వరంతో తప్పుబట్టాడు రుద్ర. అందరూ స్టేషన్‌కు కదిలారు. స్టేషన్‌కు చేరుకొనే సమయంలో రుద్ర దీర్ఘాలోచనలో పడ్డాడు. సునయన అడిగిన ప్రశ్నలే అతని మెదడును తొలుస్తున్నాయి. ఆమె అడిగిన వాటిలో కూడా నిజం ఉందిగా అనుకొన్నాడు. 'నిజంగా సునయన ఆ పని చేయలేదని అనుకొందాం. మరెవరు చేసినట్టు? ఎలా చేసినట్టు? విషం కలిసిన పాయసాన్ని అందరూ తింటే, ఒక్కరే ఎలా చనిపోయినట్టు? రెండు ముక్కల యాపిల్‌ను తిన్న ఒకరు చనిపోతే, మరొకరు ఎలా బతికి ఉన్నట్టు?' ప్రశ్నలతో రుద్ర మెదడు వేడెక్కిపోయింది. ఇంతలో తాను గతంలో సాల్వ్ చేసిన 'స్మిత-రాణి-హారిక ఐస్‌క్యూబ్స్ కేసు' గుర్తుకొచ్చింది రుద్రకు. దీంతో ఫోరెన్సిక్ టీమ్ హెడ్‌కు కాల్ చేసిన రుద్ర.. మరిన్ని విషయాలు అడిగి సమాధానాలు రాబట్టుకొన్నాడు. అలా.. అరగంటలో స్టేషన్‌కు చేరుకొన్నారో లేదో.. 'పాయసాన్ని గ్లాస్‌లో పోసిందెవరు? యాపిల్ కట్ చేయడానికి చాకును అక్కడ పెట్టిందెవరు?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'రమణమ్మ' సమాధానమిచ్చింది సునయన. 'సునయనమ్మ ఇవ్వమంటేనే ఇచ్చా' వణికిపోతూ రమణమ్మ బదులిచ్చింది. సునయన, రమణమ్మ ఫోన్లలోని కాల్ హిస్టరీని చెక్ చేసిన రుద్ర.. రమణమ్మను లోపలికి తీసుకెళ్లమని లేడీ కానిస్టేబుల్స్‌ను పురమాయించాడు. ఢిల్లీకి వెళ్లానని అబద్ధం చెప్పిన సురేశ్‌ను కూడా రెండు గంటల్లో పోలీసులు పట్టేసుకొన్నారు. ఇంతకీ, పిల్లల హత్య ఉదంతాన్ని రుద్ర ఎలా కనిపెట్టగలిగాడు??

### సమాధానం




రమణమ్మ ఈ రెండు హత్యలు చేసింది. విషాన్ని మోక్ష తాగే గ్లాసుకు పూసింది. అందులో సునయన చేసిన పాయసం పోసింది. ఇక, పాయసం వద్దన్న మిత్ర కోసం సునయన యాపిల్ తెమ్మంది. తొలుత చాకుకు రెండు వైపులా విషాన్ని పూయాలనుకొన్న రమణమ్మ.. రెండో యాపిల్ ముక్క ఒకవేళ సునయన తింటే ఆమె చచ్చి.. ఈ మొత్తం కేసు తనమీదకు వస్తుందని భయపడింది. అందుకే మిత్రకు ఇచ్చే ముక్క వైపునే చాకుకు విషం పూసింది. అలా మిత్రను చంపేసింది. సునయనే పాయసం చేయడం, యాపిల్ తీసుకురమ్మనడంతో పోలీసు కేసు ఆమె మీదకు వస్తుందని రమణమ్మ భావించింది. ఇక, సునయన ఈ కేసులో జైలుకు వెళ్లాక చిన్న పిల్లాడిని బిల్డింగ్ మీద నుంచి తోసి చంపాలనుకొన్నది రమణమ్మ. కాగా రుద్ర మెదడు పాదరసంలా పనిచేయడంతో రమణమ్మ ఇలా దొరికిపోయింది. కాగా ఆస్తి కోసం మంచివాడిలా నటించిన సురేశ్ పురమాయించడంతోనే.. వచ్చే ఏడాది మేజర్ కాబోతున్న మిత్రను, అలాగే మోక్షను రమణమ్మ ఇలా చంపేసినట్టు వాళ్లు మాట్లాడుకొన్న కాల్ సంభాషణల ద్వారా తెలిసింది.

# కేసీఆర్ గమ్యం, గమనం.. తెలంగాణ!

'పురిటి నొప్పులు రానిదే తల్లి ప్రసవించదు, త్యాగాలకు సిద్ధం కానిదే విప్లవం సిద్ధించదు' తెలంగాణలో విప్లవోద్యమాలు బలంగా వేళ్లూనుకొని ఉన్న రోజుల్లో ఆ ఉద్యమాల్లో కొనసాగుతున్న నేను గోడలపై రాసిన నినాదమిది. విప్లవోద్యమంలో ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతూ, ఎంతో మంది క్యాడర్‌ను కోల్పోతున్న సందర్భంలో, బిడ్డను ప్రసవించడానికి తల్లి ఎన్ని పురిటి నొప్పుల్ని భరిస్తుందో.. ఒక నూతన వ్యవస్థ ఆవిర్భవించడానికి అంత బాధను అనుభవించాల్సి ఉంటుందని, అప్పుడే ఒక సుదీర్ఘ స్వప్నం నెరవేరి, సమసమాజ వ్యవస్థ ఏర్పడుతుందని కార్యకర్తల్లో మనో నిబ్బరాన్ని పెంచాను. సరిగ్గా అప్పటి తెలంగాణ ఉద్యమం కూడా అలాంటి పురిటి నొప్పుల్ని భరించి, సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేసుకుంది. అనేక మంది త్యాగాల పునాదులపై తెలంగాణ రూపుదిద్దుకుంది. ఈ త్యాగాల పరంపరలో, తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పి, 60 ఏండ్ల కల వాస్తవ రూపం దాల్చడానికి కారణమైన చారిత్రక ఘటన కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికిన రోజు ఇది. ఈ రోజును 'దీక్షా దివస్'గా జరుపుకొంటూ ఆ ఘట్టాన్ని మననం చేసుకోవడం మనందరి కర్తవ్యం. పోరుబాటలోనే కాదు, త్యాగాల బాటలోనూ ముందు నిలిచినప్పుడే నాయకుడనేవాడు గొప్ప యోధునిగా కీర్తించబడతాడు. ఒకరి త్యాగాలపై వేరొకరు భోగాల సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడం అత్యంత హేయమైనది, పాపమైనది. 'తెలంగాణను ఇచ్చింది మేమే, తెచ్చింది మేమే' అని కాంగ్రెస్ వాళ్లు విజయోత్సవాలు నిర్వహించుకోవచ్చు. 'మేము అనుకూలంగా లేఖ ఇవ్వడం వల్లే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైంద'ని టీడీపీ ప్రగల్భాలు పలకవచ్చు. 'మా మద్దతు ద్వారానే సాధ్యమైంద'ని బీజేపీ క్రెడిట్ కొట్టెయ్యవచ్చు. కానీ, తెలంగాణ ఆవశ్యకతను గుర్తించిందెవరు? ఆకాంక్షకు పురుడు పోసిందెవరు? గుండె గుండెలో తెలంగాణ భావవాల జెండాలెగరేసిందెవరు? ఆత్మబలిదానాల ద్వారా ఉద్యమ నిప్పు రగిలించిందెవరు? డప్పు మోగించిందెవరు? అనేక ఆటుపోట్లను అధిగమిస్తూ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చిందెవరు? ఇన్ని త్యాగాల అనంతరం చివరికి తెలంగాణ కల సాకారమైందంటే దీని సాధక శక్తులు, ఛోదక శక్తులు ఎవరు? వీటన్నింటికి తెలంగాణ లిఖించుకున్న పోరాట చరిత్రలో పుట్టుమచ్చలై మిగిలిపోయే సజీవ సాక్ష్యాలే సమాధానం చెబుతాయి. కవుల కలం కష్టం, గాయకుల గొంతు నష్టం, అమరవీరుల త్యాగాలు, మేధావుల అండదండలు, సబ్బండవర్గాల సంఘీభావం ఒక ఎత్తయితే, అన్నింటికి మించి 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో', 'తెలంగాణ జైత్రయాత్రనా, కేసీఆర్ శవయాత్రనా' అన్న నినాదాలే తన పోరాట విధానంగా మలుచుకొని, తన జీవితం తెలంగాణ సాధనకే అంకితం చేసుకున్న కారణజన్ముడు కేసీఆర్ పోరాట పటిమ మరొకెత్తు. ఇవాళ తెలంగాణ కాంగ్రెస్ వాళ్లు ఏ ముఖం పెట్టుకొని ప్రజాపాలన విజయోత్సవాలు చేస్తున్నారు? తెలంగాణ సమాజమంతా పోరుబాటలో సాగుతూ, యువకులు బలిదానాలు చేసుకుంటున్న సమయంలో వీళ్లెక్కడ దాక్కున్నారు? న్యాయమైన పోరాటాలకు మహా నియంతలే తలవంచక తప్పని పరిస్థితిని చరిత్రలో మనం ఎన్నోసార్లు చూశాం. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, తెలంగాణ న్యాయమైన పోరాటానికి తలవంచక తప్పని పరిస్థితి తెచ్చింది కేసీఆర్ కాదా? తెలంగాణ ఇవ్వక తప్పని చారిత్రక మలుపులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండవచ్చు. కానీ, తెలంగాణను సాధించుకుంది తెలంగాణ పోరాట శక్తులు కావా? ఆ పోరాట శక్తులను ముందుకు నడిపించిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది కాదా? భారత స్వాతంత్రోద్యమ తాకిడిని తట్టుకొని నిలిచే శక్తిని కోల్పోయి, స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన బ్రిటిష్ ప్రభుత్వానికి స్వాతంత్ర్యమిచ్చిన ఘనత దక్కుతుందా? లేదా జాతియావత్తునూ ఏకం చేసిన బాపూజీకి దక్కుతుందా? అలాగే, సీమాంధ్ర పాలకుల మహాకుట్రలను ఛేధించి 12 ఏండ్లుగా ఎత్తిన పిడికిలి దించకుండా అటు ఉద్యమజ్వాల ఆరిపోకుండా, ఇటు పార్టీ క్యాడర్ జారిపోకుండా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని సజీవంగా నిలిపి, రాష్ట్రాన్ని సాధించిన ధీశాలి కేసీఆర్‌కు దక్కుతుందా? ఆయన లేని తెలంగాణ చరిత్రను లిఖించగల సాహసం ఏ చరిత్రకారుడైనా చేయగలడా? గాలిని బంధించగలిగితే, నీటిని మూటగట్టగలిగితే, భూమిని చాపగా చుట్టగలిగితే, నిప్పుకు చెదపట్టగలిగితే, సూర్యోదయపు దిక్కును మార్చగలిగితే కేసీఆర్ చరిత్రను మీరు మార్చగలుగుతారు. మలిదశ ఉద్యమ నాయకత్వాన్ని కేసీఆర్ స్వీకరించే సమయానికి తెలంగాణవాదం కాని, భావజాలం కాని, అసమానతల పట్ల అసంతృప్తి గాని కొందరు మేధావుల్లో ఉన్నప్పటికీ.. వాటన్నింటినీ ఏకం చేసి, బలమైన ఆకాంక్షలుగా మలిచి, పోరాట వేదికను ఏర్పరచి, లక్ష్యాన్ని సాధించగల కార్యాచరణ రూపొందించినవారు ఎవరూ లేకపోయారు. ఆ పనిచేసింది కేసీఆర్ మాత్రమే. తన గమ్యం, గమనం తెలంగాణ సాధన ఒక్కటే అన్న నిబద్ధత కలిగి ఉండటం వల్లే అంతిమ విజయమే తన ధ్యేయంగా మనసా, వాచా, కర్మణా కేసీఆర్ భావించారు. ఆఖరికి తన బలిదానంతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలన్న కఠిన నిర్ణయంతో ఆమరణ నిరాహార దీక్ష ద్వారా బలిపీఠమెక్కారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 2009, డిసెంబర్ 9 ప్రకటనను తేగలిగారు. కాలానుగుణంగా కొనసాగిన దోపిడీ, వివక్షలు.. వాటికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు తెలంగాణ సమాజాన్ని నిత్యపోరాటాల్లో భాగస్వాముల్ని చేశాయి. ఈ దోపిడీ అంతా ఒక ఎత్తయితే.. సమైక్య రాష్ట్రంలో కొనసాగిన సీమాంధ్రుల దోపిడీ మరొకెత్తు. స్వరాష్ట్రం ఏర్పాటుతో తెలంగాణ ప్రజలు భౌగోళికంగా, రాజకీయంగా విముక్తులయ్యారు. కానీ, తెలంగాణ పునర్నిర్మాణమే మన అంతిమ లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరాలంటే, ఏ త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందో ఆ త్యాగాల విలువను తెలుసుకోగలిగిన నాయకుడు కావాలి. పోరాటాన్ని నిర్మించి, వాటిలో భాగస్వాములై, ఆ ఆటుపోట్ల తాకిడిని అనుభవించిన వాళ్లకే అది సాధ్యం. దటీజ్ కేసీఆర్. కేసీఆర్‌కు తెలంగాణ పునర్నిర్మాణం పట్ల ఒక దార్శనికత ఉంది. పునర్నిర్మాణానికి ప్రధాన బలంగా నిలిచే మేధావులతో అనుసంధానత ఉంది. ప్రగతిశీల భావజాలం కలిగిన ఉద్యమ సంస్థలతో కలిసి పనిచేసిన భావసారూప్యత ఉంది. అన్నింటికీ మించి తెలంగాణలోని అన్ని రంగాలు, అన్ని వర్గాల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహనతో పాటు వాటి పరిష్కారాలు కూడా ఆయన ఏర్పరచుకున్న విజన్‌లో సిద్ధంగా ఉన్నాయి. అంతే కాదు, వాటిని అమలుపరిచిన అంకితభావముంది. కాళోజీ కలలుగన్న మానవీయ విలువలు, జయశంకర్ సార్ ఆశించిన స్వీయ రాజకీయ అస్తిత్వ బలం, బాలగోపాల్ బతుకంతా పలువరించిన మానవహక్కుల పరిరక్షణ, కవులు కలవరించిన భాషాసంస్కృతుల వికాసం, విద్యార్థులు ఆకాంక్షించిన నిరుద్యోగ రహిత, స్వయం సమృద్ధికారక తెలంగాణ నిర్మాణమే ప్రధానమైనదని కేసీఆర్ భావించారు. అందుకనుగుణంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటి ఫలాలను గడపగడపకు అందించారు. ఇక్కడి ప్రజలందరూ తెలంగాణ ఏర్పడి టీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే తమ సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకున్నాయని సంతోషంలో ఉన్నారు. పురుగుల మందుకు బలైన రైతన్నలు తమ పచ్చని పంట పొలాలతో ఆనందంగా జీవితాలు గడుపుతున్నారు. ఉరితాళ్లకు బతుకును వేలాడదీసుకున్న నేతన్నలు తమ మగ్గాలపై ఆశలపూలు పూశాయన్న సంబరంలో ఉన్నారు. ఫ్లోరైడ్ భూతం తమ ప్రాంతం నుంచి పారిపోయిందని నల్లగొండ వాసులు, వలసపోయిన తమ బిడ్డలు తిరిగి రాకతో తమ లోగిళ్లు రంగుల హరివిల్లులుగా వెల్లివిరిశాయనే సంబరంలో పాలమూరు వాసులు ఉన్న సమయంలో వారి జీవితాల్లో కాంగ్రెస్ నిప్పులు పోసింది. రాష్ట్ర ఏర్పాటుకు ముందైనా, తర్వాతైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలు ప్రసరింపజేసిన నాయకుడు కేసీఆర్ మాత్రమే. ఒక జాతి స్వప్నం సాకారం కావడానికి బతుకును బలిపీఠమెక్కించి కూడా వెనుకడుగు వేయని త్యాగధనుడు కేసీఆర్. నాలుగున్నర కోట్ల ప్రజల కలల తెలంగాణ భావి నిర్మాత కేసీఆర్.



# పైసల ముచ్చట్లు దురాశ దుఃఖానికే



దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నది సామెత. అవును కాలం అనుకూలించినప్పుడే పావులు వేగంగా కదపాలి. ఆర్థిక విజయాలకూ ఈ సూత్రాలను అన్వయించుకోవచ్చు. కానీ, భవిష్యత్తును ఎక్కువగా ఊహించుకొని అత్యాశకు పోతే అసలుకే ఎసరొస్తుంది. ఈ సత్యం గ్రహించలేక ఎందరో తప్పులో కాలేసి.. అప్పుల పాలవుతుంటారు. తర్వాత చేసిన పొరపాటును దిద్దుకోలేక సంతోషకరమైన జీవితాన్ని సమస్యల సుడిగుండంలోకి నెట్టుకుంటారు. తాహతుకు మించి పెట్టుబడి ఎప్పుడూ కష్టాలను తెచ్చిపెడుతుంది. ఈ క్రమంలో పరిస్థితులు ఆర్థిక నేరాలు చేసేందుకు ప్రోత్సహిస్తాయి. కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిందన్నట్టుగా.. అప్పటి వరకు సాఫీగా ఉన్న జీవితం కాస్తా.. బతుకు జీవుడా అన్నంతగా మారుతుంది. కొన్నిసార్లు మార్కెట్ భయపెడుతుంది. మరికొన్నిసార్లు ఇన్వెస్టర్లను రారమ్మని ఊరిస్తుంటుంది. అది స్టాక్ మార్కెట్ అయినా, రియల్ మార్కెట్ అయినా.. ఊరించి ఉస్సూరుమనిపించే సందర్భాలు ఎన్నో ఎదురవుతాయి. గతంలో లాభాలు వచ్చాయని నేల విడిచి సాము చేస్తే.. పాతాళానికి పడిపోయే ప్రమాదం లేకపోలేదు. ఈ దంపతుల కథ చదివితే.. ఎలాంటి విషయాల్లో ఎలా వ్యవహరించకూడదో అర్థమవుతుంది. దురాశకు పోయిన ఆ దంపతులు కష్టాలు కొనితెచ్చుకున్న వైనం మనకు కనువిప్పు కలిగిస్తుంది. రాజా, రమణి దంపతులు. ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు! పదిహేనేండ్ల సర్వీస్ పూర్తయింది. మరో ఇరవై ఏండ్లకు రిటైర్మెంట్! జోడు సంపాదన ఉండటంతో డబ్బుకు కొదువ లేదు. సొంత ఇల్లు కట్టుకున్నారు. పొదుపు మంత్రం పఠిస్తూ లక్షలు వెనకేసుకున్నారు. పైగా ఒక్కతే కూతురు. తొమ్మిదో తరగతిలో ఉంది. ఇప్పడప్పుడే అమ్మాయి చదువుకు లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితీ లేదు. బ్యాంకులో మూలుగుతున్న డబ్బును ఏదో ఒకటి చేయాలని ఇద్దరూ కూడబలుక్కున్నారు. వాళ్లిద్దరి ఆలోచనలూ రియల్ ఎస్టేట్ దగ్గర ఆగిపోయాయి. పరిచయస్తులందరినీ వాకబు చేసి అందుబాటు ధరలో ఉన్న భూములు జల్లెడపట్టారు. రమణి పనిచేస్తున్న గ్రామం సమీపంలో పదిహేను లక్షలకు ఎకరం చొప్పున రెండు ఎకరాలు కొనుగోలు చేశారు. మార్కెట్ బూమ్ మీద ఉండటంతో ఆరు నెలల్లోనే ఆ భూమి విలువ ఎకరానికి రూ.30 లక్షలకు పెరిగింది. వారి ఆనందానికి పట్టపగ్గాల్లేకుండా పోయింది. మరింత కాలం ఎదురుచూస్తే ఇంకా పెరుగుతుంది కదా అనుకున్నారు! అక్కడితో తృప్తిపడితే వాళ్ల జీవితం ఇతరులకు

### గుణపాఠంగా మారకపోయేది! ఆ తర్వాత ఏం జరిగిందంటే

భూమి మీద పెడితే రెండింతల లాభం వస్తుందని భార్యాభర్తలు ఇద్దరూ ఫిక్సయ్యారు. మరింత భూమి కొనుగోలు చేయాలని భావించారు. ఇద్దరికీ జీతం లక్ష పైచిలుకు కావడంతో యాభై లక్షల రుణం పుట్టడం పెద్ద కష్టమేం కాదు! తెలిసిన లోను ఏజెంటును సంప్రదించారు. వీళ్ల అత్యాశను సొమ్ము చేసుకోవాలని ఆ ఏజెంటు భావించాడు. ఇద్దరి జీతాల మీద సమాంతరంగా రూ.2 కోట్లు వ్యక్తిగత రుణం ఇప్పిస్తానని చెప్పాడు. అదెలా సాధ్యమన్నారు వీళ్లు. ఇద్దరూ చెరో లక్ష పైచిలుకు జీతం అందుకుంటున్నారు కదా! ఒక్కొక్కరికీ ఒక్కో బ్యాంకులో రూ.25 లక్షల చొప్పున నాలుగు బ్యాంకుల్లో రుణం ఇప్పిస్తానన్నాడు (బ్యాంకులో పర్సనల్ లోన్ తీసుకున్నప్పుడు రుణగ్రహీత నెలవారీ జీతంలో యాభై శాతం ఈఎమ్ఐకి సరిపడా రుణం మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి). అన్నీ ఒకే రోజు డిస్పాచ్ అయ్యేలా చేసే పూచీ తనదని నమ్మకంగా చెప్పాడు. అలా నాలుగు బ్యాంకుల్లో చెరి రూ.25 లక్షల చొప్పున ఇద్దరికీ కలిపి రూ.రెండు కోట్ల రుణం మంజూరు చేయించాడు. కచ్చితంగా చెప్పాలంటే అత్యాశకు పోయి ఆర్థిక నేరానికి పాల్పడ్డారు ఆ దంపతులు. రెండు కోట్లకు గానూ నెలరు రూ.4.10 లక్షలు ఈఎమ్ఐ కట్టాలి. వచ్చిన రెండు కోట్లలో రూ.50 లక్షలు పక్కన పెట్టుకున్నారు. ఆ మొత్తంలోంచి 12 నెలలు పర్సనల్ లోన్ ఈఎమ్ఐలు కట్టాలని భావించారు. మిగతా కోటిన్నరతో రూ.30 లక్షలకు ఎకరం చొప్పున ఐదు ఎకరాలు కొనుగోలు చేసి.. ఏడాదిలో రెండింతల లాభం చవిచూడొచ్చని ఎదురుతెన్నులు కాశారు. పది నెలలు గడిచాయి. ప్రభుత్వం మారింది. పరిస్థితులు అమాంతం మారిపోయాయి. రియల్ మార్కెట్ ఒక్కసారిగా పడిపోయింది. భూముల ధరలు నేలచూపులు చూశాయి. కొనేనాథుడే కరువయ్యాడు. కుడితిలో పడ్డ ఎలుకలా మారింది రాజా దంపతుల పరిస్థితి. నెల తిరిగితే రూ.4.10 లక్షలు ఈఎమ్ఐ కట్టాలి. ఈ ఒత్తిడి రాజా ఆరోగ్యంపై పడింది. అప్పటికే ఉన్న రక్తపోటు మరింత ప్రతాపం చూపించడం మొదలుపెట్టింది. 'నీ కారణంగానే లోన్‌కు వెళ్లామ'ని భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఎప్పుడూ ఆనందాలు వెల్లివిరిసిన ఆ ఇంట్లో చికాకులు ప్రవేశించాయి. మనం పెట్టే ఇన్వెస్ట్‌మెంట్ లాభాలను ఇవ్వాలి కానీ, రోగాలను కాదు! సంతోషాన్ని ఇవ్వాలి కానీ, చికాకులను కాదు. వీళ్ల రుణ విముక్తులు కావాలంటే ఎంతొస్తే అంతకు ముందుగా రెండెకరాలు అమ్మాల్సిందే! ఆ మొత్తంతో మరో పదినెలలు ఈఎమ్ఐ కట్టొచ్చు. అలా తాత్కాలికంగా కొంత ఊరట చెందారు. రాజా, రమణి కథలో తెలుసుకోవాల్సిన నీతి ఎంతో ఉంది. దురాశ దుఃఖానికి చేటు అన్న పెద్దల మాట వీరి విషయంలో అక్షర సత్యం. పెట్టుబడిపై మన పట్టు ఉండాలి. లాభాలను ఎక్కువగా ఊహించేసుకొని ఇన్వెస్ట్ చేయొద్దు. లాభాలు వస్తాయని శక్తికి మించి అప్పులు చేసి పీకలమీదికి తెచ్చుకోవద్దు. ఈ ప్రయత్నంలో ఆర్థిక నేరాలకు అస్సలు పాల్పొడొద్దు.



# కాకినాడ పోర్టులో పవన్‌కల్యాణ్ తనిఖీలు

## అధికారుల వ్యవహారంపై మండిపాటు ఎమ్మెల్యేకు చురకలు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుక్రవారం కాకినాడ యాంకరేజ్ పోర్టులో తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే కొండబాబు ఉన్నారు. ఇటీవల పశ్చిమ ఆఫ్రికాకు 1,064 టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తు పట్టుబడ్డ నౌక ఉన్న ప్రాంతానికి బోటులో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం సంచులను తనిఖీ చేశారు. భారీగా బియ్యం రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు వచ్చి బియ్యం అక్రమ రవాణా ఆపితేగాని ఆపలేరా అంటూ మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోర్టు అధికారుల పేర్లను నమోదు చేయాలని, బియ్యం అక్రమ రవాణాలో ఎవరు ఉన్న చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక్కడి ఉచిత బియ్యాన్ని విదేశాలకు తరలించి కిలోకు రూ.75లకు అమ్ముకుని వేలాది కోట్లు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు పట్టుకున్న బియ్యం నౌకను సీజ్ చేసి, పోర్ట్ అధికారులకు నోటీసులు ఇవ్వని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు మూలాలు చాలా బలంగా ఉన్నాయని వెల్లడించారు. జిల్లా ఎస్పీకి అక్రమ బియ్యం రవాణాపై నివేదిక అడిగితే ఇప్పటివరకు రిపోర్ట్ ఇవ్వలేదని, తన పర్యటనలో ఎస్పీ ఎందుకు కనిపించడం లేదని, నేను వచ్చే టైమ్‌కు ఎస్పీ ఎందుకు సెలవు తీసుకున్నాడని ప్రశ్నించారు.

### హోంమంత్రికి లేఖ రాస్తా

పోర్ట్‌లో సరైన తనిఖీలు లేకపోతే జాతీయ భద్రతకు పెను ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం, పోర్ట్‌లో భద్రత అంశాలను కేంద్ర హోంమంత్రికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. ఏపీ గంజాయి, డ్రగ్స్‌కు అడ్డగా మారిందని ఆరోపించారు. ముందుగా అధికారుల ప్రక్షాళన జరగాల్సి ఉందని అన్నారు. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చర్యలకు కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఉండి ఏం చేస్తున్నారని అక్కడే ఉన్న ఎమ్మెల్యే కొండబాబుకు చురకలంటించారు.

## గిగా వర్కర్లు, వ్యక్తిగత అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ నాలుగు స్కూటర్లు ఇవీ డిటెయిల్స్



ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓల ఎలక్ట్రిక్ మార్కెట్లోకి గిగ్, ఎస్1 జడ్ శ్రేణిలో కొత్త స్కూటర్లను తీసుకొచ్చింది. గిగ్ శ్రేణిలో ఓలా గిగ్ , ఓలా గిగ్ం స్కూటర్లు ఉన్నాయి. ఓలా గిగ్ స్కూటర్ రూ.39,999 (ఎక్స్ షోరూమ్), ఓలా గిగ్ ం స్కూటర్ రూ.49,999 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఇక ఎస్1 జడ్ శ్రేణిలో ఎస్2 జడ్, ఎస్1 జడ్ం స్కూటర్లు ఉన్నాయి. ఎస్1 జడ్ స్కూటర్ ధర రూ.59,999 (ఎక్స్ షోరూమ్), ఎస్1 జడ్ం స్కూటర్ ధర రూ.64,999 (ఎక్స్ షోరూమ్)లకు లభిస్తాయి. ఆసక్తి గల వారు రూ.499 చెల్లించి బుక్ చేసుకోవచ్చునని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి గిగ్ శ్రేణి స్కూటర్లు, మే నెల నుంచి ఎస్1 జడ్ శ్రేణి స్కూటర్ల డెలివరీ ప్రారంభం కానున్నాయి. ఓలా గిగ్ స్కూటర్ ని గిగా వర్కర్ల కోసం ఓలా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. తక్కువ దూరం ప్రయాణించడానికి వీలుగా ఈ స్కూటర్ డిజైన్ చేసింది. 1.5 కిలోవాట్ల రిమూవల్ బ్యాటరీతో వస్తున్న ఈ స్కూటర్.. సింగిల్ చార్జింగ్ తో 112 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 25 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బీ2బీ కొనుగోళ్లకు, రెంటల్ అవసరాలకు అందుబాటులో ఉంటుంది. దూర ప్రయాణాలు చేసే గిగ్ వర్కర్ల కోసం ఓలా గిగ్ం తీసుకొచ్చింది ఓలా ఎలక్ట్రిక్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్ తో 81 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 157 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ కూడా బీ2బీ కొనుగోళ్ల కోసం, రెంటల్స్ కోసం అందుబాటులోకి తేనున్నది. తక్కువ ధరకే పర్సనల్ అవసరాల కోసం డిజైన్ చేసిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీలతో వస్తున్నది. సింగిల్ బ్యాటరీతో 75 కి.మీ, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ స్కూటర్. గరిష్టంగా గంటలకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎల్సీడీ డిస్ ప్లే, ఫిజికల్ కీ కూడా ఉంటాయి. పర్సనల్, వాణిజ్య వినియోగానికి రూపొందించిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్ం. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీతో వస్తున్నది. ఐడీసీ రేంజీ 75 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫిజికల్ కీ, ఎల్సీడీ డిస్ ప్లే కూడా ఉంటాయి. ఇంటి అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'పవర్ పాడ్' తెచ్చింది. దీని సాయంతో ఓలా పోర్టబుల్ బ్యాటరీని ఇన్వర్టర్‌లా వినియోగించుకోవచ్చు. 1.5 కిలోవాట్ల బ్యాటరీ సాయంతో 5 ఎల్ఈడీ బల్బులు, మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక మొబైల్ ఫోన్, ఒక వై-ఫై రూటర్ మూడు గంటలు వాడుకోవచ్చు.. విద్యుత్ సరఫరా కొరత ఉన్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ పవర్ పాడ్ రూ.9,999లకు లభిస్తుంది.

## శాంసంగ్ బంపరాఫర్ రూ.33,999లకే గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్‌పై భారీ డిస్కౌంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 29తో ముగియనున్న ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ లో 60 శాతం డిస్కౌంట్‌పై అసాధారణ ఫీచర్లు, పెర్ఫార్మెన్స్ గల శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ విక్రయిస్తోంది. ఈ ఫోన్ లాంచింగ్ ధర రూ.84,999. కాగా, ఫ్లిప్ కార్ట్ ద్వారా రూ.33,999లకే లభిస్తుంది. మీరు కొత్త స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటే.. టాప్ హై ఎండ్ ఫోన్- శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. దీనికి అదనంగా ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ కొనుగోలు చేస్తే ఐదు శాతం అన్ లిమిటెడ్ క్యాష్ బ్యాక్ పొందొచ్చు. ఎక్స్చేంజ్ ఆఫర్ కింద రూ.26 వేల వరకూ ధర తగ్గింపు పొందొచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.4 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ ం డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే, ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ %-% 50 మెగా పిక్సెల్ వైడ్ కెమెరా, 12 మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 8 మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 10 మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటాయి. 50-మెగా పిక్సెల్ కెమెరా 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటుంది. శాంసంగ్ నైటోగ్రఫీ మద్దతుతో అడ్వాన్స్ డిజిటల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వీడీఐఎస్), ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) లతో కూడిన కెమెరా సిస్టమ్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ ఎక్స్ నోస్ 2200 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 25 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. కేవలం 30 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది. 5జీ, బ్లూటూత్ 5.3, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, వైర్ లెస్ పవర్ షేర్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## రియల్‌మీ ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ఇవీ డిటెయిల్స్




ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.59,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999 పలుకుతుంది. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ విక్రయాలు ప్రారంభం అవుతాయి. రియల్‌మీ వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌ల్లో ఫోన్లు లభిస్తాయి. మార్స్ ఆరెంజ్, గెలాక్సీ గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల ఎల్టీపీఓ అమోలెడ్ ఫుల్ హెచ్డీం రిజొల్యూషన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాడ్ కర్వ్ స్క్రీన్ విత్ సపోర్ట్స్ డోల్బీ విజన్ అండ్ హెచ్డీఆర్ 10ం కంటెంట్ తో వస్తుంది. ఏజీ గ్లాస్ రేర్ ప్యానెల్ విత్ అల్యూమినియం ఉంటుంది. క్వాల్ కామ్ 8 స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఎస్వోసీతో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. సోనీ ఐఎంఎక్స్906 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 882 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 355 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు సాఫ్ట్ వేర్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ చైనా మోడల్ ఫోన్ 6500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తే, ఇండియా మోడల్ 5,800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ బ్యాటరీకి 120 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతు ఉంటుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ కేవలం 30 నిమిషాల్లో చార్జింగ్ అవుతుంది.

# ఆ పొదుపు పథకానికి జై కొట్టిన మహిళలు దేశంలో ఎన్ని ఖాతాలను ప్రారంభించారంటే



ప్రజల సంక్షేమం, జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వాలు వివిధ పొదుపు పథకాలను అమలు చేస్తాయి. వాటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తాయి. ముఖ్యంగా పొదుపు అనే ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. దాని మీదుగానే వారి జీవన పరిస్థితి ఆధారపడి ఉంటుంది. మహిళల కోసం కేంద్రప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకానికి విపరీతమైన ఆధరణ లభిస్తోంది. దేశ వ్యాప్తంగా సుమారు 4.33 మిలియన్ల మంది దీనిలో చేరారు. 2023 ఏప్రిల్ నెలలో మహిళా సమ్మాన్ పథకం పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీన్ని ప్రారంభించారు. మహిళా సమ్మాన్ పథకానికి మంచి ఆదరణ లభించిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల లోక్ సభలో వెల్లడించారు. అన్ని రాష్ట్రాల ప్రజలు దీనిలో చేరుతున్నారని తెలిపారు. మహారాష్ట్ర 7,46,223 ఖాతాలతో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు (2,69,532), ఒడిశా (4,16,989), కర్ణాటక (2,93,007), ఉత్తర ప్రదేశ్ (2,69,532) కొనసాగుతున్నట్టు వెల్లడించారు. వీటి వెనుక పశ్చిమ బెంగాల్ (2,54,777), రాజస్థాన్ (2,22,169), ఆంధ్రప్రదేశ్ (2,11,016), గుజరాత్ (1,55,267), హిమాచల్ ప్రదేశ్ (1,43,704), మధ్యప్రదేశ్ (1,39,506) ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది ఏప్రిల్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని పూర్తి పేరు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం. దీని ద్వారా అధిక వడ్డీ రేటు అందజేస్తారు. ఈ పథకంలో గరిష్టంగా రూ.2 లక్షల వరకూ డిపాజిట్ చేసుకోవచ్చు. ఇది సింగల్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్. అంటే డబ్బులను ఒకేసారి డిపాజిట్ చేసేయాలి. ఈ పథకం కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. మెచ్యురిటీ తర్వాత మీ పెట్టుబడికి వడ్డీని కలిపి అందజేస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ లెక్కగడతారు. మహిళా సమ్మాన్ పథకం 2025 మార్చి వరకూ మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీనిలో డిపాజిట్లకు ప్రస్తుతం 7.50 వడ్డీ అందజేస్తున్నారు. మహిళలు తమ పేరుమీద, లేకపోతే తన మైనర్ బాలిక పేరు మీద ఖాతా తీసుకోవచ్చు. ఈ పథకంలో కనీసం వెయ్యి రూపాయలను ఇన్వెస్ట్ చేసుకోవచు. ఉదాహరణకు మహిళా సమ్మాన్ పథకంలో రూ.రెండు లక్షలు పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ తర్వాత రూ.2.32 లక్షలు చేతికి వస్తాయి. రెండేళ్లలో 32 వేల రూపాయల వడ్డీ అందుతుంది. మధ్యలో ఖాతాను మూసివేయడానికి వీలుండదు. అయితే అత్యవసర సమయంలో మాత్రం మినహాయింపు ఇస్తారు. ఈ పథకంలో చేరడానికి వయో పరిమితి లేదు. దేశంలోని మహిళలందరూ అర్హులే. ఒకరు ఎన్ని ఖాతాలైనా ప్రారంభించవచ్చు. వీటికి పరిమితి లేదు. అయితే మూడు నెలలకు ఒక్కసారి మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుంది. మహిళలకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఎలాంటి రిస్క్ లేకుండా ఆదాయాన్ని కోరుకునేవారికి చాలా ఉపయోగంగా ఉంటుంది.

# గోల్డ్ లవర్స్‌కు గోల్డెన్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హొరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఐపీఓ బాటలో ఆ పది కంపెనీలు రూ. 20 వేల కోట్ల సేకరణే టార్గెట్




ఇటీవల కాలంలో పెట్టుబడుల సేకరణకు టాప్ కంపెనీలన్నీ ఐపీఓల బాట పడుతున్నాయి. ముఖ్యంగా పెద్ద మొత్తంలో పెట్టుబడుల సేకరించాలనుకునే కంపెనీలకు ఐపీఓలకు వెళ్లడమే మంచి మార్గంగా మారిందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో దాదాపు ఓ పది కంపెనీలు ఐపీఓలకు వెళ్లనున్నాయి. ఐపీఓల్లో పెట్టుబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సూపర్‌మార్ట్ మేజర్ విశాల్ మెగా మార్ట్, బ్లాక్‌స్టోన్ యాజమాన్యంలోని డైమండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఇండియా) లిమిటెడ్‌తో సహా కనీసం 10 కంపెనీలు డిసెంబర్‌లో ఐపీఓల ద్వారా రూ. 20,000 కోట్లను సమీకరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎడ్యుకేషన్-ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్, టీపీజీ క్యాపిటల్-బ్యాక్డ్ సాయి లైఫ్ సైన్సెస్, హాస్పిటల్ చైన్ ఆపరేటర్ పారాస్ హెల్త్‌కేర్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ కూడా డిసెంబర్‌లో తమ ఐపీఓలను ప్రారంభించాలని యోచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఐపీఓలు వివిధ రంగాలు, డీల్ పరిమాణాలలో విస్తరించి ఉంటాయి. తాజా సమస్యలతో పాటు అమ్మకానికి ఆఫర్‌లు రెండింటినీ కలిగి ఉంటాయి. ఇటీవల ఎన్నికల తర్వాత ఐపీఓ కార్యకలాపాలు, నిధుల సేకరణ ప్రయత్నాలను పెంచే సానుకూల మార్కెట్ సెంటిమెంట్‌ను సృష్టించాయని నిపుణులు చెబుతున్నారు. 2024 ఐపీఓలకు బలమైన సంవత్సరంగా ఉన్నప్పటికీ ఈ ఏడాది ద్వితీయార్థంలో ఐపీఓ మార్కెట్ కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొందని చెబుతున్నారు. ఎన్నికల తర్వాత గ్రే మార్కెట్ మళ్లీ యాక్టివ్‌గా మారడంతో ఐపీఓల రంగం కొంత ఊపందుకుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాల్ మెగా మార్ట్ రూ. 8,000 కోట్ల ఐపీఓను ఓపెన్ చేయాలని చూస్తోంది. ఈ కంపెనీ పూర్తిగా ప్రమోటర్ సమయత్ సర్వీసెస్ ఎల్‌ఎల్‌పీ ద్వారా షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఓఎఫ్ఎస్)గా ఉంటుంది. జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఐపీఓ ద్వారా రూ.4,000 కోట్లపై దృష్టి సారిస్తోంది. ప్రారంభ వాటా విక్రయం బ్లాక్‌స్టోన్ అనుబంధ సంస్థ బీసీపీ ఏసియా టాప్‌కో ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ ద్వారా రూ. 1,250 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూతో పాటు రూ. 2,750 కోట్ల విలువైన ఓఎఫ్ఎస్ కలయికతో సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ. 3,500 కోట్ల ఐపీఓను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విక్రయించే వాటాదారుల ద్వారా రూ. 1,000 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు, రూ. 2,500 కోట్ల వరకు ఓఎఫ్ఎస్‌లను కలిగి ఉంటుంది. ప్రైవేట్ ఈక్విటీ మేజర్ వార్‌బర్గ్ పింకస్‌కు అనుబంధంగా ఉన్న ఆలివ్ వైన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ ద్వారా ప్రమోట్ చేసిన కంపెనీ భవిష్యత్తు అవసరాల కోసం తన మూలధన స్థావరాన్ని పెంచుకోవడానికి నిధులను ఉపయోగించాలని ప్రతిపాదించింది.

# ఆ రాష్ట్ర ప్రజలకు నో ట్యాక్స్ ఎందుకో తెలుసా




భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం అనేది పౌరుల ప్రాథమిక బాధ్యతగా ఉంటుంది. అయితే భారతదేశంలో ఓ రాష్ట్రం ప్రజలు అసలు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదని మీకు తెలుసా? అవును మీరు విన్నది నిజమే. సిక్కిం రాష్ట్ర ప్రజలు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే వీరికి ఆ మినహాయింపు ఎందుకు ఇచ్చారో? మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలోని సిక్కిం రాష్ట్రం ఏకైక పన్ను రహిత రాష్ట్రంగా ఉంది. ఇక్కడ నివాసితులు ఆర్టికల్ 371(ఎఫ్) ప్రకారం పూర్తి ఆదాయపు పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో భారతదేశంతో రాష్ట్ర విలీన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన ఈ పన్ను రహిత స్థితి దాని పౌరులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(ఎఫ్), ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 10(26ఏఏఏ) సిక్కింనకు సంబంధించిన పన్ను-రహిత స్థితిని కాపాడుతుంది. సిక్కిం నివాసితులు ఆదాయపు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు వస్తుంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్, 1961 ప్రకారం సిక్కిమీస్‌గా గుర్తించిన వ్యక్తులకు సెక్యూరిటీలు, డివిడెండ్‌లపై వడ్డీతో సహా అన్ని ఆదాయాలకు వర్తిస్తుంది. సాధారణంగా భారతదేశం అంతటా వ్యక్తులు వారి ఆదాయం నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి. దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా కాకుండా సిక్కిం నివాసితులు కోట్ల రూపాయల్లో ఆదాయం వారికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం సిక్కిమీస్ నివాసితులకు మినహా అర్హులైన వ్యక్తులు ప్రతి ఏడాది జూలై 31లోపు ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేయాలి. ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ప్రజలు పొదుపులు, పెట్టుబడులను వైపు మళ్లుతారని నిపుణులు చెబుతున్నారు. సిక్కిం రాష్ట్రానికి ఈ ప్రత్యేక హోదా పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. పర్యాటకం, వ్యవసాయం, చిన్న వ్యాపారాలు వంటి రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. మినహాయింపు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతివ్వడమే కాకుండా సిక్కింను పెట్టుబడి అనుకూల ప్రాంతంగా నిలబెట్టింది.సిక్కిం పన్ను-రహిత స్థితి, చారిత్రక ఒప్పందాల ద్వారా వచ్చింది. అలాగే చట్టపరమైన నిబంధనల ద్వారా బలోపేతం అయ్యిందని నిపుణులు వివరిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com